RNI.No. APTEL/2014/57702
ESTD: 1999
www.voodayam.com
Postal Regd. No. GTR/117/2025-27




# వుదయం




గుంటూరు | 05-03-2026 గురువారం | సంపుటి : 12 | సంచిక : 369 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal | Follow us on

## భూ రికార్డుల స్వచ్ఛీకరణ, రీ సర్వే పనులను చురుగ్గా చేపట్టాలి

- ఎటువంటి తప్పిదాలు లేకుండా పూర్తి చేసి పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పన కోసమే ..



5

## రైతులకు సమస్యలు ఎదురైతే నన్ను సంప్రదించండి

- అన్యాయం జరిగితే నేను సహించను
- రైతుల దగ్గర అన్యాయంగా తీసుకున్న డబ్బులు వాపస్ ఇవ్వాలి
- మాజీ టీడీపీ ఇన్ చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి



5

## ఫ్యాక్షన్ రాజకీయాలను జగన్ పెంచి పోషించారు

### మంత్రి లోకేశ్

**అమరావతి:**



ఫ్యాక్షన్ రాజ కీయాల ను గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆ తర్వాత జగన్ పెంచి పోషించి వందల మంది తెదేపా కార్యకర్తల హత్యలకు కారకులయ్యారని మంత్రి నారా లోకేశ్ ) అన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో దారుణహత్యకు గురైన తెదేపా నేత తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇచ్చేందుకు వీలుగా ఏపీ పబ్లిక్ సర్వీసు నియామకాల సవరణ బిల్లును శాసనసభలో మంత్రి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. 2025 సెప్టెంబర్ 27న శాసనసభలో బిల్లును ఆమోదించి మండలికి పంపించామని.. అక్కడ బిల్లును చర్చకు తీసుకోలేదన్నారు. వంద రోజులు దాటడంతో మళ్లీ బిల్లును శాసనసభలో పెట్టాల్సి వచ్చిందని వివరించారు. బీసీ వర్గానికి చెందిన తోట చంద్రయ్యను 2022 జనవరి 12న హత్య చేశారని, నమ్ముకున్న సిద్ధాంతం కోసం నిలబడి ప్రజల కోసం ఆయన పోరాడారన్నారు. నడి రోడ్డుపై చంద్రయ్యను గొంతు కోసి చంపారని.. దేశమంతా ఇది చూసిందని చెప్పారు. ఆయన కుమారుడికి ఉద్యోగం ఇచ్చేందుకు కూటమి పార్టీలు సమ్మతించాయని.. అందుకే బిల్లు పెట్టినట్లు సభకు వివరించారు. అనంతరం ఆ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది.

## బెలూన్ గొంతులో ఇరుక్కొని చిన్నారి మృతి

**గుంటూరు:**

గుంటూరు జిల్లా పెదకాకానిలో విషాదం చోటు చేసుకుంది. బెలూన్ గొంతులో ఇరుక్కోవడంతో చిన్నారి మృతి చెందింది. పెదకాకానికి చెందిన శిరీష (4) బెలూన్‌తో ఆడుకుంటుండగా ఒక్కసారిగా గొంతులో అడ్డుపడి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. కుటుంబ సభ్యులు హుటాహుటిన గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. అప్పటికే చిన్నారి ప్రాణాలు కోల్పోయిందని వైద్యులు తెలిపారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమార్తె మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



## ఖమేనీ అంత్యక్రియలు ప్రారంభం

**వుదయం ఇంటర్ నెట్ డెస్క్ :**

శనివారం యుఎస్– ఇజ్రాయిల్ జరిపిన దాడులలో ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. అంత్యక్రియల కార్యక్రమం రాత్రి 10 గం.లకు ప్రారంభం అయ్యి, ఆయన మృతదేహాన్ని ఊరేగింపు నిర్వహించే ముందు మూడు రోజుల పాటు కొనసాగుతాయని ఇరాన్ మీడియా తెలిపింది. తెహ్రాన్‌లోని ఇమామ్ ఖమేనీ గ్రాండ్ మసీదును సందర్శించడం ద్వారా మరణించిన నాయకుడికి ప్రజలు అంతిమనివాళులు అర్పించవచ్చని ఇస్లామిక్ డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్ కౌన్సిల్ ప్రకటించినట్టు అక్కడ మీడియా తెలిపింది. ఖమేనీని ఈశాన్య ఇరాన్‌లోని ఆయన స్వస్థలమైన మాషాద్‌లో ఖననం చేస్తారు. నూతన సుప్రీం నాయకుడిగా ఖమేనీ కుమారుడు మొజ్తబా ఖమేనీని బుధవారం ఎన్నిక చేసుకున్నారు. కాగా, ఇజ్రాయెల్‌ను నాశనం చేసేందుకు కుట్రలు పన్నే, యునైటెడ్ స్టేట్స్‌కు ముప్పుగా పరిణమించే, ప్రజలను అణచివేసే ఏ వారసుడైనా నిర్మూలనకు నిర్ద్వంద్వంగా లక్ష్యం అవుతాడని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ప్రకటించారు. ఖమేనీ అంత్యక్రియలు ప్రారంభం కాకముందే, ఇజ్రాయెల్ ఈ ప్రకటన చేసింది. సుదీర్ఘకాలంగా టెల్ అవీవ్ లక్ష్యంగా ఉన్న, ఇరాన్ అణు ఆశయం పట్ల వాషింగ్టన్ తీవ్ర అభ్యంతరాల నేపథ్యంలో యుఎస్–ఇజ్రాయెల్ ఉమ్మడిగా దాడులలో ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే.

# 20 నెలల్లో అనేక కంపెనీలు విశాఖకు క్యూ

- టీడీపీ, జనసేన, బీజేపీలు ఒకే మాటగా నిలబడ్డాం
- కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, మౌలిక సదుపాయాలు కల్పన ఊపు
- పీపీపీ అంటే ప్రైవేట్ కాదు.. పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్ మాత్రమే
- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి:**

కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, మౌలిక సదుపాయాలు కల్పన ఊపందుకుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆయా అంశాలపై బుధవారం అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘంగా చర్చించారు. సీఎం చంద్రబాబు ఏమన్నారంటే.. విద్యాశాఖలో ఐటీని వినియోగించుకున్న అనంతరం ఏఐను సైతం వినియోగించుకుంటున్నారు. మధ్య తరగతి, పేద వారికి యూనివర్సియల్ హెల్త్ కవరేజీ తేవడంతో పాటు ప్రతి ఒక్కరికి రూ. 2. 50 లక్షల ఇన్సురెన్స్ ఎన్డీఏ ప్రభుత్వం చేసింది. పేద వారికి వైద్యం కోసం ప్రతీ ఒక్కరికి రూ. 20 లక్షల వరకూ ఖర్చు చేయడానికి సిద్ధం. పీపీపీ కింద కాలేజీల నిర్మాణం చేస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిలు ఏర్పాటు చేస్తాం.

### గత పాలనలో పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి

పీపీపీ అంటే ప్రైవేట్ కాదు.. పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్ మాత్రమే. మాతృభాషలోనే ప్రాథమిక విద్య ఉండాలి.. అందుకే దానిని మనం ప్రోత్సహిస్తాం. గత పాలనలో చాలా పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి.. బ్రాండ్ పోతే చాలా కష్టం. ఆర్బీఐ ఇటీవల ఒక పబ్లికేషన్ ఇచ్చారు. అయితే దీని ప్రకారం మన రాష్ట్రంలో చిన్న పరిశ్రమలు తగ్గిపోయాయి. గత ప్రభుత్వం గంజాయిని ప్రోత్సహించింది.. ఒక్క డీఎస్సీ, ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగాలను కూడా కల్పించలేదు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చాం.. దాన్ని నిలబెట్టుకుంటాం. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని ఉద్యోగాలు కల్పించే కమిటీ చాలా బాగా పనిచేస్తోంది. టూరిజానికి పరిశ్రమల స్థాయి కల్పించాం. నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్క్ పెడుతున్నాం. ఎంఎస్ఎంఈలలో సుమారు 2.40 లక్షల వరకూ ఉద్యోగాలు వచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,500కు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. రాష్ట్రంలో ఇప్పటి వరకు 6,28,327 మందికి ఉద్యోగాలు ఇచ్చాం.

20 నెలల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు ఒకే మాటగా నిలబడ్డాం. ఒక రూపాయికి విశాఖలో భూమి కేటాయించాలన్నప్పుడు నేను ఆలోచించా. అయితే మొదట టీసీఎస్‌కు ఇచ్చాం. ఈ నిర్ణయంతో అనేక మార్పులు వచ్చాయి. గత 20 నెలల్లో అనేక కంపెనీలు విశాఖకు క్యూ కట్టాయి. ఆర్సెలర్ మిట్టల్ 69 వేల కోట్ల ఫేజ్ వన్‌ను ప్రారంభిస్తారు. అందుకు మార్చి 26న భూమి పూజ చేస్తాం. ఏప్రిల్ నెలలో విశాఖలో గూగుల్‌కు భూమి పూజ చేస్తాం. ఇకపై ఎవ్వరూ ప్రభుత్వం వద్దకు వచ్చే అవసరం లేకుండా వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. అతిథి దేవోభవ మన విధానం.... టూరిజం మా ప్రయారిటీ.



## తిరుమల లడ్డూ కల్తీ అంశంపై చర్చ.. శాసన మండలిలో గందరగోళం

**అమరావతి:**

ఏపీ శాసన మండలిలో గందరగోళం నెలకొంది. అధికార, ప్రతిపక్ష సభ్యుల వాదోపవాదాల అనంతరం తిరుమల లడ్డూ కల్తీ అంశంపై మండలి ఛైర్మన్ మోషేను రాజు చర్చకు అనుమతించారు. దీనికోసం మొత్తం గంట సమయం కేటాయిస్తున్నట్లు చెప్పారు. వైకాపాకు 30 నిమిషాలు, తెదేపాకు 20 నిమిషాలు, ప్రభుత్వం వివరణ ఇచ్చేందుకు 10 నిమిషాలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. అనంతరం వైకాపాకు మద్దతుగా స్వతంత్ర ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి చర్చను ప్రారంభించారు. నెయ్యి కల్తీ అంశంపై ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబుపై ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో హెరిటేజ్ ప్రస్తావన తీసుకొచ్చారు. దీనిపై తెదేపా సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. తిరుమల లడ్డూ కల్తీతో హెరిటేజ్‌కి ఏమాత్రం సంబంధం లేదని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ఆధారాలు లేకుండా పదేపదే ఇలాంటి ఆరోపణలు చేయడం ఎంతవరకు సబబని నిలదీశారు. ఏ ప్రభుత్వ సంస్థలకూ నెయ్యి సరఫరా చేయకూడదని హెరిటేజ్ నిర్ణయించుకుందని ఆయన గుర్తు చేశారు. కానీ దాన్నే ప్రతిపక్ష సభ్యులు ప్రస్తావిస్తూ తిరుమల లడ్డూ కల్తీ అంశంపై చర్చను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు.

## కనుల పండువగా బ్రహ్మోత్సవాలు

**కావలి, మార్చి 04, వుదయం న్యూస్:**





నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం లోని బోగోలు మండలం కొండ బిట్రగుంటలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల విందుగా కొనసాగుతున్నాయి. మంగళవారం రాత్రి నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపంలో స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం ఘనంగా చేపట్టారు. సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను ఆలయ చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి దంపతులు సమర్పించారు. 850 ఏళ్ల చరిత్ర కలిగిన పవిత్ర "బిలకూట క్షేత్రం"లో అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణ మహోత్సవం జరిగింది. వేలాది మంది భక్తులు కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ వేడుకలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగుతు, భక్తుల గోవింద నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నూతన కళ్యాణ మండప నిర్మాణంతో భక్తులకు విస్తృత సౌకర్యాలు, ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఆలయ అధికారులు, కమిటీ సభ్యుల కృషిని భక్తులు ప్రశంసించుట జరిగింది.

## మండలి చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టే యోచనలో వైకాపా ఎమ్మెల్సీలు

**అమరావతి:**

వైకాపాకు రాజీనామా చేసిన ఎమ్మెల్సీలు శాసనమండలి ఛైర్మన్ మోషేనురాజుపై అవిశ్వాసం పెట్టే యోచనలో ఉన్నారు. ఐదుగురు సభ్యులు రాజీనామా చేసినా ఇంతవరకూ మండలి ఛైర్మన్ ఆమోదించలేదు. ఛైర్మన్ తీరుకు నిరసనగా ఆయనపై అవిశ్వాసం పెట్టాలని ఆ ఎమ్మెల్సీలు భావిస్తున్నారు. అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సరిపడా సంఖ్యాబలం ఉండటంతో ఈ నిర్ణయం దిశగా ఆలోచిస్తున్నారు. వైకాపా నుంచి ఎమ్మెల్సీలుగా గెలిచిన పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, జయమంగళ వెంకటరమణ తదితరులు అవిశ్వాసం పెట్టే యోచనలో ఉన్నారు.

## జగన్, భూమన, వైవీ సుబ్బారెడ్డి ఆర్గనైజ్డ్ క్రైమ్ చేశారు: పంచుమర్తి అనురాధ

**అమరావతి:**



తిరుమల శ్రీవారిపై గతంలో జగన్ ప్రభుత్వం కక్షగట్టిందని తెదేపా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ అంశంపై శాసన మండలిలో జరిగిన చర్చలో ఆమె మాట్లాడారు. టెండర్ నిబంధనలను సవరించి ఇష్టానుసారం వ్యవహరించారని విమర్శించారు. "అనేక భయంకరమైన రసాయనాలు కలిసి ఉన్న వాటికి ఆవు నెయ్యి అని పేరు పెట్టారు. రోజుకు 4లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధనను సడలించారు. నెయ్యి ఉత్పత్తిలో అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించేశారు. టర్నోవర్ ఏడాదికి రూ.250 కోట్లు అని ఉన్న నిబంధనను రూ.150 కోట్లకు పరిమితం చేశారు. సాంకేతిక అధ్యయనం, క్షేత్రస్థాయి పరిశీలిన లేకుండా టెండర్లు కట్టబెట్టారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చేశారు. టెండర్ నిబంధనల సడలింపుపై తితిదే అప్పటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సంతకం చేశారు. నెయ్యి కల్తీ జరిగిందని ఎన్డీడీబీ నివేదిక ఇచ్చింది.ఇది కుంభకోణమే కాదు.. హిందుత్వంపై దాడి. మాజీ సీఎం జగన్, తితిదే మాజీ ఛైర్మన్లు భూమన కరుణాకర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఆర్గనైజ్డ్ క్రైమ్ చేశారు'' అని పంచుమర్తి అనురాధ అన్నారు.




# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్

**విజయవాడ మార్చి 4 వుదయం న్యూస్ బ్యూరో :-**



ప్రధానమంత్రి ఆవాస్ యోజన ( పి ఎం ఏ వై ) ఎన్టీఆర్ గృహకల్ప పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారికి రూ. 2,50,000 ఆర్థిక సహాయం అందజేసి పేదల సొంతింటి కలను కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుందని టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. ఈ మొత్తం సహాయంలో కేంద్ర ప్రభుత్వ వాటా రూ. 1,50,000 కాగా, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 1,00,000గా ఉందన్నారు. బుధవారం ఉదయం రాణి గారితోట 18వ డివిజన్ లో పిఎంఏవై ఎన్టీఆర్ గృహం లబ్ధిదారులు మెడిబోయిన భాగ్యలక్ష్మి–వెంకటేశ్వర్లు దంపతుల గృహ శంకుస్థాపన కార్యక్రమంలో గద్దె క్రాంతి కుమార్ పాల్గొని పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన సొంతింటి నిర్మాణానికి బలమైన ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సమర్థవంతమైన పాలన వల్ల గృహ నిర్మాణ కార్యక్రమాలు వేగవంతమయ్యాయని తెలిపారు. పేదల గృహ స్వప్నాన్ని నెరవేర్చేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఇప్పటికే కలిగి ఉండి, ఇల్లు కట్టుకోవాలనే సంకల్పంతో ఉన్న ప్రతి అర్హుడికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎంతమంది అర్హులు ముందుకు వస్తే అంతమందికి ఇళ్ల మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. పేదల సంక్షేమం విషయంలో ఎలాంటి పరిమితులు విధించకుండా, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో గతం వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. అరకొరగా నిధులు ఇచ్చినా, భారతి సిమెంట్, భారతి ఐరన్ కొనాలని షరతులు విధించడం, ఇసుక రీచ్‌లను నిలిపివేయడం వంటి చర్యలతో పేదల సొంత ఇంటి కలకలు కళలుగానే మిగిలాయన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే డబ్బులు జమ చేసి, వారికి ఇష్టమైన సిమెంట్, ఐరన్ కొనుగోలు చేసుకునే స్వేచ్ఛ కల్పించిందని తెలిపారు. అంతేకాకుండా ఉచిత ఇసుక పాలసీ తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు.

## యువతపై బురద జల్లడం టీడీపీ మాజీ ఇన్ చార్జిగా ప్రవీణ్ కు సరికాదు

### టీడీపీ నాయకులు రసూల్ గౌస్



**ప్రొద్దుటూరు, మార్చి 04, (వుదయం జిల్లా బ్యూరో)** టీడీపీ నాయకులు రసూల్ గౌస్ తెలిపారు. బుధవారం స్థానిక చౌడేశ్వరి నగర్ లోని ఆయన కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి అను చరులు అవినీతికి పాల్పడరన్నారు. ప్రొద్దుటూరు లో మార్క్ ఫెడ్ సుధాకర్ ఆధ్వర్యంలో వుందని, ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ కు జిల్లా అధికారుల పర్యవేక్షణ వుందని, తాను ఎమ్మెల్యే ఆదేశాలతో అక్కడ పనులు చూస్తున్నానని వివరించారు. ప్రవీణ్ కు ఎవరో తప్పుడు సలహాలు ఇచ్చారని, ఆయన వ్యాఖ్యల వలన పార్టీ కి నష్టమన్నారు. ఎన్నికల సమయంలో తాను టిడిపి తరపున ప్రచారంలో పాల్గొన్నానని, వైసీపీ వారు తనను ఆ కారణంగానే ఉద్యోగం నుంచి తొలగించారని, తిరిగి కూటమి ప్రభుత్వం రాగానే తాను ఉద్యోగంలో చేరానని తెలిపారు. నారా లోకేష్ స్ఫూర్తితో తాను ప్రొద్దుటూరు లో సంక్రాంతి సంబరాల పేరుతో క్రీడా పోటీలు నిర్వహించానని గుర్తు చేశారు. అదేవిధంగా మార్క్ ఫెడ్ సుధాకర్ కూడా ఆయనకు జిల్లా మొత్తం జరిగిన విధంగానే ప్రొద్దుటూరు లో జరుగుతుందని మాత్రమే తెలిపారన్నారు. పార్టీ కి నష్టం కలిగేలా తాను ప్రవర్తించనని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రవీణ్ సానపురెడ్డి ప్రతాప్ రెడ్డి తో కలిసి వున్నట్లు తన వద్ద ఆధారాలున్నాయన్నారు. తాను అవినీతికి పాల్పడినట్లు ఆరోపించిన ప్రవీణ్ తన బ్యాంక్ ఖాతా తీసికొని వివరాలు సరి చూసుకోవాలన్నారు. తాను చేసే ప్రతి కార్యక్రమం పార్టీ కి తెలుపుతానన్నారు. రైతులను గౌరవించే వరద అనుచరులుగా రైతులను ఇబ్బంది పెట్టమని, యువతపై బురదజల్లడం టిడిపి మాజీ ఇంచార్జ్ గా ప్రవీణ్ కు సరికాదన్నారు. సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ నియామల ప్రకారమే తాము పనిచేస్తున్నామని, హమాలీ ఖర్చు రైతులే భరించాలన్నారు. తాము 200 రూపాయలు బ్యాగ్ వసూలు చేసినా, అధికంగా శనగలు తీసుకున్నా నిరూపించాలని, తాము తప్పు చేసి వుంటే చట్టపరమైన చర్యలకు సిద్దమన్నారు.

# భూ రికార్డుల స్వచ్ఛీకరణ, రీ సర్వే పనులను చురుగ్గా చేపట్టాలి

- ఎటువంటి తప్పిదాలు లేకుండా పూర్తి చేసి పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, మార్చి 04, (వుదయం జిల్లా బ్యూరో)** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూ రికార్డుల స్వచ్ఛీకరణ, రీ సర్వే పనులను.. జిల్లాలో ప్రణాళిక ప్రకారం చురుగ్గా చేపట్టాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర రాజధాని నుండి రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, రాష్ట్ర భూ పరిపాలనా శాఖ (సీసీఎల్ఏ) ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి తో కలిసి.. భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా రెవెన్యూ క్లినిక్స్, పిజిఆర్ఎస్, మ్యుటేషన్స్ (ఉత్పరివర్తనలు), రీసర్వే, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీ లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరితో పాటు.. జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు. విసి ముగిసిన అనంతరం జిల్లాలోని అన్ని మండలాల రెవెన్యూ అధికారులతో విసి ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ ముఖ్య కార్యదర్శి వారి సూచనల మేరకు.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న రీసర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మ్యూటేషన్ లో భాగంగా సేల్, సబ్ డివిజన్, జాయింట్ ఎల్పిఎం తదితర వ్యక్తిగత వివరాలలో ఎటువంటి తప్పిదాలు లేకుండా పూర్తి చేసి పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రీసర్వే కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారానికి ఎలాంటి ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పన కోసమే ఈ రీసర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. భూ సమస్యలపై పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్స్ ద్వారా అందే అర్జీల పట్ల.. సదరు అర్జీ ప్రాథమిక పరిశీలన దశలో ఉన్నట్టు సమాచారం అర్జీదారులకు అందించడం బాధ్యతగా చేపట్టాలన్నారు.

ఈ వీసీ కార్యక్రమంలో కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి ల్యాండ్ సర్వే శాఖ ఏడి శాంతరాజు, సంబందిత సెక్షన్ సూపరింటెండెంట్లు, రెవెన్యూ అధికారులు సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సమస్యలు ఎదురైతే నన్ను సంప్రదించండి

- అన్యాయం జరిగితే నేను సహించను
- రైతుల దగ్గర అన్యాయంగా తీసుకున్న డబ్బులు వాపస్ ఇవ్వాలి
- మాజీ టీడీపీ ఇన్ చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మార్చి 04, (వుదయం జిల్లా బ్యూరో)** స్థానిక ప్రొద్దుటూరు పట్టణం ప్రొద్దుటూరు మాజీ టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి వైఎంఆర్ కాలనీలోని ఆయన కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ...ప్రొద్దుటూరు రైతు సోదరులు కొన్ని విషయాలు తెలుసుకోవాలి వారికి అన్యాయం జరుగుతోంది అని మండిపడ్డారు. టిబి రోడ్డులోని మార్కెట్ యార్డు నందు 3 వ్యక్తులు శనగకు మద్దతు ధర 5300 ప్రకటించింది అని అన్నారు. ఇక్కడ మార్కెట్ యార్డు నందు పనిచేస్తున్న వారు 50 kg ల శనగ మూటకు 200 వసూలు చేస్తున్నారు అని అన్నారు. కానీ ఇందుకు 45 రూపాయలు మాత్రమే చెల్లించాలి... అన్ని రకాల చార్జీలు కలిపి వసూలు చేస్తున్నారని అన్నారు. ఎవరు సుధాకర్, ఎవరు గౌస్ అంటూ రైతులు కష్టపడి పంటను పెంచితే బ్రోకర్లు రైతుల కష్టాన్ని పీల్చుతున్నారు అని మండిపడ్డారు. సంచిలో 50కేజీల మూటకు 500 నుండి 600 గ్రాములు అధికంగా వేసుకుంటారు... కానీ ఇక్కడ 2.5 kg శనగలు ఎక్కువ వేసుకుంటున్నారు.260 రూపాయలు రైతుకు నష్టం మార్కెట్ యార్డు చైర్మన్ నిద్రపోతున్నారా లేక వాటాలు పంచుకుంటున్నారా అని ప్రశ్నించారు. మేము అధికార పార్టీ నాయకులం అని అధికారులను బెదిరిస్తున్నారు అని అన్నారు. రైతులకు సమస్యలు ఎదురైతే నన్ను సంప్రదించండి అని తెలియజేశారు..ఎమ్మెల్యే వరదకు ఈ విషయాలు తెలియవు అని నా వ్యక్తిగత అభిప్రాయం అని అన్నారు.సుధాకర్ కు నేను స్వయంగా కాల్ చేశాను, డబ్బులు తీసుకోకుండా ఎలా పని చేస్తాం అన్నా అని సమాధానం ఇచ్చాడు. రైతులకు అన్యాయం జరిగితే నేను సహించను అని రైతు కష్టం తెలిసిన వ్యక్తి నేడు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే గా ఉన్నారు... అలాటి ప్రొద్దుటూరులో రైతులకు అన్యాయం జరుగుతోంది. ఈ విషయం పై అధికారులకు మంత్రికి కంప్లైంట్ చేశాను. టీడీపీ పార్టీకి చెడ్డ పేరు తెస్తే సహించను. ఇది ఆఖరి వార్నింగ్... రైతుల దగ్గర అన్యాయంగా తీసుకున్న డబ్బులు వాపస్ ఇవ్వాలి. ఎందుకు 200 ఇవ్వాలి అని అడిగిన రైతులను యార్డు లోకి రానివ్వడం లేదు అని అన్నారు.డబ్బులు వసూలు వీడియో, ఆడియో రికార్డులు నా దగ్గర ఉన్నాయి అని అన్నారు.



## మత్తు పదార్థాలు విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

### అధికారులకు తల్లిదండ్రులు విజ్ఞాపన

**ఓజిలి, మార్చి 04, వుదయంప్రతినిధి:** తిరుపతి జిల్లా ఓజిలి మండలం వాకాటి వారి కండ్రిగ గ్రామం వద్ద ఉన్న గిరిజన ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల సమీపంలో నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలను అధికారులు అడ్డుకోవాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ గిరిజన ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల సమీపంలో కొంతమంది దుకాణాలను ఏర్పాటుచేసి నిషేధిత మత్తుపదార్థాలను విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో అనేక మంది పిల్లలు మత్తుపదార్థాలకు బానిసై జీవితాలను పాడు చేసుకుంటున్నారని వారు వాపోయారు. ప్రభుత్వ పాఠశాలలకు సమీపంలో నిషేధిత మత్తు పదార్థాలు విక్రయించరాదనే ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ఆ నిబంధనలను సంబంధిత పాఠశాల అధికారులు పాటించడం లేదని వాపోయారు. విద్యార్థులకు సెలవు దినాలలో పగలు రాత్రి వేళల్లో మత్తు పదార్థాలను తీసుకుంటూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు ప్రభుత్వ పాఠశాలలకు సమీపంలో ఏర్పాటు చేసిన దుకాణాలపై తనిఖీలు చేపట్టి మత్తు పదార్థాల విక్రయాలను అరికట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. గిరిజన ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలకు సంబంధించిన అధికారులు నిషేధిత మత్తు పదార్థాలు విక్రయాన్ని అడ్డుకోవాలని కోరారు.



## ఏజీపీగా వేణుమాధవ్ నియామకం పై హర్షం

**కావలి, మార్చి 04, వుదయం న్యూస్:** అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా కావలి కోర్టుకి, సీనియర్ న్యాయవాది బెల్లంకొండ వేణుమాధవ్ ను ప్రభుత్వం నియమించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం కావలి లోక్ అథాలత్ సభ్యులు మాలకొండ రెడ్డి హర్ష వ్యక్తం చేశారు. ఏజీపీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వేణుమాధవ్ చాంబర్ కు వెళ్లి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేణుమాధవ్ గత 25 సంవత్సరాల నుండి కావలి కోర్టులో విశిష్టమైన న్యాయ సేవలు అందిస్తున్నారని, న్యాయ వ్యవస్థ కి వన్నె తీసుకు రావాలని అభినందనలు తెలిపారు. గతంలో వేణుమాధవన్ ను కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంట్ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమించిన సంగతి విధితమే.



## అవయవదానంపై ప్రజల్లో అవగాహన

### 8వ తేదీ ప్రొద్దుటూరులో కార్యక్రమం

**ప్రొద్దుటూరు, మార్చి 04, (వుదయం జిల్లా బ్యూరో)** బుధవారం స్థానిక ఐఎంఏ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అవయవదానం పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈనెల 8వ తేదీ ప్రొద్దుటూరు లో ఐఎంఏ, ప్రొద్దుటూరు డాక్టర్ల సహకారంతో కొవ్వూరు గ్రాండ్ అధినేత కొవ్వూరు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక జమ్మలమడుగు రోడ్డు లోని మార్కెట్ యార్డ్ నుండి ఐఎంఏ భవనం వరకు తొలిసారి అవయవ మార్పిడి చేసిన వ్యక్తి మహాదేవుడని, వినాయకుడికి శిరస్సు మార్చారని, 17వ శతాబ్దంలో ఈజిప్ట్ లో, 19వ శతాబ్దంలో కిడ్నీ, కాలేయ మార్పిడి జరిగాయని వివరించారు. కాగా అవయవ దానం చేసేందుకు ఇటీవల కాలంలో చాలామంది ఆసక్తితో వున్నా చేసే మార్గం తెలియదని, ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమ నిర్వహణ ప్రశంసనీయమన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు కొవ్వూరు రమేష్ రెడ్డి మాట్లాడుతూ 2003లో తనకు లివర్ మార్పిడి జరిగిందని, 2007లో కిడ్నీ మార్పిడి జరిగిందని వివరించారు. తనకు కాలేయం అందించిన యువతి జ్ఞాపకార్థం ట్రస్ట్ ఏర్పాటు చేసి మహిళలకు తక్కువ వడ్డీ రుణాలు, కుట్టు మిషన్ల పంపిణీ, పలు అవగాహన కార్యక్రమాలు చేశానని, గత సంవత్సరం 3కె, 5కె రన్ నిర్వహించామని, ఈ సంవత్సరం ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. అవయవ దానం చేయదలచిన ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఫాం లో సంతకం చేయాలని కోరారు. అనంతరం ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అవయవ దానానికి ముందుకు రావాలని సూచించారు. అవయవదానం చేసే వారికి ప్రభుత్వం తరపున ప్రోత్సాహం వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ట్రెజరర్ డాక్టర్ సురేష్ శ్రీనివాస్, త్యాగరాజ రెడ్డి పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**ఆత్మకూరు (వుదయం ప్రతినిధి )మార్చి 4వ తేదీ** ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో సామాజిక సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్న శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నిత్యాన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి తన ఉదారతను మరోసారి చాటుకున్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, ముస్లిం సోదరుల పట్ల తనకున్న గౌరవాన్ని చాటుతూ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులు శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి మరియు వారి అల్లుడు శ్రీ సూర్య సత్యనారాయణ రెడ్డి ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సాగుతున్న ఇఫ్తార్ విందు పంపిణీ. ముస్లిం సోదరుల ఆత్మీయ సత్కారం. మసీదుకు విచ్చేసిన పరమేశ్వర రెడ్డి వారి అల్లుడు సత్యనారాయణ రెడ్డి ముస్లిం పెద్దలు సాదర స్వాగతం పలికారు. వారికి శాలువాతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక ప్రార్థనల్లో భాగస్వాములను చేశారు. ఇఫ్తార్ సమయంలో అందరూ కలిసి విందును ఆరగించి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు.



## టపాసుల దుకాణం ఆకస్మిక తనిఖీ

**ఆత్మకూరు రూరల్ చేజర్ల (వుదయం ప్రతినిధి) మార్చి04,** చేజర్ల మండలం ఆదురుపల్లి లో ఉన్న టపాస్ లంగడను చేజర్ల ఎమ్మార్వో ఆర్ మస్తానయ్య, సంగం సీఐ శ్రీనివాసులు, చేజర్ల ఎస్సై తిరుమలరావు, ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా టపాసులు అంగట్లో ఉన్న మెటీరియల్ ఎంతనను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. టపాసులను తయారు చేసే విధానం అక్కడ తయారు చేసే వారిని అడిగి తెలుసుకుని టపాకాయలు తయారు చేసే విధానంలో జాగ్రత్తలు పాటిస్తున్నారా లేదా అనేది కూడా తయారు చేసే కూలీలని అడిగి తెలుసుకున్నారు. తదుపరి టపాసులు అంగడికి లైసెన్సు ఉన్నదా లేదా అనేది కూడా పరిశీలించడం జరిగింది. ఇటీవల టపాసులు గోడౌన్లు అగ్ని ప్రమాదాలకు గురవుతున్న దరిమేళ ఈ యొక్క ఎంక్వయిరీ చేయడం ప్రమాదాలను అరికట్టే విధానంలో భాగంగా ఎంక్వయిరీ చేయడం జరిగిందని సంగం సీఐ శ్రీనివాసులు తెలపడం జరిగింది.

## జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ముందస్తు ఆటల పోటీలు



**ఓజిలి, మార్చి04, వుదయంప్రతినిధి:** జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి జిల్లా ఓజిలి మండలం ముమ్మాయిపాళెం గ్రామంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు వి.ఓ.ఎ కవిత ముందస్తుగా ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 8వ తేదీన జాతీయ మహిళా దినోత్సవంను నిర్వహించే క్రమంలో ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తుందని ప్రభుత్వం యొక్క లక్ష్యాన్ని నెరవేర్చే క్రమంలో ఈ ఆటల పోటీలు నిర్వహించినట్లు ఆమె వెల్లడించారు. మహిళలల్లో చైతన్యం తీసుకొచ్చే విధంగా వివిధ రకాల ఆటలు పోటీలను నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ప్రధానంగా గిరిజన ప్రాంతాల మహిళలు మహిళా దినోత్సవ ఆవశ్యకతను తెలుసుకునే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## బురదలో మోకాళ్లపై విద్యార్థులు నిరసన

**మైదుకూరు, మార్చి 04, (వుదయం జిల్లా బ్యూరో)** కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గంలో హృదయాన్ని కలిచివేసే ఘటన చోటు చేసుకుంది. రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న ఓ గ్రామం సమస్యను ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని అధికారులు చివరకు విద్యార్థులు, మహిళలు బురదలో మోకాళ్లపై కూర్చొని వినూత్న నిరసన చేపట్టారు. దారి కావాలని వేడుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకెళితే మైదుకూరు నియోజకవర్గం, పరిధిలోని చాపాడు మండలం, ఎన్.ఓబాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల తిప్పిరెడ్డిపల్లెలో గ్రామానికి వెళ్లే రహదారి పగలగొట్టి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ మరమ్మత్తులు చేపట్టలేదు. దీంతో రహదారి మొత్తం నీరు, బురదతో నిండిపోయి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ మహిళలు, విద్యార్థులు రోడ్డుపైనే బురదలో మోకాళ్లపై కూర్చొని "మాకు దారి చూపించండి సార్" అంటూ నిరసన తెలిపారు. మా ఊరికి అంబులెన్స్ రావాలన్నా దారి లేదు. గ్రామంలో ఎవరైనా చనిపోతే మృతదేహాన్ని తీసుకెళ్లడానికి కూడా సరైన రహదారి లేదని గ్రామస్తులు వాపోతున్నారు. "మా ఓట్లు మాత్రమే మీకు అవసరమా మా బాధలు కనిపించవా?" అంటూ మహిళలు, విద్యార్థులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే రహదారి నిర్మించాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మాజీ ఎంపీ మేకపాటి



**ఆత్మకూర్ రూరల్ మర్రిపాడు (వుదయం ప్రతినిధి) మార్చి 4వ తేదీ** మర్రిపాడు మండలం సింగనపల్లి గ్రామంలో స్వర్గీయ దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి జ్ఞాపకార్థంగా సొంత నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ, మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండల అభివృద్ధి తమ కుటుంబం వల్లే సాధ్యమైందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో తాగునీరు, సాగునీటి అవసరాల కోసం సోమశిల హై లెవెల్ కెనాల్‌ను తమ తండ్రి మేకపాటి రాజమోహన్ రెడ్డి తీసుకువచ్చారని తెలిపారు. ప్రస్తుతం మర్రిపాడులో హై లెవెల్ కెనాల్ విషయంలో భూకేటాయింపులు తారుమారు కావడానికి ఈ ప్రభుత్వమే కారణమని విమర్శించారు. మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ, అధికారంలో ఉన్నా లేకపోయినా ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలను సొంత నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం గడిచిన 22 నెలల్లో హై లెవెల్ కెనాల్ పనులు శూన్యమని ఆరోపించారు. నియోజకవర్గం అంతటా ఇసుక మైనింగ్ అక్రమాలు పెరిగిపోయాయని, మర్రిపాడు డంపింగ్‌లో ఉన్న ఇసుక కొండను మంత్రి కాకముందే మాయం చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. 17 మెడికల్ కాలేజీలు, పది ఫిషింగ్ హార్బర్లు తీసుకొచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో తమ కుటుంబంపై వేలెత్తి చూపే నాయకులు ఎవరూ లేరని మేకపాటి కుటుంబ నేతలు స్పష్టం చేశారు.



## జన సేన ఉద్యమి సభ్యత్వ నమోదు

**ప్రొద్దుటూరు, మార్చి 04, (వుదయం జిల్లా బ్యూరో)** స్థానిక శివాలయం సెంటర్ నందు ఈరోజు ఉదయం 10 గం.. నుంచి సాయంకాలం 5గం వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేసాము. ప్రజలు ఈ యొక్క సభ్యత్వం ఉపయోగించుకోవాలని ప్రజలను కోరడమైనది. ఈరోజు నుండి 10వ తేదీ మంగళవారం వరకు శివాలయం సెంటర్ నందు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయబడును. ఎవరైనా వచ్చి సభ్యత్వం చేసుకోవాల్సిందిగా కోరడమైనది . కార్యక్రమంలో ప్రొద్దుటూరు జనసేన నాయకులు రామాజి ప్రసాద్, అక్కిదాసరి రామారావు ఆధ్వర్యంలో పీఓసీ శివ కళ్యాణ్ రెడ్డి, మంచి శివకుమార్, జిలాన్ భాషా, సంజీవ్, బాబ్జీ, మాదాసు మురళీ , లక్ష్మణ్ సింగ్, శంకర్, మధు తదితరులు పాల్గొన్నారు. సభ్యత్వం చేయదలచిన వారు క్రింది నెంబర్లకు 92900 00527, 98499 31445 సంప్రదించవలెనని అన్నారు.



## రిసెప్షన్ వేడుక పనులు

### సభ ప్రాంగణాన్ని పరిశీలించిన వైసీపీ నాయకులు

**ప్రొద్దుటూరు, మార్చి 04, (వుదయం జిల్లా బ్యూరో) మార్చి 5వ తేదీన** రాచమల్లు కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా రిసెప్షన్ సభా వేదిక కు నిర్వాహకులు తుదిమెరుగులు దిద్దుతున్నారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మరియు పాతకోట బంగారు రెడ్డి సభాప్రాంగాణంలో మరియు భోజనాలు వడ్డించే కౌంటర్లను పరిశీలించి తగు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి కడప జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహా రెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మరియు పలువురు వై.యస్.ఆర్.సి.పి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండండి

### మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి

**ఆత్మకూరు రూరల్ ఏఎస్పేట (వుదయం పవుతినిధి) మార్చి 4వ తేదీ** వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని, భవిష్యత్తు వైఎస్సార్సీపీదేనని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏఎస్ పేట మండలంలోని హసనాపురం గ్రామంలో రాజవోలు సొసైటీ మాజీ చైర్మన్ ప్రభాకర్ పేరుతో ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ ప్రారంభోత్సవానికి ఆయన, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డి అకాల మరణం వైఎస్సార్సీపీకి తీరనిలోటు అని, ఆయన పేరుతో సొంత నిధులు కేటాయించి బస్ షెల్టర్ నిర్మించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ బస్ షెల్టర్ నిర్మాణం వల్లన శ్రీకొలను, హసనాపురం గ్రామ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కూటమి పాలకులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై సొంత మీడియాతో దుష్ప్రచారం చేయించి అధికారంలోకి వచ్చారని అన్నారు.

జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిలో కొద్ది శాతం కూడా ఈ ప్రభుత్వం చేయలేదని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎన్నో పథకాలను మేజర్ హార్బర్, ఫిష్‌ల్యాండ్, మెడికల్ కళాశాలల ఏర్పాటు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనని అన్నారు. లడ్డులో నెయ్యి కల్తీ విషయంపై పవన్ కళ్యాణ్ ఎంతో నిజాయితీగా మాట్లాడారని అన్నారు. టీడీపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేష్ బాబు అనుసరిస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ఎదుర్కొందామని, త్వరలోనే ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తారని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో హైలెవల్ కెనాల్ మంజూరు చేసిది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని దానిని పూర్తి చేసేది కూడా వైఎస్సార్సీపీయేనని అన్నారు.



## పేద ముస్లింలకు మాంసం వితరణ

**ప్రొద్దుటూరు, మార్చి 04, (వుదయం జిల్లా బ్యూరో)** పవిత్ర రంజాన్ మాసం ను పురష్కరించుకుని 54 మంది పేద ముస్లిం కుటుంబాలకు ఒక్కొక్కరికి అర కిలో చొప్పున పొట్లేలు మాంసం ను ఉషా తారకరామ్ నియోజకవర్గ నందమూరి యువ సేవా సమితి ఆధ్వర్యంలో వితరణ గావించిన యీ కార్యక్రమంలో నందమూరి యువసేవా సమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి టప్పా మహబుబ్ బాష, యువసేవాసమితి కార్యదర్శులు తుపాకుల రసూల్, జియస్.చాందు బాష, డాక్టర్ మచ్చా నాగభూషణం, గంగుల కృష్ణ చైతన్యరెడ్డి, మహమ్మద్ రఫీ, రహంతుల్లా, జిలానీబాష తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల భూదాన భూమి బాధితులకు అక్కడే పక్కా భవనాలను నిర్మించి ఇవ్వాలి

- బీసీ ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్
- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

**ఖమ్మం వుదయం బ్యూరో మార్చి 4 :** బీసీ ఎస్సి ఎస్టి జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వెలుగుమట్ల భూదాన భూమి బాధితుల సమస్యలపై పలు డిమాండ్ల మీద వినతి పత్రాన్ని అందజేశారు . వెలుగుమట్లలోని 147 , 148 , 149 సర్వే నెంబర్లలోని భూదాన్ ట్రస్ట్ 62 ఎకరాలలో ఉన్న ఇండ్లు కూల్చబడి నిరాశ్రయులైన ప్రజలకు మరియు ఇండ్లు లేని ఇతర పేదలకు అక్కడే పక్కా భవనాలను నిర్మించి ఇవ్వాలి , భూదాన్ ట్రస్ట్ వారి 62 ఎకరాల భూమి ఉండగా కేవలం 31 ఎకరాలను మాత్రమే నిర్ధారించటం పై వివరణ ఇవ్వాలి బాధితులకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా ఇండ్లను కూల్చడం అప్రజాస్వామికము దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలి ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు బాధితులందరికీ సరైన పునరావాసకేంద్రలలో పౌష్టికరమైన భోజన ఏర్పాట్లు , వైద్య సౌకర్యం , విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించగలరు , బయో టాయిలెట్స్ ఏర్పాట్లు మరియు పరిసరాల పరిశుభ్రతపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పోడకంటి రాంబాబు , జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వరావు , కో కన్వీనర్ కొర్లపాటి రాఘవులు , కటకం వెంకటలక్ష్మి , జిల్లా కమిటీ మెంబర్ అనిక నాగేశ్వరరావు యాదవ్ , నర్ల శేషయ్య ముదిరాజ్ పాల్గొన్నారు .





# జాతీయం-అంతర్జాతీయం



## కశ్మీర్ లోయలో మెహబూబా ముఫ్తీ నిరసన



**కశ్మీర్, మార్చి 4 (వుదయం):** సుప్రీం నాయకుడు అయతొల్లా ఖమేనీని అమెరికా, ఇజ్రాయెల్ దాడులలో హతమార్చిన తర్వాత పిడిపి అధిపతి మెహబూబా ముఫ్తీ ఇరాన్ కు సంఘీభావం తెలపడం కశ్మీర్‌లో తీవ్ర ప్రతిస్పందనలకు దారి తీసింది. ఒక సుప్రసిద్ధ షియా నినాదాన్నిగుర్తు చేస్తూ ఇజ్రాయెల్ నాయకత్వాన్ని నిరసన సందర్భంగా బహిరంగంగా ఖండించారు. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతెన్యాహు పోస్టర్‌ను కూడా తగలబెట్టారు. లోయలోని కొన్ని ప్రాంతాల్లో ప్రదర్శనల కారణంగా భద్రతా చర్యలను పెంచడం, ప్రజా నిరసనలు కొనసాగుతున్నందున అధికారులు పాఠశాలలను మూసివేయడం, పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్న నేపథ్యంలో రాజకీయ ప్రతిస్పందనల మధ్య ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి.

**నెతెన్యాహూ పోస్టర్‌ను తగులబెట్టి మెహబూబా**

మీతో శాంతియుతంగా నిలబడే వారితో నేను శాంతియుతంగా ఉంటాను, మిమ్మల్ని వ్యతిరేకించే వారిని, ఆఖరి రోజు వరకు వ్యతిరేకిస్తాను అనే నినాదం ఇస్తూ తర్వాత మెహబూబా ముఫ్తీ ప్రజల దృష్టిని ఆకర్షించారు. షియా సమాజంలో చాలామంది గౌరవించే వ్యక్తి అయిన ఖమేనీ కోసం దుఃఖిస్తున్న వారికి సంఘీభావం తెలుపుతూ పిడిపి నాయకురాలు ఈ నినాదాన్ని ఉపయోగించారు.

**కశ్మీర్‌లో నిరసనలు, పాఠశాలల మూసివేత**

ఖమేనీ మరణానంతరం లోయలో చోటు చేసుకున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా కశ్మీర్ వ్యాప్తంగా పాఠశాలలు, విద్యా సంస్థలను మూసివేయాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. భద్రతా దళాలు నిఘా పెంచడంతో విద్యార్థుల భద్రతను నిర్ధారించడం, అంతరాయాన్ని నివారించడమే లక్ష్యంగా ఈ చర్య తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఎంపీ రుహుల్లా మెహదీ నిరసనలకు సంబంధించిన నినాదాన్ని కలిగి ఉన్న పోస్ట్‌ను షేర్ చేసిన తర్వాత ఈ పరిణామాలు రాజకీయ చర్చకు దారితీశాయి. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో అనేక వర్గాల నుండి విమర్శలను ఎదుర్కొంది, కొందరు సున్నితమైన సమయంలో రెచ్చగొట్టే ప్రకటన చేశారని ఆరోపించారు.

# యుద్ధంలో ఆఫ్ఘన్‌దే పైచేయి





**వుదయం డెస్క్, మార్చి 4**

పాకిస్తాన్‌ఆఫ్ఘనిస్తాన్ యుద్ధంలో ఏడవ రోజు, వ్యూహాత్మకంగా కీలకమైన తోర్ఖం క్రాసింగ్ వద్ద ఇస్లామాబాద్ దళాలను స్పష్టమైన తిరోగమనంలోకి ఆఫ్ఘన్ దళాలు నెట్టడంతో పాకిస్తాన్ సైనిక ఉనికికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆఫ్ఘన్ దళాలు వివాదాస్పద డ్యూరాండ్ రేఖను మంగళవారం ఉదయం దాటడంతో నంగర్‌హార్ ఖైబర్ సెక్టార్‌లో ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఒక జాతీయ ఛానెల్ ప్రకారం, ఏడు పాకిస్తాన్ సైనిక పోస్టులను లక్ష్యంగా చేసుకుని ఆఫ్ఘన్ దళాలు సమన్వయంతో దాడులు చేసిన తరువాత అవి ధ్వంసమయ్యాయని పేర్కొంది. ఫార్వార్డ్ పొజిషన్లో మోహరించిన పాకిస్తాన్ దళాలలో ప్రాణనష్టం సంభవించినట్లు తెలిపింది, ఇది పాకిస్తాన్ సరిహద్దు రక్షణకు తీవ్రమైన దెబ్బ.

**బలగాలు, స్థిరీకరణ**

ప్రారంభ దాడి తరువాత, ఆఫ్ఘనిస్తాన్ తన లాభాలను ఏకీకృతం చేసుకోవడానికి వేగంగా కదిలింది. 205 అల్ బదర్ కార్ప్స్ నుండి ప్రత్యేక యూనిట్లు ఈరోజు తోర్ఖం అక్షం వైపు మోహరించారు. ఈ రంగంపై ఆఫ్ఘన్ ఆధిపత్యాన్ని బలోపేతం చేశాయి.ఏడవ రోజు ఆఫ్ఘన్ దళాలు ముందుకు సాగుతుండగా పాకిస్తాన్ దళాలు తోర్ఖం నుంచి పారిపోయాయి. ఆఫ్ఘన్ దళాలు సరిహద్దు ద్వారం వైపు ఉన్న ఎత్తైన భూభాగంలో ఉంచిన పాకిస్తాన్ పోస్టులను క్రమపద్ధతిలో కూల్చివేసాయి, ఈ స్థానాలు ఒకప్పుడు పాకిస్తాన్‌కు వ్యూహాత్మక ఆధిపత్యాన్ని ఇచ్చాయి.

**శతగ్ని కాల్పులు, ఫ్రంట్‌లైన్ నష్టాలు**

మధ్యాహ్ననికి, ఆఫ్ఘన్ శతగ్నులు, రాకెట్ లాంచర్లు తోర్ఖం సమీపంలోని లాండి కోటల్ సెక్టార్‌లోని పాకిస్తాన్ సైనిక మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశాయి. సుమారు ఉదయం 10:30 గంటలకు, ఒక ఆఫ్ఘన్ స్నైపర్ తోర్ఖం గేట్ దగ్గర ఉన్న ఒక పాకిస్తాన్ సైనికుడిని హతమార్చాడు. ఇది పాకిస్తాన్ ఫ్రంట్‌లైన్ మోహరింపు దుర్బలత్వాన్ని పట్టి చూపుతోంది. తోర్ఖం గేట్ దగ్గర 100 మందికి పైగా భారీగా ఆయుధాలు ధరించిన ఆఫ్ఘన్ సైనికులు స్థిరంగా నిలిచి పోరాటం సాగిస్తున్నట్టు కొన్ని ఛానెళ్లకు అందుబాటులోకి వచ్చిన విజువల్స్ వెల్లడిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఇందుకు విరుద్ధంగా, ఆర్థికంగా కీలకమైన ఈ క్రాసింగ్ వద్ద ఒకప్పుడు భారీగా కేంద్రీకృతమై ఉన్న పాకిస్తాన్ దళాలు గత వారంలో ప్రధాన గేట్ ప్రాంతం నుంచి దాదాపు ఆరు కిలోమీటర్ల దూరం వరకూ వెనక్కి తగ్గాయని, ఇది వారు భూభాగాన్ని కోల్పోవడమే కాదు, నైతిక ధైర్యాన్ని కూడా కోల్పోయారనే విషయాన్ని సూచిస్తోందని విశ్లేషకులు అంటున్నారు.

**వ్యూహాత్మక, ఆర్థిక చిక్కులు**

తోర్ఖం ఆఫ్ఘనిస్తాన్ పాకిస్తాన్ మధ్య అత్యంత కీలకమైన వాణిజ్య ధమనులలో ఒకటి, ఇది పెద్ద ఎత్తున వాణిజ్యం. రవాణా కదలికలను సులభతరం చేస్తుంది. ఇంత వ్యూహాత్మకంగా సున్నితమైన ప్రదేశం నుంచి పాకిస్తాన్ వైదొలగడం అన్నది ఆ సైనిక స్థానాన్ని బలహీనపరచడమే కాకుండా, సరిహద్దులోని చారిత్రాత్మకంగా వివాదాస్పదమైన దాని సరిహద్దు నిర్వహణ దుర్బలత్వాన్ని కూడా బహిర్గతం చేస్తుంది. ఆఫ్ఘన్ దళాలు తమ స్థానాన్ని పటిష్టం చేసుకుంటున్న కొద్దీ, ఇస్లామాబాద్ చాలా కాలంగా నియంత్రణలో ఉందని చెప్పుకుంటున్న సరిహద్దుపై సైనికంగా. ప్రతీకాత్మకంగా పెరుగుతున్న ఒత్తిడిని ఎదుర్కొంటోంది.

## ఫిన్లాండ్ అధ్యక్షుడి భారత పర్యటన



**న్యూఢిల్లీ, మార్చి 4 (వుదయం):**

వాణిజ్యం, పెట్టుబడులు, కీలక సాంకేతికత సహా విస్తృత రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని పెంచేందుకు ఫిన్నిష్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ బుధవారం తన నాలుగు రోజుల భారత పర్యటనకు విచ్చేశారు. గురువారంనాడు స్టబ్ ప్రధానమంత్రి మోడీతో సమావేశమై చర్చలు నిర్వహించనున్నారు. అనంతరం, అనేక రంగాలలో సహకారాన్ని పెంచుకునేందుకు ఇరు పక్షాలు పలు అవగాహనా ఒప్పందాలపై సంతకాలు చేస్తారని అంచనా. ఈ సమావేశంలో పశ్చిమాసియాలో సంక్షోభం ప్రస్తావన కూడా ప్రముఖంగా రానుంది. ఈ పర్యటన ఫిన్లాండ్, భారత్ మధ్య వాణిజ్యం సహా అన్ని రకాల సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని స్టబ్ న్యూఢిల్లీకి బయలుదేరే ముందు పేర్కొన్నారు.

గురువారం సాయంత్రం జరిగే రైసినా డైలాగ్ ప్రారంభ సమావేశంలో ఫిన్నిష్ అధ్యక్షుడు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. విమానాశ్రయంలో స్టబ్‌కు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఘన స్వాగతం పలికారు. భారతదేశం, ఫిన్లాండ్ ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలతో కూడిన ఆత్మీయ, స్నేహపూర్వక సంబంధాన్ని పంచుకుంటాయి. అధ్యక్షుడు స్టబ్ పర్యటన భారతదేశంఫిన్లాండ్ సంబంధాలకు మరింత శక్తినిస్తుంది అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఫిన్లాండ్ అధ్యక్షుడితో పాటు మంత్రులు, సీనియర్ అధికారులు, వ్యాపార నాయకులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం భారత్ విచ్చేసింది. ఫిన్లాండ్ ప్రధాన మంత్రి పెట్టేరి ఓర్పో ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం న్యూఢిల్లీ సందర్శించిన కొద్ది వారాల తర్వాత స్టబ్ భారతదేశ పర్యటన జరుగుతోంది. ఫిన్నిష్ అధ్యక్షుడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్‌ను కూడా మర్యాదాపూర్వకంగా కలుసుకోనున్నారు. శుక్రవారం స్టబ్ ముంబైకు వెళ్లనున్నారు. అక్కడ ఆయన పలువురు వ్యాపార నాయకులను కలుసుకుంటారు. శనివారంనాడు ఫిన్నిష్ నాయకుడు తన పర్యటన ముగించుకొని తిరిగి వెళ్లనున్నారు.

## ఖమేనీ అంత్యక్రియలు నేడు ప్రారంభం



**వుదయం డెస్క్, మార్చి 4 :**

ఇరాన్ సుప్రీం నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు బుధవారం తెహ్రాన్‌లో జరుగనున్నట్టు ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది. శనివారం యుఎస్ ఇజ్రాయిల్ జరిపిన దాడులలో ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. అంత్యక్రియల కార్యక్రమం రాత్రి 10 గం.లకు ప్రారంభం అయ్యి, ఆయన మృతదేహాన్ని ఊరేగింపు నిర్వహించే ముందు మూడు రోజుల పాటు కొనసాగుతాయని ఇరాన్ మీడియా తెలిపింది. తెహ్రాన్‌లోని ఇమామ్ ఖమేనీ గ్రాండ్ మసీదును సందర్శించడం ద్వారా మరణించిన నాయకుడికి ప్రజలు అంతిమనివాళులు అర్పించవచ్చని ఇస్లామిక్ డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్ కౌన్సిల్ ప్రకటించినట్టు అక్కడ మీడియా తెలిపింది. ఖమేనీని ఈశాన్య ఇరాన్‌లోని ఆయన స్వస్థలమైన మాషాద్‌లో ఖననం చేస్తారు. నూతన సుప్రీం నాయకుడిగా ఖమేనీ కుమారుడు మొజ్తబా ఖమేనీని బుధవారం ఎన్నిక చేసుకున్నారు. కాగా, ఇజ్రాయెల్‌ను నాశనం చేసేందుకు కుట్రలు పన్నే, యునైటెడ్ స్టేట్స్‌కు ముప్పుగా పరిణమించే, ప్రజలను అణచివేసే ఏ వారసుడైనా నిర్మూలనకు నిర్ద్వంద్వంగా లక్ష్యం అవుతాడని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ప్రకటించారు. ఖమేనీ అంత్యక్రియలు ప్రారంభం కాకముందే, ఇజ్రాయెల్ ఈ ప్రకటన చేసింది. సుదీర్ఘకాలంగా టెల్ అవీవ్ లక్ష్యంగా ఉన్న, ఇరాన్ అణు ఆశయం పట్ల వాషింగ్టన్ తీవ్ర అభ్యంతరాల నేపథ్యంలో యుఎస్ ఇజ్రాయెల్ ఉమ్మడిగా దాడులలో ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే.

# ఖమేనీ వారసుడు ఎవరైనా పాత పద్ధతిలో ఉంటే మాకు లక్ష్యమే

**వుదయం డెస్క్, మార్చి 4 :**



ఖమేనీ మరణానంతరం ఇరాన్ సుప్రీం నాయకుడు ఎవరవుతారన్న సస్పెన్స్ మధ్య అతని కుమారుడు మొజ్తాబాను వారసుడిగా ఎన్నుకొన్నట్టు తెలుస్తోంది. కాగా, అతని వారసుడి పేరు ఏమిటి లేదా అతను ఎక్కడ దాక్కున్నాడు అన్నది విషయమే కాదని ఇజ్రయెల్ రక్షణ మంత్రి కాట్జ్ పేర్కొనడం విశేషం. ఆపరేషన్ లయన్స్ రోర్ లక్ష్యాలలో అంతర్భాగంగా మిషన్‌ను నిర్వహించేందుకు తాను, ప్రధానమంత్రి ఐడిఎఫ్‌ను ఆదేశించామని ఇజ్రయెల్ రక్షణమంత్రి సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇరాన్ ప్రజలు తమ పాత పాలకులను కూలతోసి, దాని స్థానంలో ఎన్నుకునే పరిస్థితులను సృష్టించేందుకు ఇరాన్ ప్రభుత్వ సామర్థ్యాలను మా అమెరికన్ భాగస్వాములతో కలిసి పూర్తిస్థాయిలో పని చేస్తామని ఆయన అన్నారు.

మొజ్తాబా ఖమేనీని వారసుడిగా అసెంబ్లీ త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని ఇజ్రాయెల్ సీనియర్ అధికారులు వైనెట్ న్యూస్‌తో అన్నారు. అయితే, ఈ పరిణామంపై అధికారిక ఇరాన్ రాష్ట్ర మీడియా నుండి ఎటువంటి స్వతంత్ర నిర్ధారణ రాలేదు. ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్ సైన్యం తదుపరి సుప్రీం నాయకుడిని ఎన్నుకునే పనిలో ఉన్న మతాధికారుల సంస్థ అయిన ఇరాన్ నిపుణుల సభను లక్ష్యంగా చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. దక్షిణ తెహ్రాన్‌కు సమీపంలో గల క్వోం నగరంలో నిపుణుల సభ ఆవరణపై దాడి జరిగినట్టు ఇరాన్, ఇజ్రాయెలీ మీడియా పేర్కొన్న విషయం తెలిసిందే. ఇజ్రయెలీ అధికారులు ఖమేనీ వారసుడిని ఎన్నుకునేందుకు సభ సమావేశమైందని పేర్కొనగా, ఇరాన్‌కు చెందిన తస్నీం న్యూస్ ఏజెన్సీ మాత్రం ఆ సమయంలో అటువంటి సమావేశం ఏమీ జరగలేదని పేర్కొంది. మరొక ఇరాన్ న్యూస్ ఏజెన్సీ ఫార్స్ మాత్రం, అసెంబ్లీ మారుమూల ప్రాంతంలో, ఇతర సురక్షిత పద్ధతుల ద్వారా ఓటింగ్ సెషన్‌లను నిర్వహిస్తోందని తెలిపింది. కొత్త నాయకుడి ప్రకటన త్వరలో రావచ్చని అది మంగళవారం పేర్కొంది.

## మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగుబాటు?



**ఢిల్లీ:** మావోయిస్టు అగ్రనేత, సీపీఐ(మావోయిస్టు) మాజీ ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి లొంగిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అమిత్ షా సమక్షంలో గణపతి లొంగిపోయే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 50 ఏళ్ల పాటు మావోయిస్టు ఉద్యమాన్ని నడిపిన గణపతి.. ఆపరేషన్ కగార్ తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లారు. నేపాల్‌లో గణపతి ఆశ్రయం పొందుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. నేపాల్ నుంచి ఢిల్లీకి చేరుకున్న గణపతి.. లొంగిపోతున్నట్లు ఢిల్లీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. గణపతి లొంగుబాటుతో మావోయిస్టులో అగ్రనేతల శకం దాదాపు ముగిసినట్లే.

## తెహ్రాన్ వ్యాప్తంగా భద్రతా కేంద్ర కార్యాలయాలపై దాడులు



**వుదయం డెస్క్, మార్చి 4 :**

తెహ్రాన్ వ్యాప్తంగా డజన్ల కొద్దీ సైనిక లక్ష్యాలపై దాడులు చేసినట్టు ఇజ్రాల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) అధికార ప్రతినిధి అచివే ఆడ్రీ ప్రకటించారు. ఈ దాడులు ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ తో లంకె కలిగిన పారామిలటరీ దళమైన బసీజ్ కేంద్ర కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయి. ఇందుకు అదనంగా మిస్సైల్ లాంచ్ ప్యాడ్‌లను, డిఫెన్స్ వ్యవస్థలను, ప్రభుత్వం పదాతి దళం సరఫరా, లాజిస్టిక్స్ డైరెక్టొరేట్ పై దాడులు జరిపినట్టు వివరించింది. ఇరాన్ ప్రభుత్వ మౌలిక సదుపాయాలపై దాడులను తీవ్రతరం చేయడాన్ని ఐడిఎఫ్ కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.

**ఖతార్‌లో యుఎస్ వైమానిక స్థావరంపై ఇరాన్ క్షిపణి దాడి**

ఖతార్ పై రెండు బాలిస్టిక్ క్షిపణులతో ఇరాన్ దాడి చేసినట్టు, ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇందులో ఒక క్షిపణిని ఖతారీ వైమానిక రక్షణ వ్యవస్థలు అడ్డుకోగా, మరొకటి ఈ ప్రాంతంలోని అతిపెద్ద అమెరికన్ స్థావరం అయిన ఆల్ ఉదైద్‌లో గల యుఎస్ వైమానిక స్థావరాన్ని తాకింది. కాగా, ఈ దాడిలో ఎవరూ మరణించలేదని ఖతార్ తెలిపింది.

## వాట్సప్ చాట్‌ల ఆధారంగా విడాకులివ్వలేం: బాంబే హైకోర్టు



**వుదయం డెస్క్, మార్చి 4 :**

ఓ జంట విడాకుల కేసులో బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేవలం వాట్సప్ చాట్‌ల ఆధారంగా చేసిన క్రూరత్వం ఆరోపణలు పరిగణనలోకి తీసుకుని విడాకులు మంజూరు చేయలేమని పేర్కొంది. ఈ క్రమంలోనే గతంలో ఫ్యామిలీ కోర్టు మంజూరు చేసిన విడాకుల ఉత్తర్వులను పక్కన పెట్టింది. ఈ కేసులో భార్యకు తన వాదనలను వినిపించేందుకు కింది కోర్టు అవకాశం ఇవ్వలేదని తెలిపింది. భార్య నుంచి విడాకులు కోరుతూ ఓ వ్యక్తి గతంలో నాసిక్ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించాడు. భార్యతో చేసిన వాట్సప్ చాట్‌ల వివరాలను సమర్పించాడు. అందులో కాపురాన్ని నాసిక్ నుంచి పుణెకు మార్చాలని ఆమె డిమాండ్ చేసిందని, అత్త, వదినలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిందని పేర్కొన్నాడు. ఈ ఆధారాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం..వాట్సప్ చాటింగ్ ద్వారా ఆమె భర్తపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు యత్నించారని, ఎమోషనల్ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డారని, అసభ్యకరమైన భాషను ఉపయోగించారని తెలిపింది. ఈ నేపథ్యంలో క్రూరత్వం కింద అతడు విడాకులకు అర్హుడని తన ఉత్తర్వుల్లో పేర్కొంది.దీన్ని సవాల్ చేస్తూ ఆమె బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో తన వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వకుండా ఫ్యామిలీ కోర్టు ఏకపక్షంగా ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ పిటిషన్ విచారించిన ఉన్నత న్యాయస్థానం.. ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసింది. "భర్త సమర్పించిన సాక్ష్యాలను (వాట్సప్ చాట్‌లు) ఖండించేందుకుగానూ కుటుంబ న్యాయస్థానం ఆమెకు అవకాశం ఇవ్వలేదు. కేవలం వాట్సప్ చాట్‌లపై ఆధారపడి, విడాకులను మంజూరు చేయలేం. ఎందుకంటే ప్రధాన సాక్ష్యాల ద్వారా నిరూపితం కాలేదు" అని పేర్కొంది.

ఈ కేసును మళ్లీ విచారించాలంటూ ఫ్యామిలీ కోర్టుకు పంపింది. ఈసారి భార్యకూ వాదనలు వినిపించేందుకు, సాక్ష్యాలను సమర్పించేందుకు అవకాశం ఇవ్వాలని ఆదేశించింది. అదే సమయంలో ఈ జంట తిరిగి కలిసి ఉండేందుకు మధ్యవర్తిత్వం అవకాశాలనూ పరిశీలించాలని సూచించింది.

## మిగతావారికి ఇవి ఎన్నికలు

**మా పార్టీకి భావోద్వేగం: విజయ్**

**వుదయం డెస్క్, మార్చి 4 :**

కొన్ని నెలల్లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది . ఈసారి ప్రముఖ నటుడు విజయ్ పార్టీ టీవీకే (తమిళగ వెట్రి కళగం) బరిలో ఉండటమే అందుకు కారణం. తంజావూరు జిల్లాలో జరిగిన బహిరంగ ర్యాలీలో పార్టీ మ్యానిఫెస్టోను విజయ్ ఆవిష్కరించారు. ఈసారి జరిగే ఎన్నికలు ఇతరులకు సాధారణమేనని, తనకు మాత్రం ఇవి ఓ భావోద్వేగమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

"తమిళనాడులో ఈసారి జరిగే ఎన్నికలు ఇతరులకు సాధారణమే.. కానీ నాతో పాటు నన్ను ప్రేమించే ప్రజలకు భావోద్వేగం. ఈ సారి ఎన్నికల్లో దిల్లీ టీమ్ (భాజపా)తో సహా అన్ని జట్లను టీవీకే ఓడిస్తుంది. క్రికెట్‌లో తమిళనాడు సీఎస్కేకు విజిల్ వేస్తే.. ఈ ఎన్నికల్లో టీవీకే 'విజిల్' (టీవీకే పార్టీ గుర్తు) మారుమోగనుంది." అని విజయ్ అన్నారు. అలాగే పలు హామీలు ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే, రెండు ఎకరాలలోపు వ్యవసాయ భూమి ఉన్న రైతు బిడ్డల ఉన్నతవిద్యకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు. అయితే ఆ కుటుంబాల్లో ఏ ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం ఉండకూడదన్నారు. ఉన్నత విద్యకోసం భారీగా ఖర్చు చేయలేని పేద కుటుంబాలకు సహకరించడమే తమ ఉద్దేశమన్నారు. మత్స్యకారుల కుటుంబాలకు రక్షణ కల్పిస్తామన్నారు. అవినీతికి పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## పెంటగాన్ నివేదిక లీక్.. అమెరికా వద్ద తగ్గిపోతున్న క్షిపణి నిల్వలు

**వుదయం డెస్క్, మార్చి 4 :**

ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో.. అగ్రరాజ్య క్షిపణి నిల్వలకు సంబంధించిన కీలక నివేదికలు బయటకు వచ్చాయి. అందులో క్షిపణుల నిల్వలు తగ్గిపోతున్నట్లు పెంటగాన్ వెల్లడించింది. ముఖ్యంగా ఇంటర్‌సెప్టర్ క్షిపణులు, గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ల నిల్వలు గణనీయంగా తగ్గినట్లు తెలుస్తోంది. ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను ఎదుర్కోవడంలో ప్రస్తుతం ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయి. ట్రంప్ మరో 10 రోజులు ఇలాగే దాడులు కొనసాగిస్తే అవి పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆయుధ, క్షిపణి నిల్వలను తిరిగి పెంచుకోవడానికి అధిక ఖర్చులను భరించాల్సి ఉంటుందని ఈ మేరకు పెంటగాన్ ట్రంప్‌నకు తెలిపినట్లు నివేదికలు వెల్లడించాయి. కీలకమైన ఆయుధాల కొరత వల్ల ఇరాన్ దాడులను తిప్పి కొట్టడం కూడా అసాధ్యంగా మారే అవకాశం ఉందని హెచ్చరించాయి. కొన్నేళ్లుగా ఇజ్రాయెల్, ఉక్రెయిన్ వంటి మిత్ర దేశాలకు సైనిక సహాయం అందిస్తుండడంతో.. అమెరికా నిల్వలు తగ్గినట్టు తెలిపాయి. అయితే ట్రంప్ తమ వద్ద లెక్కలేనన్ని ఆయుధాలు ఉన్నట్లు మంగళవారం పేర్కొన్నారు. ఇరాన్‌తో పోరాటానికి కావాల్సినన్ని ఆయుధ నిల్వలు ఉన్నాయన్నారు. ఉన్నతశ్రేణి ఆయుధాలను ఇతర దేశాల్లోనూ నిల్వ చేసినట్లు చెప్పారు. ఇరాన్‌పై దాడులు మరో 5వారాలు కానీ..అంతకంటే ఎక్కువకాలం కానీ కొనసాగొచ్చని పేర్కొన్నారు.








"ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ హత్యను ఖండిస్తున్నాను. అమెరికా, ఇజ్రాయిల్ లు ఏ చట్టం కింద ఈ ఘాతుకానికి పాల్పడ్డాయి? ఈ సమయంలో నిగ్రహాన్ని పాటించాల్సిందిగా జమ్ము-కశ్మీర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. వారి భావోద్వేగాలు అదుపు చేసుకోవాల్సిందిగా అర్థిస్తున్నాను. వారి ఆగ్రహాన్ని చట్టబద్ధమైన శాంతీయుతమైన విధానాల ద్వారా వ్యక్తం చేయాలని కోరుతున్నాను. బయటి శక్తుల జోక్యం లేకుండా తమకు ఎవరు నాయకత్వం వహించాలో తామే నిర్ణయించుకునే హక్కు ఇరాన్ ప్రజలకు ఉంది. ఈ సమయంలో జమ్ము-కశ్మీర్ పోలీసులు గాని, కేంద్ర అర్థసైనిక దళాలు గాని, తమ వద్ద గల అధికారాలను ఆయుధాలను దుర్వినియోగం చేయడానికి వీలులేదు."

**- ఒమర్ అబ్దుల్లా, ముఖ్యమంత్రి, జమ్ము-కశ్మీర్**

## వే'మన'పద్యం

**కనకమృగము భువిని గద్దు, లే దనకను**
**తరుణి విడిచి చనియె దాశరథియు**
**తెలివిలేనివాడు దేవుడెట్లాయెరా**
**విశ్వదాభిరామ వినురామవేమ.**



## సంపాదకీయం

# రాష్ట్రాల హక్కుల సాధన ఉద్యమం!

దేశంలో ఉన్నది కేంద్రీకృత వ్యవస్థా, సమాఖ్య( ఫెడరల్ ) వ్యవస్థా అనే అనుమానం తల ఎత్తి చాలా కాలం అయింది.ముఖ్యంగా కేంద్రంలో గల బి జె పి నాయకత్వంలోని ఎన్ డి ఎ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాలకు ప్రాధాన్యం బొత్తిగా తగిపోయి,, అన్నీ కేంద్రం పాదాక్రాంతం కావడం జోరందుకున్నది. రాష్ట్రాల ఖజానాలకు భరోసాగా ఉంటూ వచ్చిన పరోక్ష పన్నుల వ్యవస్థను కేంద్రం గుత్తాధిపత్యంలోని వస్తు, సేవల పన్ను ( జి ఎస్ టి ) గా మార్చి దాని పగాలు పూర్తిగా అది చేజిక్కించుకున్నప్పుడే కేంద్రీకృత ఉక్కుపాదం రూపుదిద్దుకున్నది. ఈ జి ఎస్ టి ధనం నుంచి కేంద్రమే రాష్ట్రాలకు నిధులు కేటాయించే పద్ధతివల్ల ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.ఇంకా గవర్నర్ల ను కేంద్రం తన ఏజెంట్లుగా దుర్వినియోగం చేసే ధోరణి ప్రబలింది.వారు ప్రతిపక్షాల అధికారం లోని ముఖ్యమంత్రులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన కేంద్ర దర్యాప్తు సంస్థలు మోడీ ప్రభుత్వ ఊడిగం చేస్తున్నాయి. ఎంతో కీలకం, దేశ ప్రజా స్వామ్యానికి ప్రాణ సమానమైన ఎన్నికల సంఘం దుస్థితీ అదే అయింది. ఈ నేపథ్యంలో ఫెడరల్ వ్యవస్థ పునరుదరణకు, రాష్ట్రాల హక్కుల సాధనకు ప్రతిపక్షం నడుం బిగించడం, ఇందులో దక్షిణాది రాష్ట్రాలు ముందుండడం గమనించవలసిన అంశం. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య తమిళనాడు సీఎం స్టాలిన్ కు తాజాగా రాసిన లేఖ ముఖ్యమైనది.కేంద్రాన్ని బలహీనపరచకుండా దానిని తగిన స్థాయికి పరిమితం చేస్తూ రాష్ట్రాల ప్రాధాన్యాన్ని పెంచడం దిశగా నిర్మాణాత్మక సమాఖ్య కోసం జరుపుతున్న చర్చల్లో పార్టీలకు అతీతంగా అన్ని రాష్ట్రాలూ పాల్గోవాలని అందులో ఆయన విజ్ఞప్తి చేయడం విజ్ఞతయుతంగా ఉన్నది.

ఎవరు అధికారంలో ఉన్నా, వేరెవరు లేకున్నా అది శాశ్వతం కాదు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాష్ట్రాల ఆర్థిక వెన్నెముక, సాంస్కృతిక ఆత్మగౌరవం వంటి వాటికి చిన్న గాయమైనా తగలకుండా కాపాడుకోవలసి ఉంది. రాష్ట్రాలు తమ బాధ్యతలు నెరవేర్చడానికి అవసరమైన ఆర్థిక అధికారాలు కలిగి ఉండాలని సిద్దరామయ్య చేసిన సూచన శిరోధార్యమైనది.ఆయన అన్నట్టు సహకార సమాఖ్య విధానం, రాజ్యాంగం పట్ల విశ్వాసం, వైవిధ్యం యెడల గౌరవం లోనే భారత దేశ బలం ఇమిడి ఉంది. వాస్తవానికి ఇంత సువిశాల దేశంలో గల ఇన్ని రాష్ట్రాలకు సొంత ఎన్నికల వ్యవస్థలు, ఆర్థిక నియమాలు వంటివి ఉండాలి. నిపుణులు ఇప్పటికీ మనది అర్థ ఫెడరల్ వ్యవస్థగా పరిగణిస్తున్నారు. దీనికి కూడా తల కొరివి పెట్టాలని ప్రస్తుత కేంద్ర పాలకులు కోరుకుంటున్నారు. ఆ దాడి నుంచి రాష్ట్రాలు తమను తాము కాపాడుకోవాలి.ఇండియా రాష్టాల యూనియన్ మాత్రమే గాని కేంద్రీకృత వ్యవస్థ కాదని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అన్న మాటను వాస్తవం చేయాలి.

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# తప్పు ఒప్పుకోవడం మహా శక్తి!

మనిషి అంటేనే అసంపూర్ణతల కలయిక. సృష్టిలో ఏ ప్రాణికి లేని విచక్షణ జ్ఞానం మనిషికి ఉంది, కానీ అదే సమయంలో పొరపాట్లు చేసే బలహీనత కూడా ఉంది. తప్పు చేయడం మానవ సహజం, దానిని సరిదిద్దుకోవడం దైవత్వం అని పెద్దలు ఊరికే అనలేదు. అయితే, ఈ ఆధునిక కాలంలో తప్పు అనే మాట ఒక అవమానంగా, ఒక ఓటమిగా మారిపోయింది. ఒక పొరపాటు జరిగినప్పుడు దానిని నిజాయితీగా అంగీకరించే గుణం క్రమంగా క్షీణిస్తోంది. దీనికి ప్రధాన కారణం మన మనసు చుట్టూ అహంకారం (Ego) నిర్మించుకున్న అభేద్యమైన కోట. అసలు మన తప్పును మనం ఎందుకు అంగీకరించలేకపోతున్నాం? మన అంతరాత్మకు, మన అహంకారానికి మధ్య జరుగుతున్న ఈ యుద్ధంలో విజేత ఎవరు? అహంకారం అనేది ఒక వింతైన ఆయుధం. ఇది మనల్ని మనం గౌరవించుకోవడానికి అవసరమైన స్వీయ గౌరవం (Self-respect) లాగా కనిపిస్తూనే, లోలోపల మనల్ని ఇతరుల నుండి వేరు చేసే గోడగా మారుతుంది. మనస్తత్వ శాస్త్రం ప్రకారం, అహంకారం అనేది మన బలహీనతలను కప్పిపుచ్చే ఒక రక్షణ కవచం (Defense Mechanism). మనం ఒక తప్పు చేశామని అంగీకరిస్తే, సమాజం మనల్ని తక్కువ చేసి చూస్తుందేమో, మన విలువ పడిపోతుందేమో అనే భయం అహాన్ని పెంచి పోషిస్తుంది. నేను ఎప్పుడూ సరైనవాడినే అనే భ్రమలో బతకడం వల్ల తాత్కాలికంగా మనశ్శాంతి దొరికినట్లు అనిపించినా, అది మన వ్యక్తిత్వాన్ని లోలోపల ఖాళీ చేసేస్తుంది. అహంకారం కాపలా కాస్తున్న మనసు కొత్త విషయాలను నేర్చుకోలేదు, ఎందుకంటే నేర్చుకోవాలి అంటే మొదట నాకు తెలియదు లేదా నేను తప్పు చేశాను అని అంగీకరించాలి. ఆ వినయం లేని చోట జ్ఞానం నిలవదు. మనుషుల మధ్య దూరాన్ని పెంచేది భౌగోళిక దూరం కాదు, అంగీకరించని తప్పులు. ఈ రోజుల్లో విడాకులు, విడిపోతున్న స్నేహాలు, తోబుట్టువుల మధ్య ఆస్తి తగాదాలు వీటన్నింటి వెనుక ఉన్న మూల సూత్రం నేను ఎందుకు తగ్గాలి? అనే అహంకారమే. భార్యాభర్తల మధ్య గొడవలు రావడం సహజం. కానీ ఆ గొడవ ముగిసేది ఎక్కడ? ఎవరో ఒకరు క్షమించు, నాది తప్పు అని అన్నప్పుడు మాత్రమే. కానీ చాలా మంది పురుషులు తమ పితృస్వామ్య అహంకారంతోనో, లేదా స్త్రీలు తమ ఆత్మగౌరవం దెబ్బ తింటుందనే భయంతోనో ఆ ఒక్క మాట అనడానికి ఇష్టపడరు. ఫలితంగా, చిన్నపాటి అసహనం కాస్తా పెద్ద విద్వేషంగా మారుతుంది. రాజేష్, శ్రీదేవిల ఉదాహరణే తీసుకుంటే, అక్కడ సమస్య తేదీ మర్చిపోవడం కాదు, మర్చిపోయిన విషయాన్ని అంగీకరించకుండా ఎదుటివారిపైకి నెట్టేయడం. ఇది భాగస్వామిలో నా భావాలకు విలువ లేదుఅనే అసంతృప్తిని మిగిలిస్తుంది. తల్లిదండ్రులు దైవ సమానులు అని మనం నమ్ముతాం. కానీ వారు కూడా మనుషులే, వారూ తప్పులు చేస్తారు. అయితే, పిల్లల ముందు తమ తప్పును ఒప్పుకుంటే తమ అధికారం పోతుందని చాలామంది తల్లిదండ్రులు భయపడతారు. దీనివల్ల పిల్లల్లో తల్లిదండ్రుల పట్ల గౌరవం పెరగాల్సింది పోయి, వారి ద్వంద్వ వైఖరి పట్ల అసహ్యం కలుగుతుంది. ఒక తండ్రి తప్పు చేసినప్పుడు కొడుకుకి సారీ చెబితే, ఆ కొడుకు తండ్రిని తక్కువ చేసి చూడడు, పైగా మా నాన్న ఎంత నిజాయితీపరుడు! అని మరింత ఎక్కువగా ప్రేమిస్తాడు. కార్పొరేట్ ప్రపంచంలో లేదా ఏదైనా వృత్తిలో తప్పును కప్పిపుచ్చడం అనేది వినాశకరమైన పరిణామాలకు దారితీస్తుంది. ఒక మేనేజర్ లేదా టీమ్ లీడర్ తన అహంకారం కోసం తప్పుడు నిర్ణయాన్ని సమర్థించుకుంటూ పోతే, అది సంస్థ పతనానికి దారితీస్తుంది. విక్రమ్ మరియు ప్రదీప్ కథలో చూసినట్లుగా, తన తప్పును జూనియర్ పైకి నెట్టడం వల్ల ఒక ప్రతిభావంతుడైన ఉద్యోగిని కంపెనీ కోల్పోయింది. ఇలాంటి వాతావరణం ఉన్న చోట ఏ ఉద్యోగి కూడా మనస్ఫూర్తిగా పని చేయలేడు. ఒక నాయకుడు తప్పును ఒప్పుకోనప్పుడు, ఆ కింద ఉన్న వారు కూడా అదే అలవాటు చేసుకుంటారు. తప్పులు చేయడం, వాటిని ఇతరులపైకి నెట్టడం ఒక సంస్కృతిగా మారిపోతుంది. దీనివల్ల సంస్థలో పారదర్శకత లోపిస్తుంది.నిజమైన నాయకుడు (Leader) అంటే జయానికి క్రెడిట్ ఇచ్చి, అపజయానికి బాధ్యత వహించే వాడు. కానీ నేడు మనకు కనిపిస్తున్నది బాస్ లు మాత్రమే, లీడర్ లు కాదు.చరిత్రను గమనిస్తే, ఎందరో పాలకులు తమ అహంకారం వల్ల సామ్రాజ్యాలను నాశనం చేసుకున్నారు. ప్రజాస్వామ్యంలో కూడా నాయకులు తాము తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నా, ఓటు బ్యాంకు రాజకీయాల కోసమో లేదా అహంకారం కోసమో ఆ నిర్ణయాలను వెనక్కి తీసుకోరు. దీనికి విరుద్ధంగా, మహాత్మా గాంధీ తన సత్యశోధన (My Experiments with Truth) పుస్తకంలో తను చేసిన అతి చిన్న తప్పులను కూడా ప్రపంచానికి చాటి చెప్పారు. హిమాలయమంత తప్పు చేశాను అని ఒప్పుకునే ధైర్యం ఆయనకు ఉంది కాబట్టే ఆయన మహాత్మా అయ్యారు. అహంకారాన్ని జయించిన వాడే ప్రజల హృదయాలను జయించగలడు. తప్పు ఒప్పుకోలేకపోవడం





వెనుక ఉన్న మానసిక కారణాలను లోతుగా పరిశీలిస్తే ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి ,ప్రధానంగా కాగ్నిటివ్ డిసోనెంట్ (Cognitive Dissonance), మనం మన గురించి ఒక గొప్ప ఊహను కలిగి ఉంటాం (ఉదాహరణకు: నేను చాలా తెలివైనవాడిని). కానీ మనం ఏదైనా తప్పు చేసినప్పుడు ఆ తప్పు మన ఊహకు భిన్నంగా ఉంటుంది. ఈ రెండు విరుద్ధ భావాల మధ్య కలిగే సంఘర్షణను తట్టుకోలేక, మన మనసు తప్పును తిరస్కరిస్తుంది. చిన్నతనంలో తప్పు చేసినప్పుడు తీవ్రంగా శిక్షించబడిన పిల్లలు, పెద్దయ్యాక తప్పును ఒప్పుకోవడానికి భయపడతారు. తప్పు అంటే శిక్ష అనే ముద్ర వారి మనసులో బలంగా పడిపోతుంది. మనం ఎప్పుడూ పర్ఫెక్ట్‌గా ఉండాలి అనుకోవడం ఒక జబ్బు. ఈ వ్యామోహం ఉన్నవారు తమ చిన్న లోపాన్ని కూడా సహించలేరు, దానిని కప్పిపుచ్చడానికి అబద్ధాల మీద అబద్ధాలు ఆడతారు. చాల మంది తప్పు ఒప్పుకోవడాన్ని బలహీనతగా భావిస్తారు. కానీ వాస్తవానికి అది అత్యున్నతమైన మానసిక శక్తి .ఒక విద్యార్థి తనకు లెక్క రాలేదని ఒప్పుకుంటేనే మాస్టారు మళ్ళీ చెబుతారు. జీవితం కూడా అంతే. తప్పును గుర్తిస్తేనే అది పాఠం అవుతుంది, లేకపోతే అది ఒక భారంగా మిగిలిపోతుంది. తన తప్పును అంగీకరించే వ్యక్తిని సమాజం ఎక్కువగా నమ్ముతుంది. ఈయన తప్పు చేస్తే కచ్చితంగా ఒప్పుకుంటాడు, కాబట్టి ఈయన చెప్పేది నిజమే అయి ఉంటుంది అనే నమ్మకం ఏర్పడుతుంది.ఒక తప్పును దాచడానికి వంద అబద్ధాలు ఆడాలి, ఎప్పుడూ దొరికిపోతామేమో అనే భయం ఉంటుంది. అదే ఒక్క మాటతో అవును, నాదే తప్పు అని అంటే, ఆ క్షణమే మనసు తేలికైపోతుంది. అహంకారం కాపలా కాసే గుండె కంటే, వినయం నిండిన గుండె చాలా ప్రశాంతంగా ఉంటుంది. మనసు మీద అహంకారం కప్పిన పొరను తొలగించడం అంత సులభం కాదు, కానీ అసాధ్యం కూడా కాదు. దీనికోసం కొన్ని పద్ధతులు పాటించవచ్చు, ప్రతి రోజూ రాత్రి పడుకునే ముందు ఈరోజు నేను ఎవరినైనా అనవసరంగా దూషించానా? ఎక్కడైనా నా స్వార్థం కోసం తప్పును సమర్థించుకున్నానా? అని ఆలోచించుకోవాలి. ఈ స్వీయ విశ్లేషణ మనల్ని మనకు స్పష్టంగా చూపిస్తుంది. క్షమించు అనే పదం ఒక మంత్రం లాంటిది. ఇది అహంకారాన్ని కరిగించే మంచు ముక్క. చిన్న చిన్న విషయాల నుండి ఈ పదాన్ని వాడటం మొదలుపెడితే, పెద్ద పొరపాట్లు జరిగినప్పుడు కూడా అంగీకరించే ధైర్యం వస్తుంది. ఎవరైనా మనల్ని విమర్శించినప్పుడు వెంటనే కోపం తెచ్చుకోకుండా, ఆ విమర్శలో ఎంత నిజం ఉందో ఆలోచించాలి. ఎదుటివారు మన శత్రువులు కాదని, మనల్ని మెరుగుపరిచే అద్దాలు అని భావించాలి.

నా అహంకారం వల్ల ఒక బంధం విడిపోవాలా? లేదా నా తప్పును ఒప్పుకోవడం వల్ల ఆ బంధం నిలబడాలా? అని బేరీజు వేసుకోవాలి. వ్యక్తి కంటే అహంకారం గొప్పది కాదు కదా! మనం చేసే అతిపెద్ద తప్పు పిల్లలను తప్పులు చేయని యంత్రాలు గా చూడటం. పిల్లలు తప్పు చేసినప్పుడు వారిని విమర్శించకండి, ఆ తప్పు ఎందుకు జరిగిందో అడగండి. వారు నిజం ఒప్పుకున్నప్పుడు, వారిని శిక్షించకుండా నిజం చెప్పినందుకు గర్వంగా ఉంది, ఇప్పుడు ఈ తప్పును ఎలా సరిదిద్దుకుందాం? అని చర్చించండి. తల్లిదండ్రులుగా మీరు తప్పు చేసినప్పుడు పిల్లలకు క్షమాపణ చెప్పండి. అప్పుడు వారు మా నాన్నే సారీ చెప్పారు, నేను చెబితే తప్పేముంది? అని నేర్చుకుంటారు. తప్పు ఒప్పుకోలేని మనసు ఒక మూసి ఉన్న గది లాంటిది. అందులోకి వెలుతురు రాదు, గాలి ఆడదు. అహంకారం అనే కాపలాదారుని తొలగిస్తేనే మనసులోకి జ్ఞానం, ప్రేమ, సానుభూతి అనే కిరణాలు ప్రవేశిస్తాయి. మనమందరం అసంపూర్ణ జీవులమే. తప్పులు చేయడం మన హక్కు, వాటిని ఒప్పుకోవడం మన బాధ్యత, వాటిని సరిదిద్దుకోవడం మన విజయం. స్టీవ్ జాబ్స్ తన కంపెనీ నుండి బయటకు పంపబడినప్పుడు, తన తప్పులను విశ్లేషించుకుని మరింత శక్తివంతంగా తిరిగి వచ్చారు. అలాగే, క్రీడల్లో అయినా, కళల్లో అయినా, రాజకీయాల్లో అయినా ఎవరైతే తమ అహంకారాన్ని పక్కన పెట్టి తప్పులను అంగీకరించారో వారే చరిత్రలో నిలిచిపోయారు. కాబట్టి, మిత్రులారా! అహంకారపు గోడలను బద్దలు కొడదాం. తప్పును ఒప్పుకునే సాహసాన్ని ప్రదర్శిద్దాం. మన సంబంధాలను నిలబెట్టుకుందాం. మనల్ని మనం మెరుగుపరుచుకుంటూ, ఒక ఉన్నతమైన సమాజాన్ని నిర్మిద్దాం. గుర్తుంచుకోండి, నేను తప్పు చేశాను అని చెప్పగలిగే ప్రతి నోరు, ఒక గొప్ప వ్యక్తిత్వానికి పునాది వేస్తుంది. తప్పు ఒప్పుకోగలిగే మనసే నిజమైన అందమైన మనసు.



డా.సూర్యదేవర రామకృష్ణ
+91 9490754169

# యుద్ధం అక్కడ... నష్టం అంతటా..!

ఐరాస ప్రేక్షకపాత్రను వహిస్తోంది. ఇరాన్‌పై రెండు దేశాల ముప్పేట దాడి విషయంలో అమెరికన్ ట్రంప్- ఇజ్రాయిల్ నేతన్యాహూ ద్వయాన్ని ఒప్పించగల మధ్యవర్తిత్వం చేసే దేశాలు కరువైనాయి. నిరాయుధీకరణ నిత్య మంత్రం కావాలని ఐరాస బోధించడం మినహా చేసేది ఏమీ కనిపించడం లేదు. ఆయుధాలు, యుద్ధ వ్యాప్తి నిరోధక చర్యలు సాకారం కావాలని ఆకాంక్షిస్తున్న ఐరాస నేటి ఇజ్రాయిల్-అమెరికా సైనిక దాడులను ఆపమని ఒక్క మాట కూడా ఎనలేని నిస్సహాయ దుస్థితిలో ఉన్నది. ప్రపంచ శాంతి నెలకొనాలనే సదుద్దేశంతో 2022 నుంచి ఐరాస ప్రతి ఏట "అంతర్జాతీయ నిరాయుధీకరణ, వ్యాప్తి నిరోధక అవగాహన దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ డిస్ఆర్మమెంట్ అండ్ నాన్-ప్రొలిఫరేషన్ అవేర్‌నెస్)" పాటించడం జరుగుతుంది. అణ్వాయుధాలు, రసాయన, జీవాయుధాల వల్ల కలిగే అపార నష్టాలను అవగాహన పరుస్తూ నిరాయుధీకరణ సూత్రాలను వ్యాప్తి చేస్తున్నది. సామూహిక వినాశన ఆయుధాల వ్యాప్తిని కట్టడి చేయడం ద్వారా అంతర్జాతీయ భద్రత, మానవాళి రక్షణ, శాంతి నెలకొంటాయని ప్రచారం నిర్వహిస్తున్నారు. 1945లో హిరోషిమా, నాగసాకిలపై జరిగిన అణు బాంబు దాడుల విధ్వంసంతో 2 లక్షల ప్రజలు మరణించగా, లక్షల మంది దీర్ఘకాలిక నష్టాలను కూడా నమోదు చేసుకున్నారు. 1945లో ప్రారంభమైన అణ్వాయుధ పరీక్షలు, దాదాపు నేటికీ 2,000 వరకు అణు పరీక్షలు జరిగినట్లు అంచనా వేస్తున్నారు.

ఇప్పటికే 24 ఫిబ్రవరి 2022లో ప్రారంభమైన ఉక్రెయిన్- రష్యా యుద్ధం గత నాలుగేళ్లుగా కొనసాగుతోంది. అదే విధంగా 07 అక్టోబర్ 2023 నుంచి పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడికి అంతం కనిపించడం లేదు. నేడు ఇరాన్‌పై ఇజ్రాయెల్-అమెరికా మరో యుద్ధం కొనసాగిస్తూ మెసైల్స్ వర్షంతో మధ్య ప్రాచ్యం మంటల్లో భగ్గుమంటోంది. గల్ఫ్ దేశాల ఆకాశం బాంబు పేలుళ్లతో నల్లటి కారుమబ్బులతో నిండి ఉన్నది. నగరాలు, సైనిక స్థావరాలు, చమురు శుద్ధి కేంద్రాలు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా భీకర బాంబుల దాడితో ప్రపంచ శాంతి గాల్లో దీపమైంది. 3వ ప్రపంచ యుద్ధం రానుందా అనే వాదనలు బలపడుతున్నాయి. పిల్లిని గదిలో బంధించి కొడితే గత్యంతరం లేక తెగబడి ఎదురు తిరుగుతుందనే విషయం మనకు తెలుసు. నేడు ఇరాన్ పరిస్థితి కూడా అలాగే ఉన్నది. ఇరాన్ అణు కార్యక్రమం మింగుడుపడని ఇజ్రాయిల్, అమెరికాకు సంయుక్తంగా భీకర సైనిక దాడులు చేసి ఇరాన్ సుప్రీమ్ లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని మట్టుపెట్టడంతో పాటు ఖమేనీ సమీప బంధువులు/కుటుంబ సభ్యులు, అగ్ర నేతలు, ఉన్నత సైనిక అధికారులు, సహాయకులు కలుపుకొని ఇప్పటికీ 800లకు పైగా నిండు ప్రాణాలను కోల్పోయారు.



ఇరాన్‌కు చెందిన వ్యూహాత్మక మిలటరీ, వైమానిక, నావికా కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని వేల బాంబులను ఇజ్రాయిల్-అమెరికాలు వేస్తున్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తత నెలకొంది. ఈ భీకర యుద్ధంతో ప్రపంచ దేశాల్లో చమురు ధరలు బంగారం వలె ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇరాన్‌లో నిరంకుశ పాలన అంతం అయ్యిందని, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం వచ్చిందని ఇరానియన్ ప్రజలకు ట్రంప్ ఉచిత సలహా ఇస్తున్నారు. ఈ యుద్ధం ఇలాగే మరి కొన్ని వారాలు కొనసాగుతుందని నెతన్యాహూ-ట్రంప్ ద్వయం ప్రకటిస్తున్నారు. రోజు రోజుకు యుద్ధం ముదురుతోంది. చమురు కేంద్రాలు భగ్గుమంటున్నాయి. "ఆపరేషన్ రైజింగ్ లయన్" పేరుతో ఇజ్రాయిల్ చేపట్టిన దాడులు ఇరాన్ అణుకేంద్రాలు, సైనిక స్థావరాలను నేలమట్టం చేశాయి.

'స్ట్రేట్ ఆఫ్ హార్మోజ్' జల సంధి సముద్ర రవాణా మార్గాన్ని ఇరాన్ మూసి వేయడంతో ప్రపంచ దేశాల 20 శాతం చమురు సరఫరా ఆగి పోయింది. దీనితో ప్రపంచ దేశాల్లో, ముఖ్యంగా భారత్, చైనా, జపాన్ లాంటి దేశాలకు చమురు రవాణా ఆగి పోయింది. 9 కోట్లకు పైగా జనాభా కలిగిన ఇరాన్‌కు 6.10 లక్షల క్రియాశీలత సైన్యం ఉన్నది. 28 ఫిబ్రవరి రోజున ఇజ్రాయిల్ చేసిన సైనిక దాడుల్లో అపార ప్రాణ ఆస్తి నష్టాలు నమోదు అవుతున్నాయి. అమెరికా ప్రారంభించిన "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ" ఫలితంగా ఇరాన్ మంటల్లో చిక్కుకుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా వైమానిక, సముద్ర తలాల మీదుగా ముప్పేట దాడులు కొనసాగుతున్నాయి. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగిస్తున్నామని అనుకున్న అమెరికా-ఇజ్రాయిల్ దేశాలు తీవ్ర బాంబు ఇరాన్ ప్రతీకార దాడులను ఎదుర్కొంటున్నాయి.

భారతదేశ చమురు అవసరాల్లో 88 శాతం దిగుమతుల మీదనే ఆధారపడి ఉన్నది. హార్మోజ్ జల సంధి మూసి వేయడంతో బ్యారెల్ ముడి చమురు ధరలు 80 డాలర్లకు చేరిందని, రానున్న రోజుల్లో మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. దీనితో పాటు గ్యాస్, ఖనిజాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, బంగారం, వెండి, వ్యవసాయ పరికరాలు, సన్‌ఫ్లవర్ ఆయిల్, సబ్బులు, తలనూనె, ఎరువులు, బిస్కెట్లు, షాంపులు లాంటి అనేక నిత్యావసర సరుకుల దిగుమతులు భారమై, రవాణా దూరమై ధరలు పెరగనున్నాయి. ఈ జల సంధిని మూసివేయడంతో 13 దేశాల నుంచి భారత్‌కు దిగుమతులు భారమై పోతున్నాయి. భారత్ రోజుకు వినియోగించే 5.5 మిలియన్ బ్యారెళ్ల చమురులో దాదాపు 2 మిలియన్ బ్యారెళ్లు ఈ జల సంధి నుంచి మాత్రమే సరఫరా అవుతున్నాయి. ప్రస్తుతం 25 రోజులకు సరిపడా ముడి చమురు నిల్వలు ఉండగా, మరో 25 రోజులకు సరిపడా చమురు రవాణా మార్గంలో ఉన్నాయని భారత ప్రభుత్వం వెల్లడిస్తున్నది.

- డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి
+91 9949700037

# నూనె సరఫరాకు 'గొంతు' హార్మోజ్

హార్ముజ్ సముద్ర సందు ప్రపంచంలో అతి ముఖ్యమైన జలమార్గాల్లో ఒకటి. ఇరాన్ ఉత్తర భాగంలో, ఒమన్ దక్షిణ భాగంలో ఉంది. పర్షియా గల్ఫ్‌ను ఒమన్ గల్ఫ్, అరేబియా సముద్రంతో కలిపే ఇరుకైన మార్గం. అత్యంత ఇరుకైన చోట కేవలం 33 కిలోమీటర్ల వెడల్పు మాత్రమే ఉంది. ఇది ఒక చిన్న సందు కావడం వల్లే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు 'గొంతు' లాంటిది. ఏ చిన్న అడ్డంకి వచ్చినా ప్రపంచ నూనె ధరలు ఆకాశాన్నంటుతాయి. ఇప్పుడు జరుగుతున్న అమెరికా-ఇజ్రాయెల్ దాడుల తర్వాత ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ మార్చి 2న ఈ సందును మూసివేస్తున్నామని ప్రకటించింది. ఏ ఓడా ఈ సందు నుంచి వెళ్లినా దాడి చేస్తామని హెచ్చరించింది. ఫలితం? వాణిజ్య ఓడలు ఆగిపోయాయి. పెద్ద షిప్పింగ్ కంపెనీలు రవాణా ఆపేశాయి. ట్యాంకర్లు దాదాపు జీరోకి తగ్గాయి. కొన్ని ట్యాంకర్లపై దాడులు జరిగి 5కి పైగా ఓడలు దెబ్బతిన్నాయి. 150కి పైగా ఓడలు ఆగిపోయాయి. సందు వాస్తవంగా మూసివేయబడింది.

ఎందుకు ఇంత ముఖ్యమైనది?

ప్రతి రోజూ సుమారు 20 మిలియన్ బ్యారెల్స్ ముడి నూనె, ఇతర ఇంధనాలు ఈ సందు గుండా ప్రపంచానికి వెళ్తాయి. ఇది ప్రపంచ మొత్తం నూనె వినియోగంలో సుమారు 20 శాతానికి సమానం. సముద్ర మార్గంలో వచ్చే నూనెలో 25-30 శాతం ఇక్కడి నుంచే వస్తుంది. ద్రవ గ్యాస్ (ఎల్ఎన్‌జీ)లో కూడా సుమారు 20 శాతం ఈ మార్గం గుండా వెళ్తుంది. గల్ఫ్ దేశాలు - సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఖతార్, ఇరాన్ - వీటి నూనె ఎగుమతులు దాదాపు అన్నీ ఇక్కడి గుండానే వెళ్తాయి. ఆసియా దేశాలు ఎక్కువగా ఆధారపడతాయి. చైనా అత్యధికం, ఆ తర్వాత భారత్, జపాన్, దక్షిణ కొరియా. ఈ సందు ద్వారా వెళ్లే నూనెలో 84 శాతం ఆసియాకు వెళ్తుంది.

ఇరాన్ ఉత్తర భాగాన్ని నియంత్రిస్తుంది కాబట్టి దాడి చేసి లేదా హెచ్చరించి సందును నియంత్రించగలదు. ఇది ఇరాన్‌కు పెద్ద వ్యూహాత్మక ఆయుధం. గతంలో కూడా ఇరాన్ ఇలాంటి హెచ్చరికలు చేసింది. కానీ ఈసారి వాస్తవంగా అమలు చేసింది. దీని వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన దెబ్బ తగులుతోంది. నూనె ధరలు ఇప్పటికే 7 నుంచి 13 శాతం పెరిగాయి. $100కి చేరే అవకాశం ఉంది.

**భారత్‌కు ఎంత ప్రమాదం?**

మన దేశం 85-90 శాతం నూనె విదేశాల నుంచి తీసుకుంటుంది. అందులో సగం కంటే ఎక్కువ (సుమారు 50 శాతం) ఈ సందు గుండా వస్తుంది - రోజుకు 1.5 నుంచి 2.7 మిలియన్ బ్యారెల్స్. ఇరాక్, సౌదీ అరేబియా, యుఏఈ, కువైట్ నుంచి





వచ్చే నూనె దాదాపు అన్నీ ఇక్కడి గుండానే. దీంతో పాటు వంట గ్యాస్ (ఎల్‌పీజీ)లో 85 శాతం, ద్రవ గ్యాస్ (ఎల్ఎన్‌జీ)లో 55 శాతం ఈ మార్గం గుండా వస్తాయి. సందు మూసివేత కొనసాగితే మన నూనె స్టాక్ కేవలం 40-45 రోజులకు సరిపోతుంది. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు భారంగా పెరుగుతాయి. ద్రవ్యోల్బణం పెరిగి సామాన్యుల జీవన ఖర్చు ఎక్కువవుతుంది. రూపాయి విలువ తగ్గుతుంది. వాణిజ్య లోటు పెరుగుతుంది. ఇది కేవలం నూనె సమస్య కాదు. ఎగుమతులు ఆలస్యమవుతాయి. షిప్పింగ్ ఖర్చులు పెరుగుతాయి. గల్ఫ్‌లో పని చేసే 90 లక్షల మంది మనవాళ్ల భద్రత, సంపాదన ప్రమాదంలో పడతాయి. దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థపై భారీ ఒత్తిడి పడుతుంది.

**ఇరాన్ వ్యూహం ఎందుకు పని చేస్తోంది?**

ఇరాన్‌కు ఇది ఏకైక ఆయుధం. అణు శక్తి, సైనిక బలం తక్కువైనా ఈ సందుతో ప్రపంచాన్ని బెదిరించగలదు. అమెరికా నావల్ ఫోర్సెస్ ట్యాంకర్లను రక్షించడానికి సిద్ధమవుతున్నాయి కానీ పరిస్థితి ఇంకా ప్రమాదకరంగా ఉంది. ఇలాంటి చోక్‌పాయింట్లు (ఇరుకైన మార్గాలు) ఎంత బలహీనమైన దేశానికైనా పెద్ద శక్తిని ఇస్తాయని ఇది నిరూపిస్తోంది.

**భారత్ ఏం చేయాలి?**

తక్షణం రష్యా నుంచి నూనె ఎక్కువ తీసుకోవడం ఒక ప్రత్యామ్నాయం. మన వ్యూహాత్మక నూనె నిల్వలను (ఎస్పిఆర్) ఉపయోగించాలి. దీర్ఘకాలంలో నూనె దిగుమతులను వైవిధ్యపరచాలి. సౌర శక్తి, గాలి శక్తి వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. ఇరాన్ యుద్ధం మనకు ఒక పెద్ద హెచ్చరిక - ఎనర్జీ భద్రతను స్వయం సమృద్ధిగా మార్చుకోవాలి.

**శాంతి మాత్రమే ఏకైక మార్గం**

హార్ముజ్ సముద్ర సందు మూసివేత ప్రపంచానికి పెద్ద సంక్షోభం తెచ్చింది. భారత్ వంటి దేశాలు ఇంధన ధరల పెరుగుదలతో ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. ఇరాన్ యుద్ధం విస్తరిస్తే మూడో ప్రపంచ యుద్ధం అంచుకు వచ్చే ప్రమాదం ఉంది. ఐక్యరాజ్య సమితి ద్వారా తక్షణం సంభాషణలు జరిపి యుద్ధాన్ని ఆపాలి. సందు తెరవాలి. యుద్ధం కొనసాగితే ఎవరికీ లాభం లేదు - ప్రపంచమంతా నష్టపోతుంది. శాంతి, సంభాషణలు, దౌత్యం ద్వారా మాత్రమే ఈ సంక్షోభాన్ని అధిగమించాలి. భారత్ ఈ విషయంలో నాయకత్వం వహించాలి !

- కాలగిరి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, +919010128884)



## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హోలీ వేడుకలు

**4 ఫిబ్రవరి 2026 ,నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి):**

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, బుధవారం సాయంత్రం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ హోలీ వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ సాయి కిరణ్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయండి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, మార్చి 04 (వుదయం జిల్లా ప్రతినిధి) :**





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"ను జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేసేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశమై అమలు విధానంపై దిశానిర్దేశం చేశారు.ఈనెల 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు ఐదు దశల్లో 99 రోజులపాటు వివిధ శాఖలకు సంబంధించిన పది ముఖ్య అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి-పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం - ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్-సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు మరియు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రతమ రి యు రక్షణ - డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగా హ న కార్యక్రమాల రూపంలోఅమలు చేయబడుతుందని చెప్పారు.

మే 4 నుండి మే 9 వరకురై తు లు (వ్యవసాయం( అంశంపైవ్య వ సాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు-విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.

మే 18 నుండి మే 23 వరకు యువత మరియు క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు. మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో కార్యాచరణపై మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు.మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడి-పొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారుల పైనే ఉంటుందని స్పష్టం చేశారు.

వార్డు అధికారులతో మాట్లాడుతూ తమ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు స్థితి, గ్రౌండ్ లెవెల్ పురోగతి, పెండింగ్ కారణాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త వాహనాలు, డ్రైనేజీ విస్తరణ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమైన అంశమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

ప్రతి స్థాయిలో నోడల్ అధికారులను నియమించి, రోజువారీ పర్యవేక్షణతో పురోగతిని సమీక్షిస్తున్నట్లు, పనుల నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు ప్రత్యక్ష లాభం చేకూరేలా కార్యక్రమాలను అమలు చేయాలని, గ్రామ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.99 రోజుల ప్రణాళిక జిల్లాలో ఆదర్శవంతంగా అమలై రాష్ట్రానికి మాదిరిగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ సమావేశంలో డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి (రెవెన్యూ), అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వై.వి. గణేష్, డిఆర్‌ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, నర్సంపేట, వరంగల్ ఆర్డీవోలు ఉమారాణి, సుమ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## త్వరలోనే కోనాపూర్ డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు పట్టాలు



- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ

**వుదయం - దౌల్తాబాద్ (మార్చి 4)**

దౌల్తాబాద్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న లబ్ధిదారులకు త్వరలోనే ఇంటి పట్టాలు మంజూరు చేయనున్నట్లు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు.దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి కలిసి కోనాపూర్ గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని మంత్రిని కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి, జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి విషయాన్ని వివరించారు. లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా పట్టాల మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతికు ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఉపాధి హామీ నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయాలని నాయకులు కోరగా, ఆ ప్రతిపాదనను కూడా పరిశీలించి మంజూరు చేయడానికి మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి రెండో వారంలో మోడల్ హౌసింగ్ కాలనీ ప్రారంభం



**సూర్యాపేట, మార్చి 4(వుదయం )**

హుజూర్‌నగర్ సమీపంలోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాల్లో నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని ఈ నెల రెండో వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కె.నల్లమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.బుధవారం కాలనీని పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రూ.125 కోట్ల వ్యయంతో 2,160 సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించామని చెప్పారు. లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మొదటి దశలో 1,000 మంది లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన కౌన్సిలర్ బత్తుల నరేష్



**మెట్ పల్లి ఫిబ్రవరి 28 (వుదయం విలేఖరి);**

మెట్పల్లి మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్గా నూతనంగా ఎన్నికైన భక్తుల నరేష్ బుధవారం హైదరాబాదులోని రాష్ట్రం మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాద పూర్వకంగా కలిసి కలిశారు కౌన్సిలర్‌గా విజయం సాధించిన తర్వాత మొదటిసారి మంత్రి కార్యాలయానికి వెళ్లిన నరేష్‌మంత్రికి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా అవార్డు అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై మంత్రి చర్చించినట్లు సమాచారం కౌన్సిలర్ గా ఎన్నికైన నరేష్ను మంత్రి వివేక్ వెంకటస్వామి అభినందించండి ప్రజలు నమ్మకంతో గెలిపించినందుకు నిరంతర ప్రజల చెంతనే ఉంటూ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు మెట్పల్లి పక్కన అభివృద్ధికి ప్రభుత్వపరంగా పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల కౌన్సిలర్ భక్తుల నరేష్ అర్చన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాజ్యాంగ రక్షక అధ్యక్షులు రేంజర్ల రాజేష్ ఎం ఎం రమేష్ తరాల కార్తీక్ బిట్లుగు కార్తీక్ దుర్గం సిద్ధార్థ రామ్మూర్తి ఆనందం తదితరులు పాల్గొన్నారు

## నేడు సర్వసభ్య సమావేశం

**కామారెడ్డి, వుదయం:-**

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుల సర్వసభ్య సమావేశం గురువారము ఉదయం 11 గంటలకు మున్నూరుకాపు సంఘం కామారెడ్డిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి జిల్లాలోని అధ్యక్షులందరూ పాల్గొనాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గాదం సత్యనారాయణ, మత్స్య శాఖ అధికారి డోలిసింగ్ తెలిపారు.

## కోనాపురం జాతరకు కదిలిన కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్లను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ లావుడియ తిరుపతి

- ప్రభ బండ్ల ప్రారంభించిన కోనాపురం సర్పంచ్ మైదం రాకేష్. ప్రారంభించారు

**చెన్నారావుపేట మార్చి 4 (వుదయం న్యూస్ ప్రతినిధి ):**





చెన్నారావుపేట మండలం కేంద్రంలోని కోనాపురం లక్ష్మీ నరసింహ స్వామి జాతరను పురస్కరించుకొనీ చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల నుండి వందలాదిమంది భక్తులు కదిలిన కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్లను కల్ నాయక్ తండ కోనాపురం గ్రామంలో కలిసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారుఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్వం నుండి హోలీ పర్వదినం నుండి ప్రారంభమయ్యే కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు నర్సంపేట నియోజకవర్గం తో పాటు చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల నుండి ప్రభ బండ్లను కట్టే ఆనవాయితీ కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ తరపున పలు గ్రామాల నుంచి ప్రభలు కట్టి లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో ఉత్సాహంతో మెల తిరిగి లక్ష్మీ నరసింహ స్వామి కరుణాకటాక్షాలకు పాత్రులై ఈ ప్రాంతమంతా కూడా సుభిక్షంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు అంతేకాకుండా కొమ్మల లక్ష్మీ నరసింహ స్వామి ఎంతో మహిమ గల దైవమని ఆ లక్ష్మీనరసింహస్వామి దీవెనలతో చెన్నారావుపేట మండల్ కోనాపురం గ్రామం ప్రజలకు పాటు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి బలహీన వర్గాల ప్రజలందరికీ ,పెద్ద ఎత్తున ప్రబల వెంట గ్రామాలలోని ప్రజలు,మ పాటలతో నాట్యాలాడుతూ పాల్గొన్నారు. మరియు ఒకచోట ప్రజలు కొంచెం గొడవకు దాడి తీస్తే వారిని వెంటనే రాకేష్ రెడ్డి మరియు పోలీసు బృందం తో అందరిని మెప్పించి శాంతిని పాటించాలని సూచించారు

## వైభవంగా ప్రారంభమైన గుంజేడు ముసలమ్మ జాతర



- తొలిరోజు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు.

**వరంగల్ మార్చి 4 వుదయం ప్రతినిధి.**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ అమ్మవారి జాతర అత్యంత వైభవంగా ప్రారంభమైంది. రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ వనదేవత ఉత్సవాలకు ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా ఉన్న భక్తులు భారీ సంఖ్యలో వస్తున్నారు. జాతరలో భాగంగా మొదటి రోజు అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. ముఖ్యంగా మహిళా భక్తులు తెల్లవారుజాము నుంచే పవిత్ర స్నానాలు ఆచరించి, కొత్త కుండలలో నైవేద్యాన్ని వండి, వేపాకులతో అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకుంటున్నారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, మంగళహారతుల మధ్య అడవి మార్గమంతా ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది.

## మే చివరికి రెడ్లకుంట ఎత్తిపోతల పనులు పూర్తి చేయాలి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**కోదాడ మార్చి 4 (వుదయం):**




కోదాడ నియోజకవర్గాన్ని వ్యవసాయంలో సస్యశ్యామలం చేయాలని రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కె. నల్లమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పాలేరు వాగుపై రెడ్లకుంట వద్ద నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకం పనులను బుధవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. రూ.14 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా నల్లబండగూడెం, కాపుగల్లు, రెడ్లకుంట ప్రాంతాల్లో 4,500 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ మే నెల చివరి నాటికి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సీఈ రమేష్, ఆర్డీవో సూర్యనారాయణ, మాజీ డి సి సి బి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, నీటిపారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మల్లు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకలో మధిర కాంగ్రెస్ నాయకులు



**మధిర,మార్చి 3, వుదయం ప్రతినిధి**

,ప్రజాభవన్ నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క నందిని విక్రమార్క జ్యేష్ఠ పుత్రుడు సూర్య విక్రమాదిత్యను పెళ్లి కుమారుని చేసిన సందర్భంగా నూతన వరుడును ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ కోనా దని కుమార్, కోనా సుచరిత,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,భరత విద్యాసంస్థల అధినేత మధిర మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాలత వెంకటరెడ్డి,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, సిద్ధంశెట్టి సందీప్,మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య తదితరులు.

## ప్రజా పాలనప్రగతి ప్రణాళిక విజయవంతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి

- అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి
- 6న జిల్లా ఇంచార్జి మంత్రి అధ్యక్షతన ఉమ్మడి జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం

**వుదయం, నిజామాబాద్, మార్చి 04 :**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలనప్రగతి ప్రణాళిక విజయవంతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం సాయంత్రం అధికారులతో సమీక్ష నిర్వహించారు. అయిదు దశల్లో అమలు చేయనున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ క్షుణ్ణంగా వివరించారు. ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ నుంచి జిల్లా స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజారోగ్యం, రోడ్డు భద్రతా చర్యలు, వివిధ వర్గాల వారి సంక్షేమం, కల్తీ కల్లు, మత్తు పదార్థాల నిరోధానికి చేపట్టాల్సిన పకడ్బందీ చర్యలు, రైతు సంక్షేమం.. వ్యవసాయం, విద్య, యువత.. క్రీడలు, మహిళల అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా జిల్లాలో అన్ని ఆసుపత్రులు పి.హెచ్.సీ సెంటర్లలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, మాతా శిశు మరణాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జిల్లా జనరల్ ఆసుపత్రి పనితీరులో స్పష్టమైన మార్పు రావాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు ప్రజా ఆరోగ్యానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కల్తీ ఆహార పదార్థాలు నిరోధానికి ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. 14 15 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన బాలికలకు హెచ్.పీ.వీ వ్యాక్సిన్ తప్పక అందేలా చూడాలన్నారు. సోలార్ విద్యుత్ వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. కాగా, మార్చి 6న జిల్లా ఇంచార్జి మంత్రి అధ్యక్షతన ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సన్నాహక సమావేశం ఉంటుందని, అన్ని శాఖల అధికారులు సమగ్ర వివరాలతో హాజరు కావాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శబ్ద కాలుష్యంపై ప్రత్యేక చర్యలు

- కామారెడ్డి నిజాంసాగర్ చౌరస్తాలో మాడిఫైడ్ సైలెన్సర్ల ధ్వంసం
- ఆకతాయిల ఆగడాలకు చెక్.. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
- సైలెన్సర్లు మార్పు చేసి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే సహించేది లేదు
- కామారెడ్డి ఏఎస్పీ బి.చైతన్య రెడ్డి వెల్లడి

**కామారెడ్డి, మార్చి 4 (వుదయం):-**



కామారెడ్డి పట్టణంలో ఇటీవలి కాలంలో ద్విచక్రవాహనాలకు నిబంధనలకు విరుద్ధంగా మాడిఫైడ్ సైలెన్సర్లు అమర్చడం వల్ల అధిక శబ్ద కాలుష్యం ఏర్పడుతోంది. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఆకస్మికంగా వచ్చే అధిక శబ్దం ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా రోడ్డు ప్రమాదాలకు కూడా దారితీసే ప్రమాదం ఉన్నది. ఈ నేపథ్యంలో బుధవారం కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తాలో అదనపు ఎస్పీ బి. చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ సీఐ నరహరి సమక్షంలో మాడిఫైడ్ సైలెన్సర్ల ధ్వంస కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లను ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ బి. చైతన్య రెడ్డి మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలకు చట్టవిరుద్ధంగా మాడిఫైడ్ సైలెన్సర్లు అమర్చడం నేరమని స్పష్టం చేశారు. ఇలాంటి వాహనాలపై భారీ జరిమానాలు విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి నేరాలపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి వాహనదారు రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. పట్టణ ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే విధంగా శబ్ద కాలుష్యం సృష్టించే వారిని ఏమాత్రం సహించబోమని, అట్టి వాహనాలను వెంటనే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత, ప్రశాంతత కోసం ఇటువంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ నరహరి, ట్రాఫిక్ ఎస్ఐ మహేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని మెడికల్ ఆఫీసర్, సిబ్బంది

**గద్వాల మార్చి 04 (వుదయం ప్రతినిధి)**

ధరూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న మెడికల్ ఆఫీసర్ తో సహా సిబ్బంది ఎవరు కూడా సమయపాలన పాటించడం లేదు. ఉదయం 10 గంటలకు విధులకు హాజరు కావలసినవారు తమ ఇష్టానుసారం 11 గంటలకు, 12 గంటలకు, విధులకు హాజరవుతున్నారు. ధరూరు మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ వ్యవహారం కొనసాగుతుంది. బుధవారం ఒక విలేకరి 10 గంటల సమయంలో ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడే కూర్చున్నారు. మెడికల్ ఆఫీసర్ 11 గంటలు అయిన కూడా ఆమె విధులకు హాజరు కాలేదు. ఉదయం 11:00 సమయంలో కాంటాక్ట్ బేసిక్ పై పనిచేస్తున్న డాక్టర్ మాధవి లత ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చారు. ఈ విషయంపై వివరణ కోరగా సదర్ డాక్టరు మా విధులు మాకు తెలుసు ఎప్పుడు రావాలో తెలుసు ప్రత్యేకంగా మీకు చెప్పనక్కరలేదు అంటూ సదరు డాక్టరు సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం ఆమె కాంట్రాక్టు బేసిక్ పైన పని చేస్తున్నారు. ఇప్పుడే ఈ విధంగా సమాధానం చెబితే ఒకవేళ రెగ్యులర్ అయితే ఆమె సమాధానం ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియదు. వాస్తవానికి 10 గంటలకు విధులకు హాజరు కావాలి. ఆ టైంలో ఏ ఒక్కరు కూడా విధులకు హాజరు కావడం లేదు. ఇంకో విషయం వీరు ఉదయం 10 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు పని చేయాలి. కానీ ఏ ఒక్కరు కూడా పని చేయడం లేదు. భోజనం అనంతరం కాస్త రెస్ట్ తీసుకుని మూడు గంటల సమయంలో వీరు బయలుదేరుతారు. మేము పన్ను రూపంలో కట్టిన డబ్బులతో మీరు జీతాలు తీసుకుంటున్నారు అన్న సంగతి మర్చిపోతున్నారు. ఇది ప్రతి ఒక్క ఆఫీసరు గుర్తించుకోవాలి.



## ఎంపీ వద్దిరాజును సత్కరించిన ఏదులాపురం కౌన్సిలర్

**ఖమ్మం, మార్చి 4 వుదయం :**

...జిల్లా ఏదులాపురం మునిసిపాలిటీ 12వ వార్డ్ కౌన్సిలర్ మొగ్రిమేకల సత్య నారాయణ తన సన్నిహితులతో పాటు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సత్య నారాయణ ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు. మునిసిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా ఘన విజయం సాధించిన సత్యనారాయణను ఎంపీ రవిచంద్ర శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ వద్దిరాజును సత్యనారాయణ కలిసిన సందర్భంగా ఆయన వెంట సన్నిహితులు జిల్లపల్లి ఉపేందర్, బట్టు మధు,గోనె వెంకటనారాయణ (పెద్ద గొల్ల),మొగ్రిమేకల రోహిత్, బీఆర్ఎస్ వెంకటగిరి శాఖ గోనె నిఖిల్ తదితరులు ఉన్నారు.

# విద్యా వ్యవస్థ బలోపేతానికి కీలక ఆదేశాలు

**విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి**
**– జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**జిల్లాలోని అన్ని విద్యాసంస్థలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలి**
**కస్తూరిబా గాంధీ విద్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**
**విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**మహబూబాబాద్, మార్చి 04 (వుదయం ప్రతినిధి) :**

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ, అన్ని విద్యాసంస్థలు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై క్షేత్రస్థాయిలో పక్కా ప్రణాళికతో ప్రత్యేక అధికారులు సంబంధిత సిబ్బంది ముందుకు సాగాలని, పిల్లలకు అందించే సౌకర్యాలలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని (కేజీబీవీ) కస్తూరిబా గాంధీ విద్యాలయంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యాలయంలోని స్టోర్ గది, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టడీ రూమ్, పరిసరాలను పరిశీలించారు. అనంతరం తరగతి గదులలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలు, డైట్ మెనూ, తరగతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.రానున్న పరీక్షల నేపథ్యంలో షెడ్యూలు ప్రకారం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు ఏలాంటి మానసిక ఒత్తిడి లేకుండా వారికి అర్థమయ్యే విధంగా నూతన డిజిటల్ తరగతులు ప్రాక్టికల్స్ ద్వారా విద్యను అందించాలని, పక్కాగా డైట్ మెనూ ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం స్నాక్స్ అందించాలని, తద్వారా పిల్లలు మంచి వాతావరణంలో విద్యను కొనసాగించి ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఉపయోగపడతాయన్నారు.ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కచ్చితంగా సమయపాలన పాటించి సిలబస్ పూర్తి చేయాలన్నారు. ప్రతి విద్యార్థిని, గమనిస్తూ ఉండాలని, విద్యలో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రోత్సహించాలన్నారు.ప్రత్యేక అధికారులు ఇప్పటికే వారికి కేటాయించిన విద్యా సంస్థలలో తనిఖీలు నిర్వహించి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించడం జరుగుతుందని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం వసతిగృహాలు, విద్యా సంస్థల నివేదికలు సమర్పించాలని సూచించారు.కేజీబీవీ పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలలో నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపల్, స్పెషల్ అధికారినీ సోమలక్ష్మిని పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి వారికి కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలని, లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, స్థానిక తహసిల్దార్ వివేక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన ఏలూరి గారికి ఘన సన్మానం

**ఖమ్మం, మార్చి 4 (వుదయం):**



డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు టి ఈ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఉద్యోగుల పెన్నిధి ఉద్యమాల సారధి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ గౌరవ శ్రీ ఏలూరి శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా టిఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు మాజీ కల్లూరు యూనిట్ అధ్యక్షులు సవర్జెన్ పాల్ లు కలిసి సన్మానించడం జరిగింది అనంతరం వారిని ఉద్దేశించి ఏలూరు శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి ఐక్యంగా ఉండి బాధ్యతగా పనిచేసి మన హక్కులను సాధించుకోవాలని అన్నారు ప్రతి ఉద్యోగి ఉద్యోగ సంఘాలు ఇచ్చే ప్రతి కార్యక్రమంలో పాల్గొని సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బిల్స్ ల కు ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చే నిధులు కాకుండా పెంచి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఉద్యోగ సంఘాలు ఐక్యంగా ఉండి ఈ హెచ్ ఎస్ ద్వారా హాస్పిటల్స్ లలో క్యాష్ లెస్ ట్రీట్మెంట్ ప్రతి ఉద్యోగి మరియు పెన్షనర్స్ పొందే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా పనిచేయాలని సూచించారు.



## రాయుడుపాలెం టీజీ ఎన్పీడీసీఎల్ సెక్షన్ లో లైన్మెన్ దివాస్ కార్యక్రమం

**వేంసూరు మార్చ్ 4 (వుదయం ప్రతినిధి) :**

మండల పరిధిలోని రాయుడుపాలెం టీజీ ఎన్పీడీసీఎల్ సెక్షన్ కార్యాలయం లో లైన్మెన్ దివాస్ కార్యక్రమంను ఏ ఈ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాయుడుపాలెం సెక్షన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న లైన్మెన్ లకు కార్మికులకు శాలువాతో సత్కరించి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ లు సాంసంగ్ , వెంకటరెడ్డి, లైన్మెన్ లు వెంకటరెడ్డి , లింగా చారి, అసిస్టెంట్ లైన్మెన్ లు రవిరమేష్ సిబ్బంది సలీం హనీఫ్ తదితరులు ఉన్నారు.



## ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపటమే ప్రధాన ఎజెండా

- **మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత**

**మధిర,మార్చి 3,వుదయం ప్రతినిధి:**

ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపటమే ప్రధాన ఏజెండా గా చేసుకొని అనునిత్యం శ్రమిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు.ఇటీవల మధిర పట్టణ ప్రజలు ట్యాంక్ బండ్ మీదున్న సమస్యలపై మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాతకి వివరించారు. వెంటనే స్పందించిన సుజాత ట్యాంక్ బండ్ పై పారిశుద్ధ్య,చిన్న పిల్లల కోసం స్లైడ్లు (జారుడు బల్లలు),స్వింగ్‌లు (ఊయలలు),సీసాల్వ్లు (తూగుడు బల్లలు), మెర్రీగోరౌండ్‌లు (తిరిగే చక్రాలు),క్లైంబింగ్ ఫ్రేమ్‌లు (ఎక్కే పరికరాలు) అవుట్ డోర్ గేమ్ పరికరాల మరమతుల పనులను పారిశుద్ధ కార్మికుల చేత చేపట్టించారు.అలాగే మున్సిపల్ కార్మికులు చేపట్టిన పనులను ఆమె దగ్గరుండి పరిశీలించారు.ఈ సందర్భంగా సామినేని సుజాత మాట్లాడుతూ వార్డుల్లో పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేయకుండా సమస్యలకు వెంటనే స్పందించాలని శానిటేషన్ సూపర్వైజర్ ను,జవాన్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్,వార్డు కౌన్సిలర్ బోడెపూడి రేవతి, సామినేని రామనాథం,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శిబిరం ముగిసింది!




**కాజీపేట, మార్చి 04 (వుదయం ప్రతినిధి) :**

హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సమయ నగర్‌లో నిర్వహించిన 7 రోజుల ప్రత్యేక శిబిరం బుధవారం ముగిసింది.ముగింపు కార్యక్రమానికి కేయూ క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మమత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో సమాజ సేవకు అలవాటు పడితే భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. గ్రామ స్థాయి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. సేవా కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ వంటి వేదికలు యువతలో కర్తవ్య భావన పెంపొందిస్తాయని చెప్పారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ శిబిరం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిశుభ్రత, ఆరోగ్య శిబిరం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో 50 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- **విద్యార్థులకు 'కెరీర్ గైడెన్స్' పుస్తకాల పంపిణీ**

**వర్ధన్నపేట వుదయం ప్రతినిధి:**

నియోజకవర్గ అభివృద్ధి ధాత ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేలా వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు.పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు 'కెరీర్ గైడెన్స్' పుస్తకాలను పంపిణీ చేశారు.పదవ తరగతి పూర్తి చేసిన తర్వాత విద్యార్థులు ఏ మార్గాన్ని ఎంచుకోవాలి? ఏ కోర్సులు చదివితే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉంటాయి? అనే అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు, విద్యార్థులు గ్రామీణ స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని చేరుకోవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండరి యాకయ్య సహకారంతో ఈ పుస్తకాలను ముద్రించి అందజేశారు.ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు జన్మదినం సందర్భంగా కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడేలా ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తుళ్ళ రవి ఆధ్వర్యంలో కె ఆర్ నాగరాజు జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## లైన్ మెన్ బడతపురపు వెంకన్నకు సన్మానం



**రాయపర్తి వుదయం ప్రతినిధి:**

తెలంగాణ విద్యుత్ రాయపర్తి ఏఈ కుంట శ్రీధర్ లైన్ మెన్ డే సందర్భంగా రాయపర్తి లైన్ మెన్ బడిదపురపు వెంకన్న ను రాయపర్తి ఏఈ కుంట శ్రీధర్ సేవలను గుర్తించి శాలువలతో సన్మానం చేశారు. ఏఈ శ్రీధర్ మాట్లాడుతూ మాట్లాడుతూ భద్రత దినోత్సవం సందర్భంగా సిబ్బంది భద్రత పాటించాలని వివరిస్తూ సకాలంలో పనులు చేయాలని తోటి కార్మికులను ఎస్ ఎల్ ఐ రవీందర్, ఎల్ ఐ లు బి కిషన్, ఏ రామ్మూర్తి, ఏఎల్ఎం రవీందర్ ,ప్రభాకర్, బీమా , ప్రభాకర్ రవి రాజశేఖర్ రమేష్ రామకృష్ణ సారయ్య మహేష్ రంజిత్ వీరందరికి లైన్మెన్ డే పురస్కరించుకొని శాలువలతో సన్మానం చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, మార్చి- 04 (వుదయం ప్రతినిధి)**



ఇంటర్ ఉత్తీర్ణత సాధించి అర్హత గల ప్రతి విద్యార్థి ఉన్నత విద్య కొనసాగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దకాల్వలో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల పోస్టర్ ను ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు సమీప ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పొందాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దపల్లిలో నాణ్యమైన విద్య అందించే అనుభవజ్ఞులైన అధ్యాపకులు, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు, నైపుణ్యాల ఆధారిత కోర్సులు వంటి సౌకర్యాలు విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి అర్హత గల విద్యార్థి ఉన్నత విద్యలో కొనసాగాలని విద్యార్థులకు సూచించారు.జిల్లావ్యాప్తంగా డిగ్రీ కళాశాల ప్రవేశాల ప్రచార కార్యక్రమాలు కౌన్సిలింగ్ సమావేశాలు, ప్రచార పత్రాల పంపిణీ కొనసాగించాలని కలెక్టర్ ప్రిన్సిపల్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. లక్ష్మి నర్సయ్య అధ్యాపకులు డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ మారుతి, మురళి, డాక్టర్ షుకుర్, డాక్టర్ నారాయణ , తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లిచే జారీ చేయనైనది.

## విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

- **విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం లేదు**
- **కిచెన్ షెడ్డు టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉన్నాయి.**
- **కెమిస్ట్రీ లెక్చరర్ పోస్ట్స్ ఖాళీగా ఉంది**
- **వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీడీవో అద్వైత**

**ఖానాపురం, మార్చి 4 (వుదయం ప్రతినిధి):**





విద్యార్థులు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి పరీక్షలలో అధిక మార్పులు సాధించి కన్న తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు చదువుకున్న పాఠశాలకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత తెలిపారు. మండలంలోని అశోక్ నగర్ శివారులోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్ ను మండల అభివృద్ధి అధికారి సందర్శించి వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సైనిక్ స్కూల్ లోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం సరిగా లేదని, కిచెన్ షెడ్డు అపరిశుభ్రంగా ఉందని, టాయిలెట్స్ అధ్వానంగా ఉన్నాయని సంబంధిత ఇన్చార్జిలపై ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సైనిక్ స్కూల్ రిజిస్టర్ లను ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు పట్టికను భోజనానికి సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఖాళీగా ఉన్న కెమిస్ట్రీ లెక్చరర్ పోస్ట్ ను వెంటనే భర్తీ చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అనంతరం విద్యార్థులతో మమేకమై చదువుకు సంబంధించిన పలు విషయాలను విద్యార్థులకు ఎంపీడీవో వివరించారు. అలాగే విద్యార్థులకు అందించే భోజనం మెనూ ప్రకారం తప్పనిసరిగా అందించాలని అలాగే కిచెన్ షెడ్డు శుభ్రంగా ఉంచాలని వార్డెన్ కు తెలిపారు. టాయిలెట్ రూములను శుభ్రం చేయాలని సంబంధిత వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సైనిక్ స్కూల్ ఉపాధ్యాయ బృందము విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు బహిరంగ క్షమాపణ చెప్పేవరకు ఉపేక్షించేది లేదు

**జయశంకర్ భూపాలపల్లి ,మార్చి 04(వుదయం జిల్లా ప్రతినిధి):**



వికలాంగుల వైకల్యం పేరుతో అవమానించిన టీఎస్ జీవో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ వికలాంగులకు బహిరంగ క్షమాపణ చెప్పేవరకు ఉపేక్షించేది లేదు అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఒక సభ వేదికలో వికలాంగులను అవమానకరంగా తుంటోడు అని సంబోధిస్తూ చేసిన వ్యాఖ్యలను యావత్ దివ్యాంగ లోకాన్ని తీవ్ర మనో వేదానికి గురిచేసిన ఈ వాక్యాలను భూపాలపల్లి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు సమాజంలో మానవత్వం గౌరవం అనే విలువలను విరుద్ధంగా నిలుస్తుందని ఆవేదన వ్యక్తం చేయడం జరుగుచున్నది ఒక అత్యున్నత స్థాయి సంఘ నాయకుడిగా బాధ్యతాయుతమైన హోదాలో ఉండి ఇలాంటి అవమానకరమైన వ్యాఖ్యాలు చేయడం వికలాంగులను బాధాకరం అని తీవ్రంగా ఖండిస్తూ వికలాంగుల యాక్ట్ 2016 లోని సెక్షన్ 92 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవలసినదిగా ప్రభుత్వ ఉన్నత అధికారులను మరియు పోలీసు ఉన్నతాధికారులను కోరుతున్నామని అన్నారు వెంటనే జగదీశ్వర్ వికలాంగులపై చేసిన వ్యాఖ్యలను బహిర్గతంగా క్షమాపణ చెప్పవలసినదిగా డిమాండ్ చేశారు వికలాంగుల సమాజాన్ని బాధపరిచే విధంగా వికలాంగుల పట్ల అగౌరవంగా మాట్లాడిన జగదీష్ వికలాంగుల సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు దేనిపక్షంలో వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడం అన్నారు.



## కన్నుల పండుగగా ఉగ్ర నరసింహుని బ్రహ్మోత్సవాలు

- **స్వామివారి ఉత్సవ మూర్తులవుపై బుక్కగులాల్ చల్లి మొక్కులు చెల్లించిన భక్తులు**

**ధర్మపురి మార్చి 04 (వుదయం ప్రతినిధి):**

ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం ఉగ్రనరసింహుని డోలోత్సవం, తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సనాతన సంప్రదాయ రీతిలో ఉగ్రనరసింహ స్వామిని యజ్ఞాచార్యులు కందాలై. పురుషోత్తమా చార్య నేతృత్వంలో ముఖ్య అర్చకులు నెరేళ్ల.శ్రీనివాసచార్యు లు,వేద పండితులు బొజ్జా రమేష్ శర్మ, పాలేపు.ప్రవీణ్ కుమార్ శర్మ,అర్చకుల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం నుండి స్వామివారిని పల్లకి సేవలో అర్చకుల మంత్రోచ్చారణలతో, మంగలవాయిద్యా లతో ,ఆట పాటలతో,మహిళల కోలాటలతో ,స్వామివారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసు కువచ్చి బ్రహ్మ పుష్కరిని లోని హంస వాహనంపై ఆశీనులను చేయగా ఐదు మార్లు విహారం చేస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భోగ మంటపంలోని ఉయ్యాలలో స్వామివారిని ఆశీనులను చేసి డోలోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా స్వామివారి పై బుక్కగులాల్ చల్లి మొక్కులు చెల్లించి భక్తినిచాటా రు.భక్తుల రద్దీ దృష్ట్యా సిఐ రాం నరసింహ రెడ్డి నేతృత్వంలో ఎస్ఐ మహేష్ బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వేముల.నాగలక్ష్మి,మున్సి పల్ కమిషనర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ శ్రీనివాస్,దేవస్థానం సూపరింటెంట్ కిరణ్,సీనియర్ అసిస్టెంట్ అల్వాల్ శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

**సూర్యాపేట, మార్చి 4:(వుదయం)**

గ్రామ సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ నెల 2 నుంచి 7వ తేదీ వరకు జరుగుతున్న 3వ విడత శిక్షణలో సూర్యాపేట, ఆత్మకూర్(ఎస్), మునగాల, చివ్వేంల, పెన్‌పహాడ్ మండలాల సర్పంచులు పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచులు పంచాయతీరాజ్ చట్టం, ప్రభుత్వ పథకాల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమంను విజయవంతం చేయాలి

- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల మార్చి 04 (వుదయం ప్రతినిధి):**





జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 99 రోజులపాటు నిర్వహించు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ఈనెల 5న మండల స్థాయిలో తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి 99 రోజుల కార్యక్రమాల పై ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వం 10 అంశాలతో ఐదు దశల్లో నిర్దేశిత తేదీలలో ఆయా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున అందుకు అనుగుణంగా ప్రణాళికను రూపొందించుకోవాలని ఆదేశించారు. మార్చి 6వ తేదీన గ్రామస్థాయిలో గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో వివిధ సంక్షేమ పథకాల అమలు, చేపట్టిన అభివృద్ధి పనుల నివేదికలను సమగ్రంగా రూపొందించి సమర్పించాలన్నారు. భూభారతి, ట్రేడ్ లైసెన్స్, భవన నిర్మాణాల అనుమతులు, తదితర అన్ని దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు పనిచేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి కార్యాలయం మొదలుకొని అన్ని గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ తరపున చేయాల్సిన కార్యక్రమాలను వివరించారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎన్సిడి స్క్రీనింగ్ లో, టీబీ పరీక్షల్లో చాలా వెనుకబడిందని, 99 రోజుల కార్యాచరణలో లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రతి గురువారం మండల స్థాయిలో ఇందిరమ్మ ఇళ్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వంద శాతం లక్ష్యాలను సాధించాలన్నారు. వ్యవసాయం, మహిళా సంక్షేమం, యువత, పర్యావరణం, తదితర విషయాల్లోనూ ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లి జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో ముందుండేలా సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేసేందుకు తమ శాఖ తరపున అవసరమైన సహాయ, సహకారాలను అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా కట్టడి చేశామని, ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో అర్రైవ్.. అలైవ్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, పోలీస్ శాఖ తరపున ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హోలీ వేడుకలు

రామచంద్రాపురం,మార్చి 4(వుదయం)

రామచంద్రపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో ఈరోజు హోలీ పండుగను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ నివాసంలో కుటుంబ సభ్యులు, సన్నిహితులు, అభిమానులు మరియు కాలనీ వాసులు పాల్గొని రంగుల హోలీ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.ఉదయం నుంచే ఆమె నివాసం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ, శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ హోలీ సంబరాలు నిర్వహించారు. చిన్నారులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు మరింత ఉత్సాహం నింపారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ హోలీ పండుగ సోదరభావం, ఐక్యత, ఆనందానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో పరస్పర ప్రేమాభిమానాలు పెంపొందాలని, ద్వేషాలను దూరం చేసి స్నేహబంధాలను బలపరచుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారికి స్వీట్లు పంచి పండుగను మరింత మధురంగా మార్చారు.స్థానిక ప్రజలు పుష్పనగేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి సామాజిక కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు.

### పెవిలియన్ గ్రౌండ్లో ఘనంగా

# ఖమ్మం రంగోత్సవ్ హోలీ మేళా!

ఖమ్మం, మార్చి 4(వుదయం)




నగరంలోని స్థానిక పెవిలియన్ గ్రౌండ్లో TRR ఆర్తో ఆక్సిడెంట్ కేర్ మరియు పలు సంస్థల సౌజన్యంతో ఖమ్మం రంగోత్సవ్ హోలీ మేళా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది యువతి యువకులు ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షగా నిలిచిన జబర్దస్త్ టీం తో ఉత్సవ సంబరాలను ఆటపాటలతో తీరొక్క రంగులతో రంగుల మయమై ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఉర్రూతలూగించారు.ఈ రంగోత్సవ్ హోలీ మేళాలో ముఖ్యఅతిథిగా BRS జిల్లా నాయకులు తోట రామారావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి వారు సైతం యువతకేరింతల నడుమ తాను సైతం నృత్యాలు చేస్తూ హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. వారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూహోలీ రంగులు, ప్రేమ మరియు ఆనందాల ప ండుగ ని. ఇది చెడు పై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుందని ఈ పండుగలో ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు కుల మతాలక తీతంగా భేదాభిప్రాయాలను మరిచి స్నేహంతో సంబరాలు చేసుకుంటారని కొనియాడుతూ ఈ హోలీపండగ మన జీవితాల్లో కూడా సంతోషాలను రంగులను నింపాలని ఆశిస్తూ! రసాయనాలు లేని ప్రకృతి సిద్ధమైన రంగులతో సురక్షితంగా ఆనందంగా హోలీ జరుపుకుందామని పిలుపునిచ్చి ఇంత మంచి ఈవెంట్ మన ఖమ్మంలో నిర్వహించటం చాలా గొప్ప శుభ పరిణామం అని నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హోలీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ జబర్దస్త్ ఫ్రేమ్ తమ డాన్సులతో పాటలతో అలరించారు ఈ వీట్లో యువతీ యువకులకు ఖమ్మం నగర ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తోట లక్ష్మణ్, తోట రమేష్ , కోటయ్య, కిషన్ నాయక్ , మహేష్ రవీందర్, వీరేందర్, మోటే కుమార్, మరియు అనేక ప్రతినిధులు పాల్గొన్నారు.



# నూతన ప్రజాప్రతినిధులు పారదర్శకంగా నిబద్ధతతో పనిచేయాలి

### ఎమ్మెల్యే జారె

దమ్మ పేట మార్చి 4 (వుదయం ప్రతినిధి ):

దమ్మపేట మండల కేంద్రంలో మల్లారం రైతు వేదిక నందు నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికలలో వార్డు సభ్యులుగా గెలుపొందిన అభ్యర్థులకు మండల స్థాయిలో మూడు విడతలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి ఈ శిక్షణ కార్యక్రమాల మొదటి విడత తరగతులకు గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీ వ్యవస్థ గ్రామాల అభివృద్ధికి మొదటి మెట్టు అని పేర్కొన్నారు అభివృద్ధి పరిశుభ్రత తాగునీరు విద్య ఆరోగ్యం వంటి అంశాలలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి కర్తవ్యమని గ్రామాల్లో పారదర్శకంగా నిబద్ధతతో పని చేయాలని సూచించారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలని గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా సమన్వయంతో పరిష్కరించాలని పిలుపునిచ్చారుమూడువిడతలుగా నిర్వహించనున్న ఈ శిక్షణలో గ్రామపాలన విధానం నిధుల వినియోగం అభివృద్ధి పనుల పర్యవేక్షణ గ్రామసభల నిర్వహణ వంటి అంశాలపై పూర్తి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి,

మండల ప్రత్యేక అధికారి రవికుమార్, ట్రైనింగ్ ఆఫీసర్లు రాజేశ్వరరావు, రామ్మూర్తి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

### దానధర్మచారి ట్రబుల్ ట్రస్టు ద్వారా స్కూల్

# విద్యార్థులకు (పరీక్ష ప్యాడ్ లు,)అందజేత




దమ్మ పేట మార్చి 4 (వుదయం ప్రతినిధి):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మల్కారం గవర్నమెంట్ హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ తరపున 30 మంది స్కూల్ పిల్లలకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్టు ద్వారా అందజేయడం జరిగింది పిల్లలందరూ మంచిగా చదివి పరీక్ష ప్యాడ్స్ కొరకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలి అనే ఉద్దేశంతో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఊటుకూరు వెంకట్ ఈ ప్యాడ్లను దాతల సహాయ సహకారాలతో అందజేయడం జరిగింది పరీక్షా ప్యాడ్లు తీసుకున్న పిల్లలందరూ దానధర్మఛారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులందరికీ వారి యొక్క సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో శ్రీరాముల ప్రసాద్, కొను సోతు చిట్టిబాబు, రావూరి వీరయ్య , స్కూల్ సిబ్బంది దానధర్మచారిటబుల్ ట్రస్ట్,జిల్లా ఇన్చార్జ్ గిద్ద కొండయ్య తదితరులు పాల్గొన్నారు

# ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను తనిఖీ

### ఏటిడిఓ



బయ్యారం, మార్చి 4 (వుదయం ప్రతినిధి):

బయ్యారం మండలం ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను కొత్తగూడ ఏటిడిఓ భాస్కర్ బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి,ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు.అనంతరం పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఉచిత ప్రీ–ఫైనల్ పరీక్షలను పరిశీలించి,విద్యార్థుల విద్యా పురోగతిపై ఆరా తీశారు. ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి,తుది పరీక్షలకు విద్యార్థులను మెరుగ్గా సిద్ధం చేయాలని సూచించారు.అనంతరం స్టోర్‌రూమ్, టాయిలెట్స్, పాఠ శాల ప్రాంగణాన్ని పరిశీలించి,పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా.బి.శోభన్ బాబు,వర్డెన్ కె.లాలయ్య,ఎస్సీఆర్పీ జి.భద్రు,హీరాసింగ్,శ్రీను,వీరు,కాంతారావు,రవి,ఫిజికల్ డైరెక్టర్ వాలు, కృష్ణవేణి,తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

### ధర్మసాగర్ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో

# స్వర్గీయ ఉమామహేశ్వర్ స్మారక సభ

ధర్మసాగర్ మార్చ్ 04 (వుదయం ప్రతినిధి )





ధర్మసాగర్‌లోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో సేవలందించిన గౌరవనీయ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ స్వర్గీయ ఉమా మహేశ్వర్ స్మారక సభను ఈ రోజు నిర్వహించారు. ఈ సమావేశానికి జెడ్పీహెచ్ఎస్ బాలుర ధర్మసాగర్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం కె.బి. ధర్మప్రకాశ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ధర్మసాగర్ మండల విద్యాధికారి డా. రామ్‌ధన్ , జెడ్పీహెచ్ఎస్ బాలికల ధర్మసాగర్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ మురళి , జెడ్పీహెచ్ఎస్ యూనికిచర్ల గెజిటెడ్ హెడ్‌మాస్టర్ శ్రీనివాస్ , స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ కో–ఆప్షన్ సభ్యులు లక్ష్మీ మనోహర్ స్వామి ధర్మసాగర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచి జ్యోతి ఎలియా , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు జెడ్పీహెచ్ఎస్ బాలుర ధర్మసాగర్ పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సభలో మాట్లాడిన వ్యాక్తులు స్వర్గీయ ఉమా మహేశ్వర్ సేవలను హృదయపూర్వకంగా స్మరించుకున్నారు. ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయునిగా ఆయన చేసిన సేవలు అపారమని కొనియాడారు. విద్యార్థుల పట్ల ఆయన చూపిన మమకారం, క్రమశిక్షణపై ఆయనకున్న నిబద్ధత, సాహిత్య రంగం మరియు మానసిక శాస్త్రంపై ఆయనకున్న పట్టు అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.అనేక మంది పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాస దశలో ఆయన ఇచ్చిన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం, ప్రేమను భావోద్వేగంతో స్మరించుకున్నారు. "ఆయన కేవలం ఒక హెడ్‌మాస్టర్ మాత్రమే కాదు, మా జీవితాలకు దారిచూపిన దీపస్తంభం" అని వారు అన్నారు.సభ ప్రారంభంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌనంతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో వారికి మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.స్వర్గీయ ఉమా మహేశ్వర్ సేవలు, స్ఫూర్తి, సాదాసీదా జీవనం, ఉన్నతమైన ఆలోచనలు ఎప్పటికీ మాతోనే ఉంటాయని సభలో పాల్గొన్న వారందరూ భావోద్వేగంతో పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని అందరూ సంకల్పించారు.

# పల్లె ధవాఖాన ప్రారంభం

### ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ మార్చి 04 (వుదయం ప్రతినిధి)జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె.సంధ్య కిరణమై ఆధ్వర్యంలో బుధవారం మానవపాడు మండలం జల్లాపురం నందు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ను అలంపూర్ శాసనసభ్యులు నూతన పల్లె దవాఖానాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడుకి జిల్లా డిఎంహెచ్వో పూల బొకే తో స్వాగతం పలికారు. అనంతరం పూజ కార్యక్రమం నిర్వహించి, రిబ్బన్ కటింగ్ తో భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేకి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిని, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ కే. సిద్ధప్ప, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్ మహమ్మద్ అలీ, డాక్టర్ జి రాజు, డాక్టర్ ప్రసన్న రాణి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధిక, యాకుబ్ పాషా, శ్రీనివాస్, రహీమ్, డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి , జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, ఏఎన్ఎం ప్రసన్నరాణి, సూపర్వైజర్లు అక్కమ్మ, చంద్రన్న, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### జింకురం తండాలో

# ఐమాక్స్ లైట్లు ఏర్పాటు

### సర్పంచ్ జి సునీత శ్రీనివాస్ నాయక్..



రాయపర్తి మార్చి 4 (వుదయం ప్రతినిధి):

మండలం,జింకురాం తండా గ్రామంలో ఐమాక్స్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల ఎస్‌ఎస్సి రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ ప్రథమ పౌరురాలు గూగులోతు సునీత శ్రీనివాస్ నాయక్ చేసినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జింకరం తండా గ్రామపంచాయతీని మండలంలో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడానికి సంకల్పంతో కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో..ఉప సర్పంచ్ భూక్య సర్వన్,1వ వార్డ్ గుగులోతు శ్రీనూ,2వ వార్డ్ గుగులోతు మైబు,3వ వార్డ్ లకవత్ సురేష్,4వ వార్డ్ భూక్య జ్యోతి 5వ వార్డ్ మలోతు సునీత స్థానిక నాయకులు యాకు నిమ్మ రవి ప్రశాంత్ మనోజ్ ధర్మ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




### మై హోమ్ లో

# జాతీయ భద్రతా వారోత్సవాలు

### పాల్గొన్న ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు

మేళ్లచెరువు/ హుజూర్నగర్ మార్చి 4 (వుదయం ప్రతినిధి):

స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మేళ్లచెరువు వారి 55వ జాతీయ భద్రత జెండాను యూనిట్ హెడ్ ఎన్. శ్రీనివాసరావు ఎగురవేశారు.

జాతీయ భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని పరిశ్రమలో సిబ్బంది మరియు కార్మికులు భద్రత ర్యాలీ నిర్వహించారు. జాతీయభద్రతవారోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్రస్థాయిలో నిర్వహించిన భద్రత పద్యాల పోటీల్లో ఆంగ్లంలో మొదటి బహుమతి మరియు హిందీలో మూడో బహుమతి పరిశ్రమ సిబ్బందికి వచ్చింది. ఈ బహుమతులను రవీంద్ర భారతి, హైదరాబాదులో జరిగిన జాతీయ భద్రతా ప్రారంభోత్సవ వేడుకలలో డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి (తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి), ఎం. దానం కిషోర్ (చీఫ్ సెక్రటరీ), వై. మోహన్ బాబు (డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్) చేతుల మీదుగా అందుకున్నారు.

ఈ బహుమతులు వచ్చిన వారికి మై హోమ్ ఇండస్ట్రీస్ తరపున ఎన్. శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు. పరిశ్రమలో పనిచేసే ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను పాటిస్తూ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని మరియు ఈ సంవత్సరం సేఫ్టీ థీమ్ "భద్రతను మెరుగుపరచడానికి, అందరినీ భాగస్వామ్యం చేయండి, అవగాహన కల్పించండి & సాధికారత చేయండి"! ఈ మూడు ప్రధాన అంశాలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భద్రతాధికారులు, సిబ్బంది మరియు కార్మికులు పాల్గొన్నారు.

### యువత ఉపాధి అవకాశాలు

# పెంచేందుకు ప్రత్యేక చర్యలు



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్



మంథని, మార్చి 4 (వుదయం ప్రతినిధి)

యువత ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. మంథనిలోని గంగపురి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని, గౌతమి నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను, టాస్క్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ లో భాగంగా టీజిఐఐసి సంస్థ ఆధ్వర్యంలో గార్మెట్ యూనిట్ల ఏర్పాటు చేసేందుకు వీలుగా 2 ఎకరాలు కేటాయించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టాస్క్ సెంటర్ ద్వారా యువత మంచి శిక్షణ అందించేందుకు వీలుగా మంథని లో సెంటర్ ఏర్పాటు చేశామని, అవసరమైన పక్షంలో మరో భవనానికి కూడా విస్తరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలో నిర్మిస్తున్న స్త్రీ భవనం పనులను కలెక్టర్ పరిశీలించి పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులు పూర్తిచేసి మార్చి 31 నాటికి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ ఆరిఫోద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 143 వివేక్

- చట్టం వివేక్ చుట్టమా
- పట్టపగలే హత్య రాజకీయాలు
- మంత్రి వేక్ పై తీవ్ర విమర్శలు చేసిన బాల్క సుమన్




మంచిర్యాల /రామకృష్ణాపూర్ మార్చి 4 (వుదయం ప్రతినిధి)

క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల అనంతరం గత నెల 16, 17 వ తేదీలలో జరిగిన సంఘటన నేపథ్యంలో అరెస్ట్ అయిన బాల్క సుమన్ బుధవారం ఉదయం 6 గంటలకు ఆదిలాబాద్ జిల్లా జైలు నుండి విడుదలయ్యారు. తదనంతరం భారీ జన సందోహం మధ్య మంచిర్యాలకు బయలుదేరి క్యాతనపల్లి తన నివాసంలో ప్రెస్ మీట్ పెట్టి తనదైన శైలిలో బాల్క మన్ వివేక్ పై విరుచుకుపడ్డారు. ఐ లవ్ యు వివేక్...అంటూ వివేక్ పై చురకలు అంటిస్తూ...జైలు జీవితం నాకు కొత్తది కాదు కానీ మీరు చేసిన ఈ దుశ్చర్య వల్ల రాష్ట్ర మొత్తం ఛి..తూ.. అని మంత్రి పై విమర్శలు చేస్తున్నారు అని తనని అడుగుతే నేనే మీకు గిఫ్టుగా క్యాతనపల్లి మున్సిపాలిటీ ఇచ్చేవాడిని కానీ ఇంత దారుణమైన నీచమైన రాజకీయాలు చేస్తారని ఊహించలేదని అన్నారు. మంచిర్యాల జిల్లా యంత్రాంగం మొత్తం అధికారం దుర్వినియోగానికి మంత్రి వాడుకున్నారని దుయ్యబట్టారు. చట్టం వివేక్ చుట్టమా, v6 ఛానెల్,వెలుగు పేపర్లకు లేని చట్టాలు మాకు ఎక్కడివని ఒక సందర్భంలో పేర్కొన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో పట్టపగలే హత్య రాజకీయాలు చూస్తున్నారని,అధికార యంత్రాంగం, పోలీసు యంత్రాంగం మొత్తం వివేకు అమ్ముడుపోయారని, రామకృష్ణాపూర్ తన ఇంటిలోకి ప్రవేశించి అత్యుత్యాహం ప్రదర్శించిన రామకృష్ణాపూర్ ఎస్సై నేను లేని సమయంలో నా ఇంటిలో సోదాలు నిర్వహించి నా కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి అరెస్టు చేశారని ఇది గుర్తుంచుకోవాలని అదే అత్యుత్సాహంగా దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. పోలీసు, రెవెన్యూ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులా లేక విశాఖ ఉద్యోగులా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జైల్లో నన్ను మానసిక శోభకు గురిచేశారని దోమలతో యుద్ధం చేశానని, గొంతు నొప్పితో బాధపడుతున్న నాకు కనీసం మందు బిళ్ళలు కూడా ఇవ్వకుండా చేశారని, కనీసం తాగడానికి మంచినీరు కూడా ఇవ్వలేదని , జైలో కప్పుకోవడానికి దుప్పట్లు కూడా ఇవ్వకుండ చూశారని, చంఢాలమైన నియమ నిబంధనలతో నా ఆరోగ్యం క్షీణింప చేశారని గుర్తు చేశారు. మంత్రి వివేక్ ఒకటి గుర్తుపెట్టుకోవాలని తనదైన శైలిలో హెచ్చరిస్తూ.. మంత్రి వివేక్ కి ఐ లవ్ యు.. వివేక్ నేను నీకు తగిన బుద్ధి చెబుతానని క్యాతనపల్లి తన నివాసంలో హెచ్చరికలు జారీ చేశారు బాల్కా సుమన్.

### నీటి పారుదుల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ



పెద్దపల్లి ఫిబ్రవరి 04 (వుదయం ప్రతినిధి)

శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ కాకతీయ కాలువ ద్వారా సాగునీరు డి–83, డి–86 కాలువలకు పెద్దపెల్లి జిల్లా యందు 5వ విడత నీటి విడుదల మార్చి 1వ తేది నాడు ప్రారంభమైనది. ఈ విడతలో 8 రోజుల పాటు అనగా 9 మార్చి వరకు నీటి విడుదల జరుగును. సాగునీరు అన్ని కాలువలకు చివరి వరకు అందించుటకు నీటిపారుదల శాఖ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. కాబట్టి రైతులు సిబ్బందికి సహకరించి తమ పొలాలకు ఉపయోగించు కోగలరని విజ్ఞప్తి.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెదపల్లి , మార్చి 4 (వుదయం ప్రతినిధి)



జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం (NFBS) నో అర్హులైన వారు పంచాయతీ కార్యదర్శి, ఎంపిడిఓ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం లేదా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బి.పి.ఎల్ కుటుంబాలలో కుటుంబాన్ని పోషించే ప్రధాన వ్యక్తి 18 నుంచి 60 సంవత్సరాల వయసు గలవారు మరణిస్తే వారు కుటుంబానికి ఈ పథకం కింద 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.

ఈ పథకానికి సంబంధించి మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఎటువంటి ఇతర ఆర్థిక సహాయాలు అందకుండా ఉండాలని , అప్పుడే ఈ పథకం అమలు అవుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అప్పిరెడ్డిపల్లి లో నీటి ఎద్దడి తీర్చుటకు సర్పంచ్ వెంకట్ రెడ్డి కృషి

**నారాయణపేట, వుదయం**



అప్పిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, గ్రామంలోని వివిధ వార్డులలో నెలకొన్న నీటి సమస్యను తీర్చుటకై బుధవారం గ్రామ సర్పంచ్ పోలీస్ వెంకటరెడ్డితో పాటు వార్డు సభ్యులు రాజమూర్ అంజి, జుట్టు బాలకిష్టప్ప, బల్ల అనిల్ గ్రామంలో పాడైపోయిన చేతిపంపు, మోటార్లను మరమ్మతు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చెడిపోయిన బోరును రిపేరు చేయించడంతో అక్కడ విద్యార్థులకు తాగునీటి సమస్య తీర్చినట్లు అయ్యింది. గత కొన్ని నెలల నుండి ఏడవ వార్డులో నీటి సమస్య ప్రధానంగా ఉండడం వలన వార్డు మెంబర్ రాజమూరు అంజి గ్రామ సర్పంచ్ పోలీస్ వెంకట్ రెడ్డి కృషితో నూతన కనెక్షన్ ఇప్పించి నీటి సరఫరా జరిగేలా కృషి చేశారు.7వ వార్డు సభ్యులు రాజమూర్ అంజి మాట్లాడుతూ తనపై నమ్మకంతో వార్డు సభ్యునిగా గెలిపించిన ప్రజలకొరకై అహర్నిశలు పనిచేస్తానని,ఏడవ వార్డు అభివృద్ధి కొరకై గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల సహకారంతో ఎల్లవేళల కృషి చేస్తానని, వార్డులో నెలకొన్న వివిధ సమస్యలను ఒకొక్కటి పరిష్కరిస్తామని అన్నారు. గ్రామంలో ఏ రకమైన సమస్యలైనా సరే గ్రామ ప్రజల సహకారంతో అందరం కలిసికట్టుగా పనిచేసి అప్పిరెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని సర్పంచ్ పోలీస్ వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ బొంబాయి అంజిలమ్మ అనుమంతు, వార్డుసభ్యులు రాజమూర్ అంజి, జుట్టు బాలకిష్టప్ప, బల్ల అనిల్ అన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడకు భూమి పూజ

**భీమదేవరపల్లి, వుదయం:**



భీమదేవరపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడకి ఈజీఎస్ నిధుల ద్వారా కట్టించేందుకు కోసం బుధవారం రోజున భూమి పూజ నిర్వహించారు. భూమి పూజలు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, ఏఈ వినయ్ రెడ్డి, జడ్.పి.హెచ్.ఎస్ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు సంధ్య, అశోక్, వెంకటేశ్వర్లు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**అలంపూర్, వుదయం**



అయిజ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు బుధవారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించడం జరిగింది. ఇందులో విద్యార్థులు పాఠశాలలో విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్కూలు యాజమాన్యం కరస్పాండెంట్ మల్లికార్జున్, హెడ్మాస్టర్ సుజాత నూతన టీచర్లను అభినందిస్తూ ప్రోత్సహించడం జరిగింది. ఈ రోజున విద్యార్థులే ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా, తరగతి నాయకులుగా బాధ్యతలు చేపట్టి పాఠశాల నిర్వహణలో పాల్గొన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, క్రమశిక్షణ పెరుగుతాయి. ఈ కార్యక్రమంలో కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తరగతులకు పాఠాలు బోధిస్తారు. మరికొందరు హాజరు నమోదు చేయడం, అసెంబ్లీ నిర్వహించడం, పాఠశాల క్రమశిక్షణను పర్యవేక్షించడం వంటి పనులు చేస్తారు. ఈ అనుభవం ద్వారా ఉపాధ్యాయుల కష్టాలు, బాధ్యతలను వారు అర్థం చేసుకుంటారు. స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది. సమస్యలను ఎలా పరిష్కరించాలో, సమయాన్ని ఎలా నిర్వహించాలో నేర్చుకునే అవకాశం కల్పిస్తుంది. పరస్పర సహకారం, నాయకత్వం, సంభాషణ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు కలెక్టర్ పాత్రగా బి.సౌమ్య, డీ.ఈ.వో గా రవీంద్ర, ఎంఈఓ గా త్రివేణి, కరస్పాండెంట్ గా మునవర్, హెడ్మాస్టర్ గా జ్యోతి, ఉపాధ్యాయులుగా సుచరిత, నీలాంబరి, వాణి, అరవింద్, నంద వర్ధన్, జుబేరియా, కార్తీక్, తిరుమలేష్, యుగేందర్, శివకృష్ణ, త్రివేణి, కీర్తి, స్వాతి, ఐశ్వర్య, వరుణ్, లీల, ఉమా, మధు శ్రీకాంత్, అవినాష్, తరుణ్ కుమార్, ఉల్లిగప్ప, వంశీశ్వర్, దీక్షిత్, ఊహ, ఎస్ దని, రక్షిత, ధరంజి, వ్యాయామ ఉపాధ్యాయుడిగా శివకృష్ణ, శ్రీకాంత్, శివరాజు పాల్గొనడం జరిగింది.

## నేడు వాహనాల వేలంపాట

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**

నేడు కాటారంలోని ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వేర్వేరు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను ఉన్నది ఉన్నట్లుగా వేలంపాట వేయబడును అని కాటారం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బాదావత్ కిష్టయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాహనాల వేలంలో పాల్గొనే వారు 50% సొమ్మును ముందస్తుగా చెల్లించి, మిగిలిన సొమ్మును వాహనం పొందిన తరువాత అదేరోజు వెంటనే చెల్లించవలెను తుక్కు వాహనాలను కట్ చేసి మాత్రమే తీసుకొనవలెను. వేలంలో వాహనం తీసుకున్న వారు జి ఎస్ టి ని కూడా చెల్లించవలసి ఉంటుందని తెలిపారు నేడు ఉదయం 11:00 గంటలకు, వేలంపాట నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.

# ప్రమాదకర మూల మలుపుకు సర్పంచ్ మరమ్మత్తులు

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**



గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి లోని ఎస్సీ కాలనీ వద్ద గల ప్రమాదకర మూల మలుపు కు గ్రామ సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి బుధవారం మరమ్మత్తులు పనులను చేపట్టారు. మూల మలుపు ప్రమాదకరంగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా గ్రామంలోకి స్కూల్ బస్సులు వచ్చి వెళ్లేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనితో సమస్యను గ్రామస్తులు గ్రామ సర్పంచి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి మరమ్మతులు జరిపించారు.రహదారికి ఇరువైపుల మూల మలుపు వద్ద మట్టితో చదును చేశారు. స్కూలు బస్సులతోపాటు వాహనాల రాకపోకల సౌలభ్యం కొరకు స్పందించి మరమ్మత్తులు జరిపించిన సర్పంచ్ తీరు పట్ల పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎడెల్లి బక్కిరెడ్డి, చుక్క నరేష్ గౌడ్, మొలుగూరి రవి, బండారి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి.. సర్పంచ్ చిర్ర వేణు



**రాయపర్తి, వుదయం:**

మండలం మైలారం గ్రామం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో గ్రామ ప్రథమ పౌరుడు చిర్ర.వేణు పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతున్న శుభ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్స్ , ఎగ్జామ్ ప్యాడ్స్ , పెన్నులు ప్రథమ పౌరుడు చిర్ర వేణు అందించారు. సర్పంచ్ చిర్ర వేణు మాట్లాడుతూ పరీక్షలు మంచిగా రాసి ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర ఉమా , ఉపాధ్యాయులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మండల నాయకులు చెవ్వు కాశీనాథం, బండ యాదగిరి, గ్రామ పెద్దలు, యూత్ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్‌లో విషాదం గుండ్ల చెరువులో ప్రమాదవశత్తు పడి విద్యార్థి మృతి

**ఆర్మూర్, వుదయం:**



ఆర్మూర్ పట్టణంలో హోలీ పండుగ రోజు విషాదం చోటుచేసుకుంది. పట్టణంలోని గోల్ బంగ్లా ప్రాంతానికి చెందిన బొగడ మీది నరేష్ కుమారుడు హర్షిత్ (15) మంగళవారం ఉదయం తన మిత్రులతో కలిసి హోలీ ఆడుకోవడానికి బయటకు వెళ్లాడు.మధ్యాహ్నం సమయంలో స్నానం చేయడానికి గుండ్ల చెరువు వద్దకు వెళ్లిన హర్షిత్ ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడి పోయినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు చెరువు వద్దకు చేరుకుని స్థానికుల సహాయంతో వెతికారు. అనంతరం రిస్క్ టీం సహాయంతో బాలుడిని బయటకు తీసి గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు.అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.తండ్రి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం, హర్షిత్ హోలీ ఆడుకున్న తర్వాత స్నానం చేయడానికి చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై ఎవరిపై ఎటువంటి అనుమానం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు.హోలీ పండుగ రోజు చోటు చేసుకున్న ఈ ఘటన ఆర్మూర్ పట్టణంలో విషాదాన్ని మిగిల్చింది.

## విచారణ వేగవంతం చేయాలి



**జయశంకర్ భూపాలపల్లి, వుదయం:**

జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన గిరిజన యువకుడు పోలం రామకృష్ణ (21) గత ఆదివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని, రామకృష్ణ మృతి సహజ మరణం కాదు అని, పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు టీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపిస్తూ పేర్కొన్నారు దీనిపైన సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు విచారణలో అలసత్వం అయితే నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని, గిరిజన యువకుడు రామకృష్ణ కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**వుదయం, దుబ్బాక**



దుబ్బాక మండలం తిమ్మాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ బాధ్యతలను స్వయంగా నిర్వర్తిస్తూ స్వపరిపాలన యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలిగా జె. శరణ్య వ్యవహరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉపాధ్యాయులు పాఠాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సులభశైలిలో బోధించి అందరి ప్రశంసలు అందుకున్నారు. జిల్లా విద్యాధికారి (DEO) జి. సృజన్, డిప్యూటీ ఈఓ ఆర్. హర్షిత, ఎంఈఓ ఎం. రాహుల్ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు బోధించిన తీరును పరిశీలించారు. విద్యార్థుల క్రమశిక్షణ, బోధనా విధానంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావన పెంపొందుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటయ్య పేర్కొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**కరీంనగర్, వుదయం:**

మానేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గొల్లపల్లి గ్రామం సుల్తానాబాద్ మండలానికి చెందిన దాసరి సంపత్ అనే వ్యక్తి తన ట్రాక్టర్ నందు అక్రమంగా మానేరు నుండి ఇసుకను దొంగలించి రవాణా చేస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్లు సీజ్ చేసి నిందితుడుపై కేసు నమోదు చేసి తదుపరిచర్య నిమిత్తం కోర్టుకు పంపినట్లు ఆయన వెల్లడించారు.ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# రాజ్యసభ సీటు మాదిగలకే ఇవ్వాలి..

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ దిశ నల్లగొండ బ్యూరో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నుంచి భర్తీ చేయనున్న రాజ్యసభ సభ్యుల ఎంపికలో మాదిగలకు ఒక సీటు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన జిల్లా కేంద్రంలో మాట్లాడారు. గతంలో తెలంగాణ నుంచి రెండు పార్లమెంటు స్థానాల్లో మాదిగలు ఉన్నప్పటికీ, రాజ్యసభలో కూడా ఇద్దరు మాదిగలకు అవకాశం కల్పించాలని ఆయన తెలిపారు.
ఇలా ఉంటే మాదిగల వల్లే రాజకీయ భవిష్యత్తు లభించింది అని చెప్పుకున్న సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడి నుంచి సీఎం అయ్యేవరకు ప్రతి సందర్భంలోనూ మాదిగలకు అన్యాయం చేశారని విమర్శించారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పాటు శాసన మండలి సభ్యులు ఎన్నికల్లో కూడా మాదిగలకు మొండి చేయి చూపించారని విమర్శించారు. ఇప్పటివరకు చేసిన నష్టాన్ని పూడ్చేందుకైనా సీఎం రేవంత్ రెడ్డి రాజ్యసభ సీటు మాదిగలకు దక్కేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న రోజుల్లో మాదిగల నుంచి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

# కర్ల రాజేష్ మృతి పై విచారణ జాప్యం

## :మంద కృష్ణమాదిగ

**నల్లగొండ, వుదయం:**



పోలీస్ లాకప్ డెత్ లో మరణించిన కర్ల రాజేష్ మృతిపై కొనసాగుతున్న విచారణలో జాప్యం జరుగుతుందని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, విచారణ అధికారి, డిఎస్పీ జి రవిని కలిశారు. విచారణ అధికారిగా బాధితులు చేపట్టి రెండు నెలలు అవుతున్న కేసు విచారణలో ఎలాంటి పురోగతి గతి లేదన్నారు. జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ఒత్తిడి మేరకే రీ పోస్టుమార్టం జరిగిందన్నారు. ఇక దాని రిపోర్టు ఎప్పుడు వస్తుందో కూడా తెలియదన్నారు. ఇప్పటికైనా అధికారులు కేసు విచారణ వేగంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఆదివారం వరకు పూర్తిస్థాయి విచారణ కంప్లీట్ చేస్తామని ఈ సందర్భంగా నల్గొండ జిల్లా ఎస్పీ పవార్ తెలిపారని కృష్ణ మాదిగ తెలిపారు. అయితే విచారణ ఆలస్యం చేస్తే వదిలేస్తారని డిపార్ట్మెంట్ అధికారులు అనుకుంటే పొరపాటేనని, సూర్యపేట జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. అంతేకాకుండా విచారణ చేసే అధికారులు నల్లగొండ జిల్లాలో ఉన్నారు కాబట్టి ఆ ఉద్యమాన్ని ఇక్కడ కూడా నిర్వహిస్తామని ప్రకటించారు. అందుకే నాలుగు రోజులు ఎదురు చూసి సోమవారం తర్వాత ఉద్యమాన్ని మరింత పటిష్టంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర నాయకులు మేడి శంకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సునీల్, జిల్లా ప్రధాన కార్యదర్శి తరి ఏడుకొండలు, ఎరసాని గోపాల్, కూరపాటి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### హోలిస్టిక్ న్యూట్రిషన్ సర్టిఫికెట్ కోర్సు ముగింపు వేడుకలు

### విద్యార్థినుల తల్లులను సన్మానించిన కళాశాల బృందం

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్




నర్సంపేట మార్చి 4 వుదయం ప్రతినిధి.
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట లోని మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నిర్వహించిన హోలిస్టిక్ న్యూట్రిషన్ అండ్ వెల్బీయింగ్" (సంపూర్ణ పోషకాహారం, ఆరోగ్యం) సర్టిఫికెట్ కోర్స్ ముగింపు వేడుకను అత్యంత ఉత్సాహభరితంగా విద్యార్థుల యొక్క తల్లుల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండం లక్ష్మీ రామానంద్ హాజరై మహిళా సాధికారిక విభాగం సమన్వయకర్త రజిత ఆధ్వర్యంలో నిర్వహించినారు. మహిళా సాధికారిక విభాగం ఈసారి ప్రత్యేకంగా విద్యార్థినులతో పాటు వారి తల్లులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన పొందేల ప్రణాళికలను రూపొందించామని ప్రిన్సిపల్ మల్లం నవీన్ తెలిపారు. కుటుంబ ఆరోగ్యానికి మూలస్తంభాలైన మహిళలకు సరైన ఆహారపు అలవాట్లు మానసిక ఆరోగ్యంపై ఈ కోర్సు ముగింపు సభ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ సభను ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ మహిళా సాధికారత అనేది ఆరోగ్యంతోనే మొదలవుతుంది. ఈ కార్యక్రమంలో తల్లులను భాగస్వామ్యం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజానికి పునాది వేశామని నమ్ముతున్నామని ప్రతి తల్లి తన కుటుంబ ఆరోగ్య ప్రదాత అని సమగ్ర పోషణ, ఆరోగ్యం అనేది కేవలం ఆహారం మీద మాత్రమే కాకుండా, శరీరం, మనస్సు, ఆత్మ యొక్క సమతుల్యతపై ఆధారపడి ఉంటుందని సమగ్ర పోషణ అంటే కేవలం క్యాలరీలను లెక్కించడం కాదని శరీరానికి అవసరమైన సూక్ష్మపోషకాలు, సహజ సిద్ధమైన ఆహారాన్ని అందించడమని ప్రాసెస్ చేసిన ఆహారాల కంటే పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వడం సాత్వికాహారం ఆహారాన్ని తీసుకోవడం జీర్ణక్రియ మెరుగుపరుచుకోవడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని అన్నారు. విద్యార్థులందరూ వీటిపై అవగాహన కలిగి ఉండి ఆరోగ్యపరమైన భారతదేశాన్ని సమాజానికి అంది ఇవ్వాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ కేవలం విద్యార్థులకే కాకుండా వారి యొక్క తల్లిదండ్రులు కూడా పోషక ఆహారంపై అవగాహన కల్పించాలని భావించడం ఉన్నతమైన ఆలోచన అని ప్రభుత్వం కూడా పోషణ్ అభియాన్ వంటి పథకాల ద్వారా పిల్లలు, గర్భిణీ స్త్రీలలో పోషకాహార లోపాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తోందని ఇలాంటి కోర్సుల ద్వారా విద్యార్థినిలకు పూర్తి అవగాహన ఏర్పడి రాబోయే తరం ఉన్నతంగా ఎదుగుతుందన్నారు. సమన్వయకర్త సోలెట్టి రజిత మాట్లాడుతూ పోషకాహారంపై అవగాహన కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా ప్రతి ఇంటికి చేరాలన్నదే మా లక్ష్యం అని విద్యార్థినులు, తల్లులు కలిసి ఈ కోర్సులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. అనంతరం కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. పాల్గొన్న తల్లుల అందరికీ ఘన సన్మానాన్ని అందించారు.ఈ వేడుకలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం



**లక్షెట్టిపేట, వుదయం:**

మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి నర్సయ్య, వైస్ చైర్మన్ రాజేశ్వరి వెంకట్ స్వామి గౌడ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని 15వ వార్డును వారు సందర్శించారు. 15వ వార్డు కౌన్సిలర్ గోప సుజాత చిన్న రమేష్ తో కలిసి గడపగడపకు తిరుగుతూ వార్డులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థలను పరిశీలించారు. ఈ సందర్భంగా 15వ వార్డు కౌన్సిలర్ సుజాత మాట్లాడుతూ...వార్డులో ఎవరికైనా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఆకస్మికంగా తనిఖీ

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం**



పలిమేల మండలం పంకేన గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి పవన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది. మెనూ ప్రకారం భోజనం అందించాలని స్టాక్ రిజిస్టర్ విధిగా మెయింటైన్ చేయాలని సిబ్బందికి సూచించారు అంతకుముందు పలిమెల మండల పరిషత్ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు టెక్నికల్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పనులు సమ్మర్ డ్రింకింగ్ వాటర్ సప్లై శానిటేషన్ మరియు నర్సరీ పనులపై సమావేశం నిర్వహించడం జరిగిందని అన్ని పంచాయతీల్లో నర్సరీ బ్యాగ్స్ నింపడం విత్తనాలు సేకరించి వాటిని విత్తనం అరేంజ్మెంట్ గురించి ఉపాధి కూలీల సంఖ్య పెంచడం గురించి సమ్మర్ లో ఎలాంటి తాగునీటి ఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి సర్పంచ్లతో కలిసి అధికారులు సమన్వయంగా పని చేసుకోవాలని సూచించారు.

## పుష్కరాల కోసం ముందస్తు ఏర్పాట్లు



**లక్షెట్టిపేట, వుదయం:**

వచ్చే ఏడాది జరగనున్న పుష్కరాల కోసం పట్టణ శివారులోని గోదావరి తీరంలో పుష్కరాల ముందస్తు ఏర్పాట్లను తహసిల్దార్ దిలీప్ బుధవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, సీఐ రమణమూర్తి, ఎస్ఐ సురేష్ తో కలిసి పుష్కర ఘాట్లు, పార్కింగ్ స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ పుష్కరాలకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. వాహనాల పార్కింగ్ కోసం 10 ఎకరాల స్థలాన్ని కేటాయించామని తహసీల్దార్ దిలీప్ కుమార్ తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

## మెట్లు ఎక్కితే కలిగే లాభాలు..

ప్రతి ఏటా కొత్త ఏడాది రాగానే మనం వేసుకునే మొదటి తీర్మానం 'ఆరోగ్యంగా ఉండాలి'. కానీ మార్చి నెల వచ్చేసరికి ఆ జిమ్ మెంబర్‌షిప్‌లు, డైట్ చార్టులు అన్నీ అటకెక్కిపోతాయి. ఆఫీసులో 9-10 గంటల పని, ప్రయాణాలు, ఇంటి పనుల మధ్య వ్యాయామం కోసం సమయం కేటాయించడం చాలా మందికి అసాధ్యంగా మారుతోంది. అయితే, ఫిట్‌నెస్ అంటే కేవలం జిమ్‌కు వెళ్లి గంటల తరబడి చెమటలు చిందించడమే కాదు. కేవలం రెండు నిమిషాల వ్యాయామంతో కూడా అద్భుతాలు చేయవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. ఆరోగ్యం కోసం మనం చేసే తీర్మానాలు ఎందుకు విఫలమవుతాయో తెలుసా? మన జీవనశైలిని పరిగణనలోకి తీసుకోకుండా అసాధ్యమైన లక్ష్యాలను పెట్టుకోవడమే అందుకు ప్రధాన కారణం. నిజానికి ఫిట్‌గా ఉండటానికి ఏసీ గదుల్లో గంటల తరబడి వర్కవుట్లు చేయక్కర్లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకారం, శారీరక శ్రమ లేకపోవడం వల్ల మరణించే అవకాశం 20-30% ఎక్కువగా ఉంటుంది. కానీ మన చుట్టూనే ఉండి, మనం రోజూ చూసే ఒక చిన్న పని మన ప్రాణాలను కాపాడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎంతో ఖరీదైన జిమ్ పరికరాలు చేయలేని మ్యాజిక్ ను ఆ చిన్న పని చేస్తుంది. అదేంటో తెలిస్తే ఆశ్చర్యపోతారు.



హార్వర్డ్ నివేదిక ప్రకారం, రోజుకు కేవలం రెండు నిమిషాల తీవ్రమైన శారీరక శ్రమ కూడా శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. వారానికి కేవలం 15 నిమిషాల వ్యాయామం మరణాల ముప్పును 18% తగ్గిస్తుంది. అదేవిధంగా వారానికి 19 నిమిషాలు కేటాయిస్తే గుండె జబ్బుల ముప్పు 40% తగ్గుతుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. "ప్రతి చిన్న శారీరక శ్రమ శరీరానికి లెక్కలోకి వస్తుంది" అని కెనడాలోని మెక్‌మాస్టర్ విశ్వవిద్యాలయ నిపుణులు చెబుతున్నారు. వ్యాయామం కోసం ప్రత్యేకంగా సమయం లేని వారికి మెట్లెక్కడం ఒక వరమనే చెప్పాలి. రోజుకు రెండు మూడు సార్లు మెట్లు ఎక్కడం వల్ల జీవితంలో ఊహించని మార్పులు వస్తాయి. మెట్లెక్కడం వల్ల శరీరం గురుత్వాకర్షణ శక్తికి వ్యతిరేకంగా పనిచేయాల్సి ఉంటుంది. దీనివల్ల వేగంగా నడవడం కంటే కూడా మెట్లెక్కడం ద్వారా రక్త ప్రసరణ మెరుగుపడి, ఆక్సిజన్ వినియోగం పెరుగుతుంది. గుండె ఆరోగ్యం- మెట్లెక్కడం వల్ల విశ్రాంతి సమయంలో ఉండే గుండె వేగం తగ్గుతుంది, ఇది ఆరోగ్యకరమైన గుండెకు సంకేతం. కండరాల దృఢత్వం- ఇది ప్రధానంగా శరీర కింది భాగంలోని కండరాలను బలోపేతం చేస్తుంది. కింది భాగం బలంగా ఉండటం అనేది దీర్ఘాయువుకు ఒక సూచిక. జ్ఞాపకశక్తి- మెట్లెక్కడం వల్ల మెదడుకు రక్తప్రసరణ పెరిగి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. బరువు నియంత్రణ- గర్భిణీ స్త్రీలలో రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. జిమ్ మెంబర్‌షిప్ వృథా అయిందని బాధపడటం మానేసి, మన రోజువారీ పనుల్లోనే వ్యాయామాన్ని వెతుక్కోవాలి. డాక్టర్లు వద్దని చెబితే తప్ప, సాధ్యమైనంత వరకు లిఫ్టులు, ఎస్కలేటర్లను పక్కన పెట్టండి. రోజుకు కనీసం రెండు మూడు అంతస్తులు మెట్లు ఎక్కడం అలవాటు చేసుకోండి.

## బాడీ లోషన్ రాస్తున్నారా..?

ఎప్పటికప్పుడు మారే వాతావరణం చర్మం పైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. తద్వారా చర్మం పొడిబారి నిర్జీవంగా మారుతుంది. అయితే చర్మంలో తేమని నిలిపి ఉంచడానికి ఏదో ఒక క్రీమ్/బాడీ లోషన్ రాసుకుంటే సరిపోతుందనుకుంటారు చాలామంది. కానీ వీటిలో కూడా చర్మతత్వానికి నప్పే లోషన్లను ఎంచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. అలాగే వీటిని ఉపయోగించే క్రమంలోనూ పలు జాగ్రత్తలు పాటించాలంటున్నారు. అప్పుడే ఫలితం ఉంటుందని చెబుతున్నారు. ముఖానికి లేదా చర్మానికి క్రీమ్‌లు, లోషన్లు.. మొదలైనవి రాసుకునే ముందు చర్మాన్ని శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. అలాగే చర్మం కాస్త తడిగా ఉన్నప్పుడే వాటిని రాసుకోవాలి. అప్పుడే అది చర్మ గ్రంథుల్లోకి చేరే అవకాశం ఉంటుంది. తద్వారా చర్మం తేమను కోల్పోకుండా జాగ్రత్తపడచ్చు.



క్రీమ్ లేదా బాడీ లోషన్స్ ఎప్పుడు పడితే అప్పుడు కాకుండా.. స్నానం చేసిన వెంటనే రాసుకోవాలి. ఎందుకంటే ఆ సమయంలో చర్మంలో తేమ ఎక్కువగా ఉండడం వల్ల లోషన్ రాసుకుంటే మంచి ఫలితం ఉంటుందట. అలాగే స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొట్టిన తర్వాత కూడా తప్పకుండా క్రీమ్ లేదా బాడీ లోషన్ రాసుకోవాలి. లేదంటే నీటిలో ఉండే క్లోరిన్ వల్ల చర్మం మరింత పొడిగా మారే ప్రమాదం ఉంటుంది. అలాగే చర్మం కాస్త వేడిగా ఉన్నప్పుడే క్రీమ్ లేదా లోషన్స్ రాసుకుంటే అవి చర్మంలోకి సులభంగా ఇంకుతాయంటున్నారు నిపుణులు. అందుకే క్రీమ్ లేదా లోషన్ రాసుకునే ముందు చర్మం చల్లగా అనిపిస్తే.. గోరువెచ్చని నీళ్లలో ముంచిన టవల్‌తో తుడుచుకొని ఆపై లోషన్‌ను చర్మానికి అప్లై చేసుకోవాలంటున్నారు. పొడిబారి నిర్జీవంగా మారిపోయిన చర్మానికి క్రీమ్ లేదా లోషన్ రాసుకోవడం వల్ల అది తేమను సంతరించుకోవడంతో పాటు పునరుత్తేజితం అవుతుంది. బాడీ లోషన్ చర్మంపై ఉన్న మచ్చల్ని క్రమంగా తగ్గించడానికీ ఉపయోగపడుతుంది. అలాగే బాడీ లోషన్ వెదజల్లే పరిమళాలు మానసిక ప్రశాంతతనూ అందిస్తాయి.

## కొంప ముంచుతున్న వేడి నీటి స్నానం

ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ తప్పకుండా స్నానం చేయాలి. అయితే స్నానం చేసేందుకు కొందరు చల్లటి లేదా గోరువెచ్చని నీటితో స్నానం చేస్తారు. మరికొందరు శీతాకాలంలోనే కాదు వేసవిలో కూడా వేడి నీటితో స్నానం చేస్తుంటారు. వేడి నీటితో స్నానం చేయడం వల్ల శరీరం విశ్రాంతి పొందుతుంది ప్రతిరోజూ స్నానం చేయడం వల్ల శరీరం పరిశుభ్రంగా ఉంటుంది. ఆరోగ్యంగా ఉండటానికి ఇది చాలా మంచి అలవాటు. కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ తప్పకుండా స్నానం చేయాలి. అయితే స్నానం చేసేందుకు కొందరు చల్లటి లేదా గోరువెచ్చని నీటితో స్నానం చేస్తారు. మరికొందరు శీతాకాలంలోనే కాదు వేసవిలో కూడా వేడి నీటితో స్నానం చేస్తుంటారు. వేడి నీటితో స్నానం చేయడం వల్ల శరీరం విశ్రాంతి పొందుతుంది. కండరాల ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుంది. కానీ నిపుణులు.. అధిక వేడి నీటితో స్నానం చేయడం అంత మంచిది కాదని అంటున్నారు. ఇది చర్మం, జుట్టు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. వేడి నీటి స్నానం చర్మంలోని సహజ తేమ, రక్షిత నూనెలను కోల్పోయేలా చేస్తుంది. ఇది చర్మాన్ని పొడిబారి, దురద, చికాకు వంటి సమస్యలను కలిగిస్తుంది. వేడి నీళ్లు చర్మానికి మాత్రమే కాకుండా జుట్టు, తలకు కూడా హానికరం. ఇది తల నుంచి సహజ నూనెలను తొలగిస్తుంది. ఇది జుట్టు పొడిబారడానికి కారణమవుతుంది. చుండ్రు సమస్యను తీవ్రతరం చేస్తుంది. ఇది జుట్టు కుదుళ్లను కూడా దెబ్బతీస్తుంది. జుట్టు రాలే సమస్యను పెంచుతుంది. వేడి నీటిలో స్నానం చేయడం వల్ల శరీరంలోని రక్త నాళాలు వ్యాకోచిస్తాయి. దీనివల్ల రక్తపోటు అకస్మాత్తుగా పడిపోతుంది. తల తిరుగుతుంది. అలసట వస్తుంది. వేడి నీటి ఆవిరితో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండటం వల్ల ఇది కళ్ళ సహజ తేమను తగ్గిస్తుంది. దీనివల్ల అవి ఎర్రగా, దురదగా మారుతాయి.ఉష్ణోగ్రత అసమతుల్యతవేడి నీటి అలవాట్లు శరీరం దాని సహజ ఉష్ణోగ్రతను కాపాడుకునే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయి. ఇది చల్లని వాతావరణాన్ని తట్టుకునే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. కాబట్టి ఎల్లప్పుడూ స్నానానికి గోరు వెచ్చని నీటిని వాడటం మంచిది.



## ఆ మచ్చలు.. పోవాలంటే..!



సౌందర్య పోషణలో భాగంగా హెయిర్ డైలు వేసుకోవడం సహజం. అయితే కొన్ని సందర్భాల్లో కొన్ని రకాల రంగులు చర్మానికి అంటుకొని అక్కడ మచ్చలు పడతాయి. వీటిని తొలగించడంలో కొన్ని ఇంటి చిట్కాలు సమర్థంగా పనిచేస్తాయంటున్నారు సౌందర్య నిపుణులు. వినెగర్‌లో ముంచిన కాటన్ బాల్‌తో మచ్చలు పడిన చోట రుద్దడం వల్ల అవి పోయే అవకాశం ఉంటుంది అంటున్నారు నిపుణులు. ఒక చిన్న నిమ్మ చెక్కను తీసుకొని మచ్చ పడిన చోట నెమ్మదిగా రుద్దాలి. కాసేపయ్యాక గోరువెచ్చటి నీటితో శుభ్రం చేసుకోవాలి. బేబీ ఆయిల్‌తో పాటు కొన్ని ఎసెన్షియల్ నూనెలు కూడా డై మచ్చలను తొలగించడంలో సహాయపడతాయి అంటున్నారు నిపుణులు. కొన్ని చుక్కల నూనెను తీసుకొని దాన్ని మచ్చపై అప్లై చేసి చేతి మునివేళ్లతో రుద్దాలి. కాసేపటి తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేస్తే ఫలితం ఉంటుంది.

## జిడ్డుకు చెక్ పెట్టాలంటే..!

ఏ కాలమైనా జిడ్డు చర్మంతో బాధపడే అమ్మాయిలు చాలామందే ఉంటారు. అయితే ఈ చర్మతత్వం మొటిమలు, మచ్చలకు కారణమవుతుంది. అందుకే కొన్ని ఇంటి చిట్కాలతో ఈ సమస్యను దూరం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. పాలను ముఖానికి అప్లై చేసుకొని పావుగంటయ్యాక కడిగేసుకోవాలి. తద్వారా చర్మంపై జిడ్డుదనం తొలగుతుందట. జిడ్డుకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తి కూడా అదుపులోకొస్తుందట. తేనెతోనూ ముఖంపై జిడ్డుదనాన్ని తొలగించచ్చు. ఇందుకోసం తేనెను ముఖానికి పూతలా వేసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. నిమ్మరసంతో తయారుచేసిన ఐస్‌క్యూబ్‌తో ముఖాన్ని రుద్దుకున్నా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. గుడ్డులోని తెల్లసొన, ద్రాక్షరసం, నిమ్మరసం.. ఈ మూడింటినీ కొద్ది మొత్తాల్లో తీసుకొని మిశ్రమంగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పూసుకొని పావుగంట తర్వాత కడిగేసుకోవాలి. నిమ్మరసం సహజసిద్ధమైన క్లెన్సర్‌గా పనిచేస్తుంది, గుడ్డులోని తెల్లసొన చర్మం బిగుతుగా మారడానికి, ద్రాక్షరసం చర్మం మృదువుగా మారడానికి ఉపకరిస్తాయట. సాధారణంగా ఆయిలీ స్కిన్ ఉన్న వారు ఎక్కువసార్లు ముఖం కడుక్కుంటూ ఉంటారు. ఇది మంచిది కాదు. ఎందుకంటే ఈ క్రమంలో పదే పదే సోప్ లేదా ఫేస్‌వాష్ వాడితే.. వాటిలో ఉండే రసాయనాలు చర్మాన్ని పొడిబారేలా చేస్తాయి. కాబట్టి సాధారణ నీటితో రోజుకు రెండు లేదా మూడు సార్లు ముఖం శుభ్రం చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.



## ఉంగరాల జుట్టు.. సంరక్షణ ఇలా!

జుట్టు సిల్కీగా ఉన్న వారికి కర్లీగా ఉంటే బాగుంటుందనిపిస్తుంది.. అదే కర్లీ హెయిర్ ఉన్న వాళ్లేమో 'ఈ చింపిరి జుట్టు నా వల్ల కాదు బాబోయ్..' అంటూ సిల్కీ జుట్టును కోరుకుంటారు. నిజానికి ఎవరి జుట్టు తత్వం వారికి నచ్చదు.. అయితే ఉంగరాల జుట్టు సాధారణంగానే పొడిగా ఉంటుంది.. దాంతో నిర్జీవంగా కనిపిస్తుంది.. మెయింటెయిన్ చేయడం కూడా కొందరికి కష్టంగా అనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు కొన్ని సింపుల్ చిట్కాలు పాటిస్తే కర్లీ హెయిర్‌నూ అందంగా కనిపించేలా చేయచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..! కొంతమందికి రోజూ తలస్నానం చేయడం అలవాటు. కర్లీ హెయిర్ ఉన్న వారూ కొందరు ఇలాగే చేస్తుంటారు. దీనివల్ల జుట్టు మరింత పొడిబారుతుందంటున్నారు నిపుణులు. కాబట్టి, జుట్టు తత్వాన్ని బట్టి వారానికి రెండు నుంచి మూడుసార్లు మాత్రమే తలస్నానం చేయాలంటున్నారు. అది కూడా గాఢత తక్కువగా ఉండే షాంపూని నీళ్లలో కలుపుకొని చేయడం మంచిదని చెబుతున్నారు. తలస్నానం తర్వాత నాణ్యమైన కండిషనర్‌ను రాయడం మర్చిపోవద్దు. ఇది కేశాలు పొడిబారిపోకుండా చేస్తుంది. అలాగే తలస్నానానికి వేడి నీళ్లు కాకుండా గోరువెచ్చటి లేదంటే చల్లటి నీళ్లు ఉపయోగించడం మంచిదట. కర్లీ హెయిర్ సంరక్షణ కోసం వారానికి మూడుసార్లు నూనె పెట్టుకోమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొబ్బరి నూనెను కుదుళ్లు, వెంట్రుకలకు అప్లై చేసి కాసేపు మర్దన చేయాలి. ఇలా రాత్రుళ్లు నూనె పెట్టుకొని మరుసటి రోజు ఉదయాన్నే తలస్నానం చేస్తే జిడ్డుగా కూడా అనిపించదని చెబుతున్నారు. ఒకవేళ ఇలా నూనె పెట్టుకున్న మరుసటి రోజు తలస్నానం చేయకపోతే.. జెల్ ఆధారిత కండిషనర్‌ని కొద్దిగా తీసుకొని జుట్టుకు పట్టించాలి. ఇలా చేయడం ద్వారా నూనె వల్ల జుట్టు జిడ్డుగా అనిపించకుండా జాగ్రత్తపడచ్చు. తడిగా ఉన్న జుట్టును దువ్వడం, టవల్‌తో గట్టిగా రుద్దుతూ తుడవడం.. వంటివి అస్సలు చేయకూడదు. ఎందుకంటే ఇవి జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. మెత్తటి కాటన్ క్లాత్‌తో జుట్టును పొడిగా తుడుచుకొని..



ఆరిన తర్వాత చెక్క దువ్వెనతో చిక్కు తీసుకోవడం మంచిదట. తడిగా ఉన్న కర్లీ హెయిర్‌ను బిగుతుగా జడ వేసుకోవడం లేదంటే ముడేయడం.. వంటివి చేస్తే జుట్టు చివర్లు చిట్లిపోయే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి జుట్టును ముడేసే ముందు సహజసిద్ధంగా ఆరనివ్వడం ఉత్తమం. షియా బటర్, నువ్వుల నూనె.. వంటివి కర్లీ హెయిర్ సంరక్షణకు చక్కగా ఉపయోగపడతాయట. ఉంగరాల జుట్టు పొడిబారకుండా ఇంట్లోనే తయారుచేసుకునే హెయిర్ స్ప్రే కూడా చక్కగా పనిచేస్తుంది.

## పిత్త దోషాలకు పవర్‌ఫుల్ రెమిడి

వాములో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు దాగున్నాయి.. ఇది వాస్తవానికి మన వంటింటిలో సర్వసాధారణంగా కనిపించే ఒక మసాలా దినుసు.. వాము, అనేక ఆరోగ్య ప్రయోజనాలకు నిలయం. దీనిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో జరిగే మార్పులు ఆశ్చర్యకరంగా ఉంటాయి. వాములో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు దాగున్నాయి.. ఇది వాస్తవానికి మన వంటింటిలో సర్వసాధారణంగా కనిపించే ఒక మసాలా దినుసు.. వాము, అనేక



ఆరోగ్య ప్రయోజనాలకు నిలయం. దీనిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో జరిగే మార్పులు ఆశ్చర్యకరంగా ఉంటాయి. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం.. వాము "వాతపిత నాశకారి". అంటే ఇది శరీరంలోని వాత, పిత్త దోషాలను సమతుల్యం చేస్తుంది. వాతం అంటే గ్యాస్ సమస్యలు, పిత్తం అంటే ఎసిడిటీ.. ఈ రెండు సమస్యలను వాము సమర్థవంతంగా తగ్గించగలదు. ఈ సమస్యలు ఉన్నవారు వాము నీటిని తీసుకోవడం ఉత్తమం.. ఇది.. జీర్ణక్రియను మెరుగుపరచడం, గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తాగితే జలుబు, దగ్గు, బరువు తగ్గడం, రోగనిరోధక శక్తి పెంచడంలో సహాయపడుతుంది. ఇది మెరుగైన జీవక్రియ, గుండె ఆరోగ్యం, డెటాక్సిఫికేషన్‌కు కూడా దోహదపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.శరీరంలో వాతం (గ్యాస్) అధికమైనప్పుడు, అది కడుపులో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఈ గ్యాస్ శరీరంలోని బలహీనమైన అవయవాలపై ప్రభావం చూపుతుంది, నొప్పిని కలిగిస్తుంది. ముఖ్యంగా, దెబ్బతిన్న లేదా నొప్పి ఉన్న భాగాలలో గ్యాస్ పేరుకుపోయి నొప్పిని తీవ్రతరం చేస్తుంది. వాము గ్యాస్‌ను తగ్గించడం ద్వారా ఈ రకమైన నొప్పుల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఎసిడిటీ (పిత్త దోషం) కూడా అనేక ఆరోగ్య సమస్యలకు మూలం. గొంతులో మంట, కడుపు నొప్పి, అజీర్ణం, నులిపురుగులు, మధుమేహం, అధిక రక్తపోటు వంటి 80% అనారోగ్యాలు ఎసిడిటీతో ముడిపడి ఉన్నాయని ఆయుర్వేదం చెబుతుంది. వాము ఎసిడిటీని తగ్గించడం ద్వారా ఈ సమస్యలన్నింటినీ నియంత్రించడంలో సహాయపడుతుంది. అసిడిటీ తగ్గినప్పుడు, హార్ట్ ఎటాక్, అధిక రక్తపోటు వంటి తీవ్రమైన సమస్యల ప్రమాదం కూడా తగ్గుతుంది. వామును నీటిలో, పాలలో, కొద్దిగా ఉప్పుతో కలిపి, కూరలలో, మజ్జిగలో ? ఇలా అనేక విధాలుగా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. అయితే, అత్యంత ప్రభావవంతమైన పద్ధతి రాత్రిపూట వాము నీటిని తయారుచేసి ఉదయాన్నే తాగడం.. ఒక గ్లాసు నీటిలో ఒక టేబుల్ స్పూన్ వాము వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే నిద్రలేవగానే, బ్రష్ చేయకుండానే, ఆ నీటిని తాగి, నానబెట్టిన వాము గింజలను నమిలి మింగాలి. బరువు తగ్గుదల: ఈ పద్ధతిని క్రమం తప్పకుండా పాటిస్తే, అనవసరమైన పొట్ట కొవ్వు (బెల్లీ ఫ్యాట్), బరువు తగ్గుతుంది. వాము ఒక సమర్థవంతమైన కొవ్వు కరిగించే ఏజెంట్‌గా పనిచేస్తుంది.జీర్ణ సమస్యలు: గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలకు వాము దివ్యౌషధం. కడుపు నొప్పికి, రాత్రి నానబెట్టిన వాము నీటిని కొద్దిగా వేడి చేసి, చిటికెడు నల్ల ఉప్పు కలిపి తాగడం ఉపశమనాన్ని ఇస్తుంది.మధుమేహ నియంత్రణ: ఉదయాన్నే వాము నీటిని గోరువెచ్చగా తాగడం వల్ల మధుమేహం నియంత్రణలో ఉంటుంది.శిశువులకు జీర్ణక్రియ: తల్లిపాలు సరిపోనప్పుడు శిశువులకు ఆవు లేదా గేదెపాలు ఇస్తారు. ఈ పాలను జీర్ణం చేసుకోవడానికి వాము చాలా సహాయపడుతుంది. వామును ఒక సన్నని వస్త్రంలో చుట్టి, పాలలో వేసి మరిగించి, ఆ పాలను వడపోసి పసిపిల్లలకు పల్చగా ఇవ్వడం వల్ల గ్యాస్ సమస్యలు లేకుండా పాలు సులభంగా జీర్ణం అవుతాయి. నులిపురుగులు: వాములోని వగరు, చేదు గుణాలు కడుపులోని నులిపురుగులను, హానికరమైన సూక్ష్మక్రిములను నాశనం చేస్తాయి. కడుపు నొప్పి వచ్చినప్పుడు, వేడి అన్నంలో కొద్దిగా నూనె, రెండు స్పూన్ల వాము కలిపి తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడి, కడుపు నొప్పి తగ్గుతుంది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే.. ఏదైనా సమస్యలుంటే ఆరోగ్య నిపుణులను సంప్రదించడం ఉత్తమం.

## కొబ్బరి నీళ్లు..
### తాగేముందు ఈ నిజాలు తెలుసుకోండి

వేసవి తాపం నుండి ఉపశమనం పొందడానికి మనందరికీ గుర్తొచ్చే మొదటి ఆప్షన్ కొబ్బరి నీళ్లు. అయితే అమృతం లాంటి ఈ సహజ పానీయం అందరికీ ఆరోగ్యకరం కాదన్న విషయం కు తెలుసా? ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొబ్బరి నీళ్లు తాగడం వల్ల కొంతమందికి లేనిపోని ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఎండలు ముదురుతున్న వేళ డీహైడ్రేషన్‌ను నివారించడానికి మనందరికీ గుర్తొచ్చే మొదటి డ్రింక్ కొబ్బరి నీళ్లు. ప్రకృతి ప్రసాదించిన ఈ సహజ పానీయం శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఆరోగ్యం కోసం ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొబ్బరి నీళ్లు తాగే అలవాటు ఉన్నవారు కొన్ని జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కొబ్బరి నీళ్లలో పొటాషియం, మెగ్నీషియం, సోడియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా జీవక్రియను మెరుగుపరుస్తాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక అద్భుతమైన డీటాక్స్ డ్రింక్. ఇందులో కేలరీలు తక్కువగా ఉండటం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. కొబ్బరి నీళ్లు అందరికీ మేలు చేస్తాయనుకోవడం పొరపాటని కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని తీసుకునేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొబ్బరి నీళ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును మరింత తగ్గించే అవకాశం ఉంది. కాబట్టి, లో-బీపీ ఉన్నవారు ఖాళీ కడుపుతో వీటిని తాగితే తలతిరుగుడు లేదా బలహీనత వంటి సమస్యలు ఎదుర్కోవచ్చు.కొబ్బరి నీళ్లలో సహజ చక్కెరలు ఉంటాయి. ఖాళీ కడుపుతో తాగినప్పుడు శరీరం వీటిని వేగంగా గ్రహిస్తుంది, దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. షుగర్ ఉన్నవారు డాక్టర్ సలహా మేరకే వీటిని తీసుకోవాలి.కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారికి కొబ్బరి నీళ్లలోని అదనపు పొటాషియం హానికరం కావచ్చు. పొటాషియం స్థాయిలు పెరిగితే కిడ్నీలపై భారం పడుతుంది.జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉన్నవారు ఖాళీ కడుపుతో కొబ్బరి నీళ్లు తాగితే గ్యాస్, కడుపు నొప్పి లేదా విరేచనాలు వంటి సమస్యలు రావచ్చు. డాక్టర్ రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కొబ్బరి నీళ్లను ఎప్పుడూ తాజాగా ఉన్నప్పుడే తాగాలి. మరీ చల్లగా ఉన్నవి తీసుకోకపోవడమే మంచిది. రోజుకు ఒక గ్లాసు కొబ్బరి నీళ్లు సరిపోతాయి. ఏదైనా అనారోగ్య సమస్యతో మందులు వాడుతున్న వారు, తమ ఆహారంలో కొబ్బరి నీళ్లను చేర్చుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.



## ఉదయాన్నే పెరుగులో దీన్ని కలిపి తింటే ఆ సమస్యలన్నీ చిటికెలో మాయం



నేటి ఉరుకుల పరుగుల జీవితం, మారిన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గడం వల్ల వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు కేవలం శారీరక ఇబ్బందినే కాకుండా రోజంతా నీరసంగా, చిరాకుగా ఉండేలా చేస్తున్నాయి. అయితే వీటన్నింటికీ మన వంటింట్లోనే ఒక అద్భుతమైన పరిష్కారం ఉంది. పెరుగు చేసే మేలు: పెరుగు ఒక సహజ సిద్ధమైన ప్రోబయోటిక్. ఇందులో ఉండే మంచి బ్యాక్టీరియా ప్రేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది జీర్ణవ్యవస్థను బలపరిచి, ఆహారం త్వరగా అరిగేలా చేస్తుంది. ప్రేగులలో మంచి బ్యాక్టీరియా సంఖ్యను పెంచడం ద్వారా మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. కేవలం ఈ మిశ్రమమే కాకుండా రోజుకు 8-10 గ్లాసుల నీరు త్రాగడం, ఫైబర్ అధికంగా ఉండే పండ్లు, ఆకుకూరలు తీసుకోవడం, ప్రతిరోజూ 20-30 నిమిషాల నడక అలవాటు చేసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటుంది. బెల్లం - సహజ నిర్విషీకరణి: బెల్లం కేవలం తీపి పదార్థమే కాదు, ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్లను సక్రియం చేసి, జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. పేగులను శుభ్రపరిచి, మలాన్ని మృదువుగా మార్చడం ద్వారా ఉదయం కడుపు సాఫీగా అయ్యేలా చేస్తుంది. ఈ రెండింటిని కలిపి క్రమం తప్పకుండా 5-7 రోజుల పాటు ఈ మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. శరీరంలోని, కడుపులోని వ్యర్థాలను సహజంగా బయటకు పంపుతుంది. కడుపు శుభ్రంగా ఉంటే, ఆ ప్రభావం చర్మంపై కనిపిస్తుంది. మొటిమలు, మచ్చలు తగ్గి ముఖం కాంతివంతంగా మారుతుంది. పెరుగులోని ప్రోబయోటిక్స్ శరీర రోగనిరోధక శక్తిని పటిష్టం చేస్తాయి. ఎలా తీసుకోవాలి?: ఒక గిన్నె తాజా పెరుగు తీసుకుని, అందులో 1-2 టీస్పూన్ల తురిమిన బెల్లాన్ని కలపాలి. దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో లేదా రాత్రి భోజనం తర్వాత తీసుకోవచ్చు. అయితే షుగర్ ఉన్నవారు బెల్లం పరిమాణంపై జాగ్రత్త వహించాలి. రాత్రిపూట పెరుగు తీసుకునేటప్పుడు జలుబు చేయకుండా జాగ్రత్త పడాలి. తీవ్రమైన విరేచనాలు ఉన్నప్పుడు పెరుగు వినియోగాన్ని తగ్గించాలి.



## 2 రోజులుగా పతనం.. మళ్లీ తగ్గిన బంగారం ధర

పసిడి ప్రియులకు అదిరే శుభవార్త. అమెరికా– ఇరాన్ యుద్ధం వేళ బంగారం ధరలు భారీగా పెరుగుతాయన్న అంచనాలను తలకిందులు చేస్తూ దేశీయ మార్కెట్ల పసిడి ధరలు వరుసగా రెండో రోజూ తగ్గాయి. గల్ఫ్ దేశాలపైన ఇరాన్ మిసైల్స్ దాడి చేస్తోంది. అమెరికా భీకర దాడులు ఉంటాయని ప్రకటించింది. దీంతో సురక్షితమైన పెట్టుబడి మార్గంగా బంగారాన్ని ఎంచుకుంటారు. గత రెండు రోజుల వరకు ఇదే జరిగినా ఇప్పుడు చాలా మంది ఇన్వెస్టర్లు ప్రాఫిట్ బుకింగ్స్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆల్ మ్ హై స్థాయి నుంచి బంగారం ధరలు పతనమవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 5400 డాలర్ల గరిష్టాన్ని తాకి ఆ తర్వాత వెనక్కి తగ్గుతోంది. ఇక హైదరాబాద్ మార్కెట్లో పసిడి ధరలు ఈ రెండు రోజుల్లోనే తులంపై ఏకంగా రూ.3000 వరకు తగ్గాయి.




## అలీబాబా క్వేన్ ఎఐ విభాగం అధిపతి రాజీనామా

చైనా టెక్ దిగ్గజం అలీబాబా గ్రూప్ కు చెందిన క్వేన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం అధిపతి లిన్




జున్యాంగ్ బుధవారం తన పదవికి రాజీనామా చేశారు. ''బై నా ప్రియమైన క్వేన్,'' అని ఆయన సోషల్ డియా వేదిక ఎక్స్ లో సంక్షిప్తంగా పోస్టు చేశారు. అయితే ఆయన కారణాలను వెల్లడించలేదు. ఈ ఏడాది క్వేన్ విభాగాన్ని వీడిన మూడవ సీనియర్ అధికారి లిన్. క్వేన్ పోస్ ్ర నింగ్ విభాగానికి నాయకత్వం వహించిన యు బోవెన్ కూడా రాజీనామా చేసినట్లు చైనీస్ డియా సంస్థ లేట్‌పోస్ట్ తెలిపింది.జనవరిలో కోడింగ్ పరిశోధన శాస్త్రవేత్త హుయ్ బిన్యువాన్ నిష్క్రమించారు. నిష్క్రమణలపై స్పందించేందుకు అలీబాబా అధికారులు స్పందించలేదు. ఇదే సమయంలో హాంకాంగ్ మార్కెట్‌లో అలీబాబా షేర్లు 2.8% తగ్గి ముగిశాయి. మధ్యాహ్న ట్రేడింగ్‌లో 4% వరకు పతనమయ్యాయి. ఇటీవల క్వేన్ నవీకరించిన ఉత్పత్తులను విడుదల చేసిన రెండు రోజులకే ఈ రాజీనామా చోటుచేసుకుంది. క్వేన్ మొబైల్ యాప్ నెలవారీ క్రియాశీల వినియోగదారులు జనవరిలో 31.05 మిలియన్ల నుంచి ఫిబ్రవరిలో 203 మిలియన్లకు పెరిగినట్లు ఎఐసిపిబి వెల్లడించింది. ప్రస్తుతం ఇది ఓపెన్ ఎఐ యొక్క 'చాట్ బాట్' మరియు బైట్ డాన్స్ డౌబావో యాప్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా మూడవ స్థానంలో ఉంది. 2023 నుంచి అలీబాబా 400కు పైగా ఓపెన్ సోర్స్ 'క్వేన్' మోడళ్లను విడుదల చేసింది. ఈ మోడళ్లు ఇప్పటివరకు ఒక బిలియన్ సార్లు డౌన్‌లోడ్ చేయబడ్డాయని సంస్థ పేర్కొంది.

## చాట్‌జిపిటికి పెంటాగన్‌తో ఒప్పందం దెబ్బ




అమెరికా రక్షణ శాఖ (పెంటాగన్)తో ఓపెన్ ఎఐ కుదుర్చుకున్న వివాదాస్పద ఒప్పందంపై యూజర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రత్యర్థి సంస్థ ఆంత్రోపిక్ తమ ఎఐ సాంకేతికతను సామూహిక నిఘాకు లేదా అటానమస్ ఆయుధాలకు ఉపయోగించకూడదని నిబంధన విధించడంతో పెంటాగన్ ఆ సంస్థను పక్కన పెట్టింది. ఆ వెంటనే చాట్‌జిపిటి మాతృసంస్థ ఓపెన్ ఎఐ రంగంలోకి దిగి ఈ ఒప్పందాన్ని సొంతం చేసుకోవడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీని ఫలితంగా అమెరికాలో చాట్‌జిపిటి యాప్ తొలగింపులు (అన్‌ఇన్‌స్టాల్) ఒక్కసారిగా 295 శాతం పెరగగా, వన్‌స్టార్ రేటింగ్‌లు 775 శాతం పెరిగాయి. ఎఐ సాంకేతికతను అమెరికన్లపై నిఘా పెట్టడానికి, యుద్ధాల్లో ఉపయోగించడానికి ఓపెన్ ఎఐ అంగీకరించడంతో నిరసన వ్యక్తం అవుతోంది. రక్షణ ఒప్పందాలకు దూరంగా ఉంటామని ప్రకటించిన ప్రత్యర్థి సంస్థ ఆంత్రోపిక్‌కి చెందిన క్లాడ్ యాప్ డౌన్‌లోడ్లు 88 శాతం పెరిగి, అమెరికా యాప్ స్టోర్‌లో నంబర్ వన్ స్థానానికి చేరుకుంది.ఈ వివాదంపై ఓపెన్ ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మాన్ స్పందిస్తూ.. పెంటాగన్ ఒప్పందం జరిగిన తీరు అస్తవ్యస్తంగా ఉందని అంగీకరించారు. ఆంత్రోపిక్‌తో పెంటాగన్‌కు విభేదాలు వచ్చిన వెంటనే ఈ ఒప్పందం చేసుకోవడం వల్ల యూజర్లకు తప్పుడు సంకేతాలు వెళ్లాయన్నారు. తమ ఎఐ సాంకేతికతను అమెరికన్లపై నిఘా పెట్టడానికి లేదా అటానమస్ ఆయుధాల తయారీకి ఉపయోగించకూడదనే నిబంధనలను స్పష్టం చేసినాకే తాము రక్షణ శాఖతో కలిసి పనిచేస్తున్నామని ఆయన వివరించారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కేంద్రం స్పష్టత

పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ.. భారత్ లో చమురు నిల్వలపై ఆందోళన వ్యక్తమవుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఈ యుద్ధం సుమారు నెలరోజులపాటు కొనసాగవచ్చని చెప్పడంతో.. చమురు నిల్వలపై ఆందోళన మరింత పెరిగింది. ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న పెట్రోల్, డీజిల్ నిల్వలు అయిపోతే ధరలు గణనీయంగా పెరుగుతాయన్న ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ.. ధరల పెంపుపై కేంద్రప్రభుత్వ వర్గాలు క్లారిటీ ఇచ్చాయి. చమురు, గ్యాస్ నిల్వలపై కీలక ప్రకటన చేశాయి. పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే పెంచే ఆలోచన లేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశంలో చమురు నిల్వలు 45 రోజులకు సరిపడా ఉన్నాయని, చమురు దిగుమతి కోసం ప్రత్యామ్నాయాలు చూస్తున్నామని కేంద్రవర్గాలు తెలిపాయి. ముఖ్యంగా ఎల్ఎన్ జీ, ఎల్ పీజీ దిగుమతుల కోసం ప్రత్యామ్నాయాలు చూస్తున్నట్లు వెల్లడించాయి. ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా చేస్తున్న యుద్ధం నేపథ్యంలో హార్ముజ్ జలసంధి మూతపడిన విషయం తెలిసిందే. దీంతో వేలాది చమురు షిప్పులు సముద్రంలోనే నిలిచిపోయాయి. హార్ముజ్ జలసంధి సపంలో వేలాది చమురు నౌకలు ట్రాఫిక్ జామ్ లో చిక్కుకున్నాయి. ఇవన్నీ ఎగుమతి కావాలంటే యుద్ధం ఆగాలి. అందుకు కనీసం 40 రోజులు సమయం పడుతుందని అంచనా. అక్కడి నుంచి చమురు రాకపోతే మన దగ్గరి నిల్వలు అయిపోతే ధరలు పెరుగుతాయన్న ఆందోళ



నతో వాహనదారులు పెట్రోల్ బంకులకు క్యూ కడుతున్నారు. మిడిల్ ఈస్ట్ కంట్రీస్ లో నెలకొన్ని ఉద్రిక్తతల నేపథ్యంలో మనవద్ద పెట్రోల్ ధరలు పెరుగుతాయన్న వార్తల నేపథ్యంలో వాహనదారులు పెట్రోల్ బంకులకు క్యూ కట్టారు. హైదరాబాద్ లో వాహనదారులు వాహనాల్లోనే కాక.. బాటిల్స్ లోనూ పెట్రోల్ ఫిల్ చేయించుకుంటున్న దృశ్యాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## ఫిబ్రవరిలో రూ.1.83 లక్షల కోట్లకు చేరిన స్థూల జీఎస్‌టీ వసూళ్లు




జీఎస్‌టీ వసూళ్లు ఫిబ్రవరి నెలలో భారీగా నమోదయ్యాయి. 2026 ఫిబ్రవరి నెలకు గాను రూ.1.83 లక్షల కోట్ల స్థూల జీఎస్‌టీ వసూలైనట్లు కేంద్రం ఆదివారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. అంతకుముందు నెలతో పోలిస్తే ఇది 8.1 శాతం అధికం కావడం విశేషం.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26)లో ఫిబ్రవరి 28 నాటికి మొత్తం స్థూల జీఎస్‌టీ ఆదాయం రూ.20.27 లక్షల కోట్లకు చేరింది. వార్షిక ప్రాతిపదికన చూస్తే ఇది 8.3 శాతం వృద్ధిని సూచిస్తోంది. ఇక ఫిబ్రవరిలో రూ.22,595 కోట్ల రీఫండ్లు చెల్లించారు. రీఫండ్లు సర్దుబాటు చేసిన తర్వాత నికర జీఎస్‌టీ ఆదాయం రూ.1.61 లక్షల కోట్లుగా నమోదైంది.దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన ఆదాయం 5.3 శాతం వృద్ధితో రూ.1.36 లక్షల కోట్లుగా ఉండగా.. దిగుమతుల ద్వారా వచ్చిన రాబడిలో మాత్రం 17.2 శాతం భారీ వృద్ధి కనిపించింది. దిగుమతుల ద్వారా రూ.47,837 కోట్లు సమకూరాయి. అయితే, సెస్ వసూళ్లు మాత్రం ఆందోళనకరంగా తగ్గాయి. గతేడాది ఫిబ్రవరిలో రూ.13,481 కోట్లుగా ఉన్న నికర సెస్.ఈసారి రూ.5,063 కోట్లకు పడిపోయింది.రాష్ట్రాల వారీగా చూస్తే మిశ్రమ ఫలితాలు కనిపించాయి. పారిశ్రామిక రాష్ట్రాల్లో వృద్ధి నమోదు కాగా, వనరుల ఆధారిత రాష్ట్రాల్లో వసూళ్లు తగ్గాయి. మహారాష్ట్ర రూ.10,286 కోట్ల వసూళ్లతో దేశంలోనే అగ్రస్థానంలో నిలవగా.. కర్ణాటక, గుజరాత్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్, బీహార్ వంటి రాష్ట్రాల్లో సానుకూల వృద్ధి నమోదు కాగా.. పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఝార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో ఆదాయం తగ్గింది.జీఎస్‌టీ 2.0 తర్వాత వసూళ్లు స్థిరంగా పెరుగుతున్నాయని, ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ బలంగా ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. దిగుమతుల రాబడి పెరగడం అంతర్జాతీయ వాణిజ్య కార్యకలాపాల జోరును సూచిస్తోందని పేర్కొన్నారు.

## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



పశ్చిమాసియాలో బాంబుల వర్షం కురుస్తోంది. మరోవైపు ప్రపంచ ఇంధన సరఫరాకు జీవనాడి అయిన హర్మూజ్ జలసంధిని ఏ నౌక దాటాలని చూసినా నిప్పుపెడతామని ఇరాన్ చేసిన హెచ్చరికలతో చమురు ధరలు పెరుగుతున్నాయి. ఈ అంతర్జాతీయ పరిణామాలు రానున్న రోజుల్లో దేశీయంగా ఎలాంటి ప్రభావం చూపుతాయో తెలియని అనిశ్చితి మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీస్తోంది. దీంతో బుధవారం దేశీయ మార్కెట్లు భారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 1,700 పాయింట్ల మేర క్షీణించింది. నిఫ్టీ 24,400 దిగువన కదలాడుతోంది. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 1,670 పాయింట్ల మేర పతనమై 78,565 వద్ద ఉంది. నిఫ్టీ 513 పాయింట్లు కోల్పోయి 24,351 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ సూచీలో ఇన్ఫోసిస్, కోల్ ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టీసీఎస్, ఓఎన్‌జీసీ షేర్లు లాభాల్లో ఉండగా.. లార్సెన్, టాటా స్టీల్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, శ్రీరామ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాల్లో కదలాడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు కూడా భారీ నష్టాల్లో ఉన్నాయి. మంగళవారం అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగియగా.. నేటి ట్రేడింగ్‌లో ఆసియా మార్కెట్లు కూడా అదే బాటలో ఉన్నాయి. దక్షిణ కొరియా కొస్పి 12 శాతం మేర పడిపోయింది. దాంతో ట్రేడింగ్‌ను నిలిపివేయాల్సిన పరిస్థితి తలెత్తింది. కాగా.. భారత్ చమురు అవసరాల్లో 85 శాతం దిగుమతుల వల్లే తీరుతున్నాయి. ఇప్పటికే పశ్చిమాసియాలో ఘర్షణలు మొదలై ఐదు రోజులు అవుతుండగా.. ఇంకా ఎన్ని రోజులు కొనసాగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. యుద్ధం తీవ్రమవుతుండటంతో ముడిచమురు ధరలు పెరుగుతున్నాయి. ఇవన్నీ మదుపర్లను అనిశ్చితిలోకి నెట్టేస్తున్నాయి. భారత్‌లో ద్రవ్యోల్బణం, ఆర్థికవృద్ధిపై ఈ ప్రభావం గురించి ఆందోళనలు నెలకొన్నాయి. యుద్ధం ముదురుతూ ఉంటే.. వాణిజ్యలోటు పెరుగుతుందని, రూపాయి బలహీనపడుతుందని, కార్పొరేట్ ఆదాయాలపై ఒత్తిడి ఉంటుందని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్‌లో చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్స్ స్ట్రాటజిస్ట్ వీకే విజయ్ కుమార్ అంచనా వేశారు. ట్రేడింగ్ ప్రారంభంలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీలో లార్సెన్ అండ్ టర్బో స్టాక్ 7 శాతం మేర కుంగింది. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ 3.5 శాతం క్షీణించింది. వార్ ఎఫెక్ట్‌తో అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి క్షీణించి, జీవనకాల కనిష్ఠాలకు పడిపోయింది. నేటి సెషన్‌లో 69 పైసలు కోల్పోయి, ఏకంగా 92.18 మార్క్‌ను తాకింది.




## మా మధ్య రహస్య అస్త్రాలే లేవు



టీ20 ప్రపంచకప్‌లో వరుసగా మూడోసారి సెమీఫైనల్లో తలపడుతున్న భారత్, ఇంగ్లాండ్ మధ్య ఒకరిపై మరొకరు సంధించుకోడానికి రహస్య అస్త్రాలే లేవని సామ్ కరన్ అన్నాడు. ఇరువురి వ్యూహాలు రెండు జట్లకు సుపరిచితమేనని ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ తెలిపాడు. గురువారం వాంఖడే స్టేడియంలో జరిగే సెమీస్‌లో సత్తా చాటి ఫైనల్ చేరుకుంటామని కరన్ ధీమా వ్యక్తం చేశాడు. ''వాంఖడేలో మేం ఎన్నో మ్యాచ్‌లు ఆడాం. మైదానం కొలతలు, డ్రెస్సింగ్ రూమ్ అన్నీ మాకు తెలుసు. ఐపీఎల్ వల్ల భారత ఆటగాళ్లతో కలిసి చాలా క్రికెట్ ఆడాం. కాబట్టి ఒకరి బలాబలాల విషయంలో మరొకరికి దాపరికాలు లేవు. గత ఫిబ్రవరిలో ఇదే స్టేడియంలో అభిషేక్ మాపై 54 బంతుల్లోనే 135 పరుగులు చేశాడు. అతను మరోసారి అలాంటి ఇన్నింగ్స్ ఆడకూడదని కోరుకుంటున్నా. అభిషేక్ కోసం ప్రత్యేక ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నాం'' అని కరన్ చెప్పాడు.

## వరల్డ్ నం.1 ప్లేయర్‌కు షాకిచ్చిన లక్ష్యసేన్

ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీని భారత స్టార్ ప్లేయర్ లక్ష్య సేన్ ఘనంగా ఆరంభించాడు. తొలి రౌండ్‌లోనే ఏకంగా వరల్డ్ నం.1 ప్లేయర్ షి యు కి(చైనా)ను మట్టికరిపించాడు. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో సేన్ 23–21,19–21, 21–17 తేడాతో షి యు కిపై విజయం సాధించాడు. తొలి రౌండ్‌లోనే వరల్డ్ నం.1 ప్లేయర్‌ను ఎదుర్కొన్న



ప్పటికీ సేన్ ఏమాత్రం పట్టుదల కోల్పోలేదు. సేన్ అసాధారణ పోరాట పటిమ కనబరిచాడు. చైనా ప్లేయర్ గట్టిపోటీనే ఇచ్చాడు. గంటా 18 నిమిషాలపాటు సాగిన మ్యాచ్‌లో చివరికి విజయం సేన్‌నే వరించింది. దీంతో అతను రెండో రౌండ్‌కు చేరుకున్నాడు. ఇక ఉమెన్స్ సింగిల్స్‌లో భారత్‌కు నిరాశ ఫలితాలే వచ్చాయి. యువ క్రీడాకారిణులు ఉన్నతి హుడా, మాళవిక బాన్సోద్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారిపట్టారు. ఉన్నతి 12–21, 18–21 తేడాతో థాయిలాండ్‌కు చెందిన చోచువాంగ్ చేతిలో ఓడిపోగా.. బాన్సోద్ 11–21, 6–21తేడాతో చైనా క్రీడాకారిణి వై.ఎఫ్ చెన్ చేతిలో చిత్తయ్యింది. ఉమెన్స్ డబుల్స్‌లో గాయత్రి గోపిచంద్–ట్రీసా జాలీ కూడా నిరాశపరిచింది. తొలి రౌండ్‌లో ఈ భారత జంట 15–21 21–15, 18–21 తేడాతో జపాన్‌కు చెందిన సకురమోటో–హిరోటా చేతిలో పరాజయం పాలైంది. 57 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో గాయత్రి, ట్రీసా జాలీ విజయం కోసం గట్టిగానే శ్రమించినప్పటికీ ఫలితం దక్కలేదు. మిక్స్‌డ్ డబుల్స్‌లో మాత్రం ధ్రువ్ కపిల–తనీషా క్రాస్టో జోడీ విజయం సాధించింది. మలేసియాకు చెందిన హో పాంగ్ రాన్–చెంగ్ సు యిన్ ద్వయంపై 21–17, 21–19తో గెలిచి రెండో రౌండ్‌కు వెళ్లింది.

## టీ20 ప్రపంచకప్ 2026 సెస్‌కు సర్వం సిద్ధం




టీ20 ప్రపంచ కప్ 2026 నాకౌట్ మ్యాచ్‌లకు సర్వం సిద్ధమైంది. మార్చి 4, 5 తేదిల్లో సెమీఫైనల్స్ జరగనున్నాయి. ఇందులో మార్చి 4న జరిగే తొలిసెస్‌లో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్..మార్చి 5న జరిగే రెండో సెస్‌లో భారత్, ఇంగ్లాండ్ అతు తేల్చుకోనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసిన ఐసీసీ.. తాజాగా సెస్‌కు మ్యాచ్ రెఫరీలుగా, అంపైర్లుగా ఎవరు వ్యవహరించనున్నారో వెల్లడించింది. జవగల్ శ్రీనాథ్, ఆండీ పైక్రాఫ్ట్‌లను కోల్‌కతా, ముంబై వేదికగా మ్యాచ్‌లకు రెఫరీలుగా నియమించింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో బుధవారం టీ20 ప్రపంచకప్ 2026లో మొదటి సెమీఫైనల్ మ్యాచ్ జరగనుంది. భారత కాలమానం ప్రకారం రాత్రి 7 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం అవుతుంది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు భారత్‌కు చెందిన జవగల్ శ్రీనాథ్ రెఫరీ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగా రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్, అలెక్స్ వార్ఫ్ ఉంటారు. నితిన్ మేనన్ థర్డ్ అంపైర్‌గా, రాడ్ టక్కర్ నాలుగో అంపైర్‌గా ఉంటారు. మరోవైపు ముంబైలోని వాంఖడే క్రికెట్ స్టేడియంలో గురువారం రెండో సెమీఫైనల్ జరగనుంది. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే ఈ మ్యాచ్‌కు.. రెఫరీగా పైక్రాఫ్ట్ వ్యవహరించనున్నాడు. క్రిస్ గఫానీ, అల్లాహుద్దీన్ పాలేకర్ ఆన్ ఫీల్డ్ అంపైర్లుగా ఉంటారు. ఆడ్రియన్ హోల్డ్‌స్టాక్ థర్డ్ అంపైర్‌గా, పాల్ రీఫెల్ ఫోర్త్ అంపైర్‌గా విధులు నిర్వహించనున్నారు. టీ20 ప్రపంచకప్ 2026 .. మొత్తం 20 జట్లు పాల్గొన్నాయి. వీటిని ఐదేసి జట్లకు ఒక గ్రూప్ చొప్పున.. మొత్తం నాలుగు గ్రూప్‌లు విభజించారు. అందులో ప్రతీ గ్రూప్ నుంచి పాయింట్స్ టేబుల్‌లో తొలి రెండు స్థానాల్లో ఉన్న జట్లు సూపర్–8కు అర్హత సాధించాయి. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, జింబాబ్వే, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, వెస్టిండీస్ సూపర్–8కు అర్హత సాధించాయి. మళ్లీ వీటిని రెండు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్–1లో భారత్, జింబాబ్వే, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌లకు చోటు కల్పించారు. గ్రూప్–2లో పాకిస్థాన్, శ్రీలంక, న్యూజిలాండ్, ఇంగ్లాండ్ ఉన్నాయి. గ్రూప్–1 నుంచి సౌతాఫ్రికా, భారత్.. గ్రూప్–2 నుంచి ఇంగ్లాండ్, న్యూజిలాండ్ సెమీఫైనల్‌కు అర్హత సాధించాయి.

## టీమిండియాకు సెమీఫైనల్ గండం!




వెస్టిండీస్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో సంజూ శామ్సన్ (97 నాటౌట్) అద్భుత ఇన్నింగ్స్‌తో భారత్‌ను టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్‌కు చేర్చాడు. అయితే, ఈ విజయం వెనుక జట్టులోని తీవ్రమైన లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో టాప్ ఆర్డర్ మరోసారి కుప్పకూలింది. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్ మరియు హార్దిక్ పాండ్యా నలుగురూ కలిసి కేవలం 55 పరుగులు మాత్రమే చేయగలిగారు. ఒక్క శామ్సన్ మాత్రమే పోరాడి విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసిన 'పైలట్'లా నిలిచాడు. ఓపెనింగ్ జోడీ వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో విఫలం కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ మ్యాచ్‌లో టాప్ ఆర్డర్ మరోసారి కుప్పకూలింది. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్ మరియు హార్దిక్ పాండ్యా నలుగురూ విఫలం అయ్యారు. దాంతో పాటు ఓపెనింగ్ జోడీ వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో విఫలం కావడం ఆందోళన కలిగిస్తోంది. వచ్చే మ్యాచ్‌లో ముంబై వేదికగా బలమైన ఇంగ్లాండ్‌ను భారత్ ఎదుర్కోనుంది. జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్ వంటి బౌలర్ల ముందు భారత టాప్ ఆర్డర్ తమ ఫామ్‌ను అందుకోకపోతే సెమీఫైనల్ గండం గడవడం కష్టమేనని మాజీ ఆటగాళ్లు అభిప్రాయపడుతున్నారు.

## గంట ఆలస్యంగా టీమిండియా ప్రాక్టీస్

టీ20వరల్డ్ కప్‌లో భాగంగా గురువారం జరిగే సెస్‌లో ఇంగ్లాండ్‌ను టీమిండియా ఎదుర్కోనుంది. ఈ పోరు కోసం ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత జట్టు సన్నద్ధమవుతుంది. అయితే మంగళవారం ప్రాక్టీస్ సెషన్ ఆలస్యంగా ప్రారంభమైంది. చంద్ర గ్రహణం కారణంగా టీమ్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీస్‌ను గంటపాటు వాయిదా వేసింది. మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు భారత జట్టు ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనాల్సి ఉంది. అయితే, చంద్రగ్రహణం మధ్యాహ్నం 3:20 గంటలకు మొదలై సాయంత్రం 6:40 గంటలకు వరకూ ఉంది. ఈ సమయంలో ప్రాక్టీస్ చేయడం మంచిది కాదని టీమ్ మేనేజ్‌మెంట్ భావించిందని సదరు వర్గాలు జాతీయ డియాతో తెలిపాయి. 'చంద్ర గ్రహణం సమయంలో మంచి పని చేయకుండా ఉండాలని జట్టు అనుకుంది. అది కూడా సెస్ వంటి కీలక మ్యాచ్‌కు ముందు. సానుకూల దృక్పథంతో బరిలోకి దిగాలని జట్టు భావించింది.



అందుకే ప్రాక్టీస్ సెషన్‌ను గంటపాటు వాయిదా వేయడానికి టీమ్ మేనేజ్‌మెంట్ అంగీకరించింది.'అని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీంతో సాయంత్రం 6:40 గంటల తర్వాత భారత ఆటగాళ్లు మైదానంలో అడుగుపెట్టారు.

## సె–ఫైనల్స్ నుంచి అభిషేక్ ఔట్.. రంగంలోకి 300 స్ట్రైక్ రేట్ ప్లేయర్!

భారత అభిమానులకు బిగ్ అలర్ట్. ఎన్నో రోజులుగా భారత జట్టుకు ఓపెనర్ సమస్యను తీర్చుతున్న అభిషేక్ శర్మ, భవిష్యత్తు ఇప్పుడు డేంజర్ జోన్ లో పడింది.మొన్నటి ఆసియా కప్, టీ20 టోర్నమెంట్స్ సందర్భంగా అద్భుతంగా రాణించిన అభిషేక్ శర్మ, టీ20 వరల్డ్ కప్ వచ్చే సమయానికి తేలిపోతున్నాడు. ఏ మాత్రం ఆడలేకపోతున్నాడు. దీంతో అతనిపై యాక్షన్ తీసుకునేందుకు భారత జట్టు యాజమాన్యం రంగం సిద్ధం చేసినట్లు నేషనల్ డియాలో కథనాలు వస్తున్నాయి. ఇందులో భాగంగానే భారత్, ఇంగ్లాండ్ మధ్య జరగబోయే సెస్ పోరు నుంచి అభిషేక్ శర్మను తప్పించాలని డిసైడ్ అయ్యారని ప్రచారం సాగుతోంది. టీ20 వరల్డ్ కప్ సె ఫైనల్ లో ఇప్పటికే భారత జట్టు అడుగు పెట్టింది. ఇక తన సె ఫైనల్ మ్యాచ్ ఇంగ్లాండ్ తో ఆడనుంది. ఈ భారత్, ఇంగ్లాండ్ మ్యాచ్ గురువారం రోజున ముంబై వేదికగా జరుగుతుంది. ఈ మేరకు ఇప్పటికే ఇరు జట్ల ప్లేయర్లు ముంబై వేదికగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. గెలుపు లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అయితే ఈ క్రమంలో కచ్చితంగా గెలవాల్సిన ఈ మ్యాచ్ కోసం భారత జట్టు యాజమాన్యం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఓపెనర్ గా రైట్ హ్యాండ్ చేసే సంజు శాంసన్ ను అలాగే కొనసాగిస్తూ, అభిషేక్ శర్మ పై వేటు వేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ టోర్నమెంట్ లో ఇప్పటి వరకు అభిషేక్ శర్మ చేసింది కేవలం 80 పరుగులు మాత్రమే. వీటన్నిటిని ఒకే మ్యాచ్ లో సంజు సాధించాడు. ఈ టోర్నమెంట్లో ఇప్పటి వరకు మూడు సార్లు డకౌట్ అయిన చెత్త ప్లేయర్ గా అభిషేక్ శర్మ రికార్డు సృష్టించాడు. కీలక మ్యాచ్ లో చేతులెత్తేస్తున్నాడు. అభిషేక్ శర్మ కారణంగా ఇషాన్ కిషన్ ఫస్ట్ డౌన్ లో వచ్చి తొందరగానే వికెట్ సమర్పించుకుంటున్నాడు. అందుకే అతనికి లైఫ్ ఇచ్చేందుకు అభిషేక్ శర్మను సె ఫైనల్ నుంచి తప్పించాలని భావిస్తున్నారు. ప్రస్తుతం అభిషేక్ శర్మ మెరుగైన ఫామ్ లో లేదు.. పరుగులు చేయడంలో ఇబ్బంది పడుతున్నాడు. ఈ తరుణంలో అభిషేక్ శర్మను పక్కకు పెట్టి రింకు సింగ్ ను తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.



అప్పుడు సంజు, ఇషాన్ కిషన్ ఓపెనర్లుగా బరిలోకి దిగుతారు. ఇటు రింకుసింగ్ ఫినిషర్ గా వస్తాడు. అతడు ఏస్థానంలో వచ్చినా 300 స్ట్రైక్ రేట్ తో బ్యాట్ ఝులిపిస్తాడు. అందుకే అభిషేక్ శర్మకు సె ఫైనల్ లో రెస్ట్ ఇచ్చి.. రింకు సింగ్ ను తెరపైకి తీసుకువచ్చారు. అయితే దీనిపై మ్యాచ్ ప్రారంభం అయితేనే క్లారిటీవస్తుంది. చివరి క్షణంలో ప్లాన్ మార్చే అవకాశాలు కూడా ఉంటాయి. మొత్తానికి అభిషేక్‌శర్మ లాంటి డేంజర్ ఆటగాన్ని పక్కనపెట్టడం పెనుసవాల్ లాంటిదే. రింకు సింగ్ ఖచ్చితంగా ఆడతాడు అన్న నమ్మకం లేదు. ఈ టోర్నమెంట్ లో అతడు పెద్దగా రాణించిన దాఖలాలు లేవు. అతని కంటే అభిషేక్ శర్మను కొనసాగించడమే బెటర్ అని కొంత మంది భావిస్తున్నారు.

# వుదయం సినిమా

## రై రై రారా రావడం నా అదృష్టం

### లిరిక్ రైటర్ అనంత శ్రీరామ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మ్యాసీవ్ మాస్ ఎక్స్‌ట్రావగాంజా 'పెద్ది' సెకండ్ సింగిల్ 'రై రై రా రా' పాట దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. రికార్డింగ్ బ్రేకింగ్ వ్యూస్ తో టాప్ వన్ లో ట్రెండ్ అవుతోంది. రామ్ చరణ్ గ్రేస్, చరిష్మా, ఎలక్ట్రిఫైయింగ్ డ్యాన్స్ మూమెంట్స్ అందరినీ అలరిస్తున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా అద్భుతమైన పిక్చరైజేషన్, ఏఆర్ రెహ్మాన్ మ్యూజిక్, అనంత శ్రీరామ్ లిరిక్స్, జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అన్నీ కలసి ఈ సాంగ్ వైరల్ హిట్ గా అదరగొట్టింది. వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో పెద్ది రై రై రా రా పాట విశేషాలు పంచుకున్నారు లిరిక్ రైటర్ అనంత శ్రీరామ్.

**పెద్ది 'రై రై రా రా' పాటకు అద్భుతమైన రెస్పాన్స్ రావడం ఎలా అనిపించింది?**

రామ్ చరణ్ గారి రుద్రతాండవం, ఏఆర్ రెహమాన్ గారి ధీర శంఖారావం, రత్నవేలు గారి చిత్రీకరణలో ఉన్న మాయాజాలం, వీటన్నిటి మధ్యలో నుంచి కూడా పాటలో లిరిక్స్ బాగున్నాయి, ఫలానా లైన్ విను, ఫలానా లైన్ బాగుంది అని అన్ని చోట్ల సాహిత్యానికి ప్రశంసలు రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ పాట ఆ అదృష్టాన్ని చేసుకుందనిపించింది.

**ఈ పాట విన్న తర్వాత చరణ్ గారి రియాక్షన్ ఏంటి?**

సాంగ్ విషయంలో పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. షూటింగ్ లొకేషన్ లో ఈ పాటను చరణ్ గారికి వినిపించాను. పాట విని నన్ను హత్తుకున్నారు.

**ఈ సాంగ్ మీకు ఛాలెంజింగ్ గా అనిపించిందా?**

ఒక మంచి పాట రాయడం అలాగే మాస్ పాట రాయడం రెండూ కష్టం కాదు. మాస్ పరిభాషలో ఫిలాసఫీ చెప్పడం అనేది కత్తి మీద సాములా అనిపించింది. అందులోనూ రెహమాన్ గారి బాణీ మామూలుగా ఉండదు. ప్రతి లైన్ ప్రయోగాత్మకంగా ఉంటుంది. అర్థం చేసుకోవడానికి చాలా సమయం తీసుకున్నాను. ఈ పాట రాయడానికి చాలా కసరత్తు జరిగింది. దాదాపు రెండు నెలల వరకు సమయం తీసుకున్నా. పరాయి భాషల ప్రభావం లేని అచ్చ తెలుగు పాటిది.

**ఈ పాట మీకు ఎలాంటి తృప్తిని ఇచ్చింది?**

నా పాట విని ఆత్మహత్యను విరమించుకునే సందర్భము రావాలి. అలాంటి పాట రాస్తే నా రచన సార్థకమైనట్లే అని చెప్తుంటాను. ఆ లక్షణం ఈ పాటకి కనిపిస్తోంది.

**ఇందులో మీరు రాసిన పాటలు ఇంకా ఉన్నాయా?**

మూడు పాటలు రాబోతున్నా యి. బాలాజీ గారు రాసిన చికిరి, ఈపాట ఎంత వైవిధ్యంగా వున్నాయో.. మిగతా పాటలు కూడా దేనికవే ప్రత్యేకంగా వుంటాయి.

**సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో మీ క్యారెక్టర్ కి మంచి పేరు వచ్చింది కదా.. నటన కొనసాగిస్తారా?**

నటన నేను కోరుకున్నది కాదు, అలాగని దానిపై నాకు విరక్తి కూడా లేదు. నేను పాటలు రాస్తున్నప్పుడు నేను ఇచ్చే ఎక్స్ప్రెషన్స్ డైరెక్టర్స్ కి నచ్చి అలా ఓ క్యారెక్టర్ కి నేను సరిపోతానంటే వాళ్లు చెప్తుంటారు. నేను కూడా సరదాగా చేస్తుంటాను. అంతేగాని ప్రత్యేకంగా నటనపై నాకు దృష్టి లేదు. వచ్చినప్పుడు మాత్రం చేస్తాను.

**ప్రొడక్షన్స్ సపోర్టు గురించి?**

ఒక నిర్మాతగా సతీష్ గారు తన బాధ్యతని 100% స్వచ్ఛంగా నిర్వర్తించారు. అందుకే ఇంత మంచి ఫలితం వచ్చింది.

**ప్రస్తుతం రాస్తున్న పాటలు?**

స్పిరిట్, చెన్నై లవ్ స్టోరీ సినిమాల్లో రాస్తున్నాను. చాలా మంచి పాటలు వుంటాయి.

## కొత్త కోడలొచ్చింది.. బాగా చూసుకోండి







విజయ్ దేవరకొండ రష్మిక వెడ్డింగ్ రిసెప్షన్ బుధవారం (మార్చి 4) సాయంత్రం జరగనుంది. మరోవైపు, ఇప్పటికే అభిమానులకు ప్రత్యేక విందు ఇచ్చిన ఈ జోడీ తాజాగా.. తెలుగు మీడియాను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాలకు కొత్త కోడలు వచ్చిందని, మంచిగా చూసుకోండి అంటూ నవ్వులు పూయించారు "మా ప్రయాణంలో మీరు (మీడియా) ఓ భాగం. పెళ్లి చేసుకుని జంటగా ఇప్పుడు మీ ముందుకొచ్చాం. ఇదో విభిన్న అనుభూతి. కాలం గడిచిపోతోంది. మేం పెద్దవాళ్లం అయిపోతున్నాం, కొత్త విషయాలు నేర్చుకుంటున్నాం. కానీ, మిమ్మల్ని మర్చిపోం. మీరు మా హృదయాల్లో ఎప్పటికీ ఉంటారు. మీ ఆశీస్సులు మాకు కావాలి" అని విజయ్ కోరారు. "మేం కలిసి జీవితంలో కొత్త అధ్యాయం మొదలుపెట్టాం. " అని రష్మిక పేర్కొన్నారు.

అభిమానులతోనూ విరోష్ జోడీ తమ వివాహ వేడుకలను సెలబ్రేట్ చేసుకున్న సంగతి తెలిసిందే. మార్చి 1న పలు నగరాల్లో స్వీట్ల పంపిణీ, కొన్ని ఆలయాల్లో అన్నదానం చేసిన ఈ జంట.. మంగళవారం హైదరాబాద్‌లో ఫ్యాన్స్‌కు ప్రత్యేక విందు ఇచ్చింది. సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఇతర రంగాల ప్రముఖులు వీరి రిసెప్షన్‌కు హాజరుకానున్న నేపథ్యంలో భద్రతను పెంచారు.

## ప్రపంచశాంతి గురించి మాట్లాడితే కోపమెందుకు?

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ.. ప్రపంచశాంతికి ప్రాధాన్యం ఇవ్వాలంటూ బాలీవుడ్ నటి నోరా ఫతేహి ఓ వీడియోను పంచుకున్నారు. అయితే ఆమె అభిప్రాయాన్ని కొందరు నెటిజన్లు విమర్శించారు. ఆ ట్రోల్స్‌పై స్పందిస్తూ నోరా తాజాగా మరో వీడియో రిలీజ్ చేశారు. ఐక్యత గురించి మాట్లాడితే కోపం ఎందుకొస్తుందని ప్రశ్నించారు. సోషల్ మీడియా యుగంలో చాలామంది పూర్తిగా వినే, అర్థం చేసుకునే సామర్థ్యాన్ని కోల్పోయినట్లు అనిపిస్తోందని వ్యాఖ్యానించారు. "నేను ఏ దేశాన్నీ ఉద్దేశించి ప్రస్తుత సంక్షోభం గురించి మాట్లాడలేదు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరి కోసం మాట్లాడా. ప్రపంచ శాంతి గురించి మాట్లాడితే శత్రుత్వం పెంచుకునే సమాజంలో మనం జీవిస్తుండటం భయానకం" అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. నోరా దుబాయ్‌లో చిక్కుకున్నారంటూ రూమర్స్ వచ్చాయి. తాను దుబాయ్‌లో లేనని, భారత్‌లోనే ఉన్నానంటూ తొలుత ఓ వీడియో రిలీజ్ చేశారామె. ఈ క్రమంలోనే ఆమెపై విమర్శలొచ్చాయి. కెనడాకు చెందిన నోరాకు డ్యాన్సర్‌గా మంచి క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. ఆమె తెలుగు ప్రేక్షకులకు పరిచయమే. 'టెంపర్'లోని ఇట్టాగే రెచ్చిపోదాం, 'బాహుబలి'లోని మనోహరి తదితర స్పెషల్ సాంగ్స్‌లో ఆమె నటించారు. 'మట్కా'లో కీలక పాత్ర పోషించారు.

## మెన్షన్ హౌస్ మల్లేష్ నిజాయితీగా తీసిన సినిమా



ప్రెస్ మీట్ లో హీరో శ్రీనాథ్ మాగంటి మాట్లాడుతూ.. అందరికీ హ్యాపీ. ఈ సినిమాకి ఫస్ట్ హీరో మా ప్రొడ్యూసర్. ఆయనకు ఎన్ని ఇబ్బందులు ఉన్నా సరే ఎక్కడ రాజీ పడకుండా ఈ సినిమాని నిర్మించారు. అద్భుతమైన క్వాలిటీతో బయటికి తీసుకొచ్చారు. సెకండ్ హీరో మా డైరెక్టర్. నన్ను బలంగా నమ్మి ఈ క్యారెక్టర్ కి నేనైతే బాగుంటుందని హీరోగా పెట్టారు. మా నిర్మాత డైరెక్టర్ గారి నమ్మకాన్ని నిలబెట్టానని భావిస్తున్నాను. డీవోపీ అమ్మముత్తు, సురేష్ బొబ్బిలి గారి మ్యూజిక్ సినిమాకి మరింత బలాన్ని ఇస్తాయి. ఈ సినిమా చూస్తున్నప్పుడు మీరు ఒక ఊర్లో ఉన్న ఫీలింగ్ లోనే ఉంటారు. నేను హీరో అవుదామన్న ప్రతిసారి నీ మార్కెట్ ఏంటి అనే ప్రశ్న వస్తుంది. నిజానికి మీరు ఆదరిస్తేనే ఒక మార్కెట్ వస్తుంది. మంచి కథల్ని ఎన్నుకోవాలి, మంచి టెక్నీషియన్స్ తో పనిచేయాలి. ఈ సినిమాకి అదే చేశాను. ఈ సినిమాలో కామాక్షి గారు అద్భుతమైన పెర్ఫార్మన్స్ ఇచ్చారు. గాయత్రి కూడా చాలా చక్కని నటన కనబరిచారు. అలాగే ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమా కోసం 100% ఎఫర్ట్ పెట్టాను. ఈ సినిమా నాకంటే నా టీం కోసం గెలవాలి. ఈ సినిమా గెలిస్తే ప్రతి ఒక్కరు గెలుస్తారు. చిన్న అడుగు వేసుకుంటూ ముందుకు వస్తున్నాం. మిమ్మల్ని ఎంటర్టైన్ చేయడం కోసమే మా జీవితాలు అంకితం. నిజాయితీతోనే ఈ సినిమా మీ ముందుకు తీసుకొస్తున్నాం. మార్చి 6న సినిమా థియేటర్లో రిలీజ్ అవుతుంది. అందరూ సినిమా చూసి నచ్చితే సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. అందరం థియేటర్స్ లో కలుద్దాం.

నిర్మత రాజేష్ మాట్లాడుతూ.. అందరికీ హ్యాపీ హోలీ, చాలా ప్యాషన్ తో ఈ సినిమా చేశాను .బాల సతీష్ నేను కథ విషయంలో చాలా కసరత్తు చేశాం. ఈ సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాము. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని కోరుకుంటున్నాను.

హీరోయిన్ గాయత్రి రమణ మాట్లాడుతూ.. జ్యోతి అనే అమ్మాయి మల్లేష్ జీవితంలో ఎంత కీ రోల్ ప్లే చేసిందనేదే నా క్యారెక్టర్. డైరెక్టర్ గారు చాలా అద్భుతంగా చూపించారు. అందరూ రిలేట్ చేసుకునే క్యారెక్టర్ ఇది. శ్రీనాథ్ గారితో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ కనెక్ట్ అవుతుంది.

రాజ్ కుమార్ కసిరెడ్డి మాట్లాడుతూ.. ఇది చాలా మెమొరబుల్ జర్నీ. మా నిర్మాత చాలా పాషన్ తో ఈ సినిమా తీశారు. ఖచ్చితంగా ఈ సినిమాతో పెద్ద విజయాన్ని అందుకోబోతుంది. శ్రీనాథ్ ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నాడు. తనతో మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. చాలా రోజుల తర్వాత తెలంగాణ బ్యాక్ డ్రాప్ లో వస్తున్న మంచి ఎమోషనల్ ఫిల్మ్ ఇది. అందరూ థియేటర్స్ కి వచ్చి ఎంకరేజ్ చేస్తారని కోరుకుంటున్నాను.

కామాక్షి భాస్కర్ల మాట్లాడుతూ.. నా జర్నీలో ఇది చాలా ఇంపార్టెంట్ ఫిలిం. ఈ సినిమాలో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. సినిమాలో చాలా మంచి క్యారెక్టర్ చేశాను. మంచి టీం వర్క్ తో ఈ సినిమా చేసాం. సినిమాని ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను

మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ.. ఈ సినిమా నాకు చాలా పర్సనల్. నిర్మాత రాజేష్ గారు నాకు ఒక సొంత అన్నలాంటివారు. ఈ సినిమా ఆయన కోసం అద్భుతంగా ఆడాలని కోరుకుంటున్నాను. ఆయన మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులకు ఇవ్వాలనే తపనతో ఈ సినిమా చేశారు. డైరెక్టర్ బాల సతీష్ చాలా పాషన్ తో ఈ సినిమా తీశారు. బ్యాగ్రౌండ్ స్కోర్ చేస్తున్నప్పుడు అద్భుతంగా అనిపించింది. ఈ సినిమా చాలా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం ఉంది.

## క్రేజీ కల్యాణం పోస్టర్ రిలీజ్



నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "క్రేజీ కల్యాణం". ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు.

ఈ రోజు హోలీ పండుగ సందర్భంగా "క్రేజీ కల్యాణం" మూవీ నుంచి టాలెంటెడ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ నటించిన బాలరాజు క్యారెక్టర్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తరుణ్ భాస్కర్ సూపర్ మ్యాన్ లా మంచి జోష్ లో కనిపిస్తున్నారు. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో "క్రేజీ కల్యాణం" సినిమా చిత్రీకరణ జరిపారు. సురేష్ బొబ్బిలి "క్రేజీ కల్యాణం" సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

## 16 ఏళ్ల తర్వాత రీఎంట్రీ ఇస్తున్న అందాల భామ

1990 ప్రాంతంలో కుర్రకారు కంటికి నిద్ర కరువు చేసిన నటి రంభ. ఈమె నడక చూడడానికే పెద్ద సంఖ్యలో అభిమానులు ఉండేవారంటే అతిశయోక్తి కాదు. ఎనిమిది భాషల్లో మొత్తం 100కుపైగా చిత్రాల్లో కథానాయికగా నటించి బహుభాషా నటిగా రాణించారు. మాతృభాషలో (తెలుగు) ఆ ఒక్కటి అడక్కు చిత్రంతో ఎంట్రీ ఇచ్చారు. అంతే ఆ తరువాత ఈ బ్యూటీ వెనక్కి తిరిగి చూసుకోలేదు. అలాంటి అవసరం రాలేదు. సినిమా అవకాశాలు వచ్చే వరకు ఎదురు చూస్తూ ఉండకుండా బుల్లి తెర కార్యక్రమంలో పాల్గొంటూ దర్శక, నిర్మాతల దృష్టిలో పడే ప్రయత్నాలు చేస్తున్నారు. అలా మొత్తం మీద తెలుగు, తమిళం భాషల్లో ఒక్కో అవకాశం సంపాదించినట్లు తాజా సమాచారం. వీటికి సంబంధించిన వివరాలు త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. అలా అందాల భామ రీఎంట్రీ ఇచ్చింది.



## శుద్ధ్ విలాస్ దుబాయ్‌లో గ్రాండ్ ఓపెనింగ్

'శుద్ధ్ విలాస్' ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా తన రుచుల్ని అందించబోతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో భోజన ప్రియులకు ఎంతో రుచికరమైన భోజనాన్ని అందిస్తున్న సంగతి తెలిసిందే. 'ట్రెడిషన్ సర్వ్డ్ ఇన్ స్టైల్' అనే మోటోతో 'శుద్ధ్ విలాస్' దూసుకుపోతోంది. ఇప్పటికే మల్కాజ్ గిరి, మలేషియాలో బ్రాండ్‌కు మంచి ఇమేజ్ ఏర్పడింది. ఈ క్రమంలో నూతన బ్రాంచ్‌ని కూడా ప్రారంభించారు.

మిడిల్ ఈస్ట్ కంట్రీస్‌లో దుబాయ్‌కి ఉండే పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అక్కడ మన తెలుగు వాళ్లు ఎక్కువగా నివసిస్తుంటారు. వారి కోసం మన రుచుల్ని అందించేందుకు 'శుద్ధ్ విలాస్'ను అక్కడ ప్రారంభించారు. ఫిబ్రవరి 20న దుబాయ్‌లో 'శుద్ధ్ విలాస్'ను అక్కడ గ్రాండ్‌గా ప్రారంభించారు. ఈ న్యూ బ్రాంచ్ డిస్కవరీ గార్డెన్స్‌లోని జెబెల్ అలీ విలేజ్‌లోని స్ట్రీట్ నంబర్ 1, బిల్డింగ్ నంబర్ 12 వద్ద ఉంది. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి మార్గదర్శకత్వంలో ఈ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.



దుబాయ్‌లో 'శుద్ధ్ విలాస్' ప్రారంభం విస్తృత మిడిల్ ఈస్ట్రన్ వ్యూహానికి నాంది పలికింది. శశికాంత్, శ్రీరామ్ బ్రాండ్ వ్యవస్థాపకులు కాగా.. ప్రవీణ్, శ్రీనివాస్, వెంకట్ మార్తాండ్, సాగర్, హుస్సేన్ దుబాయ్ బ్రాంచ్‌కు భాగస్వాములుగా ఉన్నారు. 'శుద్ధ్ విలాస్' బ్రాంచ్ త్వరలో షార్జా, అబుదాబి, ఖతార్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రాంతం అంతటా అదనపు శాఖలను ప్లాన్ చేస్తోంది. ఇవే కాకుండా హైదరాబాద్‌లోని అల్కాపురి టౌన్‌షిప్‌లో ఒక కొత్త శాఖ ప్రారంభం కానుంది. ప్రస్తుతం వైజాగ్ , విజయవాడలో బ్రాంచ్ ఓపెనింగ్‌కు చర్చలు జరుగుతున్నాయి. భవిష్యత్ అంతర్జాతీయ వెంచర్‌ల కోసం యునైటెడ్ స్టేట్స్ రోడ్‌మ్యాప్‌లో ఉందని వ్యవస్థాపకులు ధృవీకరించారు. ఆసియా, మధ్యప్రాచ్యం, ఉత్తర అమెరికా అంతటా కూడా 'శుద్ధ్ విలాస్' బ్రాండ్‌ను విస్తరింపజేయాలనే లక్ష్యంతో ఫౌండర్స్ ముందుకు వెళ్తున్నారు.

## అత్యాచార బెదిరింపులు.. లావుగా ఉన్నానని..

ధురంధర్ సినిమాలో యాక్ట్ చేసిన ప్రతి ఒక్కరూ ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ చిత్రంలో షరారత్ అంటూ సాగే ఐటం సాంగ్‌లోనూ అదిరిపోయే స్టెప్పులతో అలరించి ఫేమ్ తెచ్చుకుంది ఆయేషా ఖాన్. అయితే గతంలోనూ ఓ సాంగ్‌లో కనిపించాల్సిందని, కానీ లావుగా ఉన్న కారణంతో తనను రిజెక్ట్ చేశారని చెప్తోంది. తాజాగా ఓ ఈవెంట్‌లో ఆయేషా ఖాన్ మాట్లాడుతూ.. టీ సిరీస్ బ్యానర్ నుంచి వచ్చిన ఓ పాటలో నేను సెకండ్ హీరోయిన్‌గా చేయాల్సింది. అప్పుడు నేను పన్నెండో తరగతి చదువుతున్నాను. తెల్లారితే షూటింగ్ అనగా రాత్రికి రాత్రే నన్ను తీసేశారు. నేను లావుగా ఉన్నానని సాకు చూపించారు. ఇప్పటికీ ఇన్‌స్టాగ్రామ్‌లో నా శరీరం గురించి రకరకాలుగా కామెంట్లు చేస్తూనే ఉంటారు. నేను స్కర్ట్ వేసుకున్నా, కుర్తా ధరించినా.. ఎలాంటి దుస్తులు ధరించినా తప్పుపడుతూనే ఉంటారు. ఏది పోస్ట్ చేయాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సి వస్తుంది. ఇది నిజంగా బాధాకరం. ఎవరేమనుకుంటే నాకేంటి? నాకు నచ్చింది పోస్ట్ చేయాలనిపిస్తుంది. కానీ వాళ్లు హద్దులు దాటి మరీ కామెంట్స్ చేస్తారు.



Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.